శ్రీమతే రామానుజాయ నమః

# శ్రీ రామానుజ సిద్ధాన్త సభ

6-1-295/2 పద్మారావు నగర్
సికిందరాబాద్ (P.O.) A.P. Pin - 500 075.

# కల్యాణార్థ వ్రతం

ఆవిష్కరణ : **ఉ.వే. శ్రీమాన్ శ్రీనివాస అరయర్ స్వామివారు**
తిరునారాయణపురం 15-12-03

సంకలన కర్త :
"మధురగానకవి" ఉ.వే. శ్రీమాన్ కాండూరు వేంకటవరదాచార్యస్వామి
ప్రియ శిష్యులు "దివ్యదేశ ప్రచారక"
**శ్రీ ఎచ్చా సర్వోపకారి రామానుజదాసులుగారు**
చెన్నై – తిరువల్లిక్కేణి

శ్రీమతే రామానుజాయ నమః

## శ్రీ రామానుజస్వామి **అవయవి** వీరి **అవయవముల** స్థానములో వున్న ఆచార్య పురుషుల తిరునామములు

| | అవయముల పేర్లు | ఆచార్య పురుష్యుల పేర్లు |
|---|---|---|
| 1. | శిరస్సు | శ్రీనమ్మాళ్వార్లు |
| 2. | ముఖం | శ్రీ నాథమునులు |
| 3. | కన్నులు | శ్రీ పుణ్డరీకాక్షులు |
| 4. | దవడలు | శ్రీ రామమిశ్రులు |
| 5. | వక్షస్థలం | శ్రీ యామునులు |
| 6. | కణ్ఠం | శ్రీ పెరియనంబి |
| 7. | భుజములు | శ్రీ తిరుక్కోట్టియూర్ నంబి |
| 8. | స్తనచిహ్నములు | శ్రీ పెరియతిరుమల నంబి |
| 9. | ఉదరం | శ్రీ తిరువరంగప్పెరుమాళ్ అరయర్ |
| 10. | వీపు | శ్రీ తిరుమాలైయాండాన్ |
| 11. | నడుము | శ్రీ తిరుక్కచ్చినంబి |
| 12. | పృష్ఠములు | శ్రీ ఎంబారులు |
| 13. | పిక్కలు | శ్రీ పరాశరభట్టరు |
| 14. | పిక్కలు | శ్రీ నంజీయ్యారు |
| 15. | తొడలు | శ్రీ నంబిళ్ళై |
| 16. | మోకాళ్ళు | శ్రీ వడక్కు తిరువీధిపిళ్ళై |
| 17. | పాదములు | శ్రీ పిళ్ళలోకాచార్యులు |
| 18. | పాదరేఖలు | శ్రీ తిరువాయ్ మొళిపిళ్ళై |
| 19. | పాదుకలు | శ్రీ మణవాళమహామునులు |
| 20. | ఊర్ధ్వపుండ్రం | శ్రీ సేనముదలియారు |
| 21. | యజ్ఞోపవీతం | శ్రీ కూరత్తాళ్వాన్ |
| 22. | త్రిదణ్డం | శ్రీ మొదలియాండాన్ |
| 23. | కాషాయము | శ్రీ వడుగనంబి |
| 24. | తోమాల | శ్రీ తిరుక్కురుగైపిరాన్ పిళ్ళాన్ |
| 25. | నీడ | శ్రీ దనుర్ధరదాస్ |

శ్రీమతే రామానుజాయనమః

# విషయసూచిక


| వరుసక్రమం. | | Page |
|---|---|---|
| 1. | మా ఆశయం. | 1 |
| 2. | విన్నపము | 5 |
| 3. | ముత్యాలజోస్యం | 7 |
| 4. | కల్యాణార్థవ్రతం | 26 |
| 5. | ప్రణయకలహం | 30 |
| 6. | నాలాయిర దివ్యప్రబంధం చతుర్వేద సామ్యం | 59 |
| 7. | నాలాయిర దివ్యప్రబంధం వేదముల కన్న మిన్న | 61 |
| 8. | నాలాయిర దివ్యప్రబంధముల వివరం. | 67 |
| 9. | నాలాయిర గ్రంథములో వుండు దివ్యప్రబంధముల వరుస క్రమమునకు కారణం | 68 |
| 10. | దివ్యదేశాలు అనేపేరు వచ్చినదానికి కారణం. | 72 |
| 11. | దివ్యదేశయాత్ర చేయవలసిన పద్ధతి. | 80 |
| 12. | నిత్యతిరువారాధన క్రమము | 90 |


గమనిక:- "స్వామి" అని వ్రాసివుంటే అచట రామానుజులవారు అని తెలుసుకొనండి

శ్రీమతే రామానుజాయ నమః

# కృతజ్ఞత సమర్పణ

శ్రియఃపతి సఙ్కల్పము చేత శ్రీరామానుజస్వామి అనుగ్రహముచేత శ్రీ లక్ష్మీనారాయణుల నియమనముచేత శ్రీమాన్ ఉభయవేదాన్త ప్రవర్తక వేణుగోపాలా చార్యస్వామి కృపచేత, మా శ్రీ రామానుజ సిద్ధాన్త సభ శ్రీ వైష్ణవమతాభిమానులకు దివ్యప్రబంధ పారాయణులకు నిత్య తిరువారాధన పరులకు ఉపయోగపడునట్లు ఒక గ్రంథం ముద్రించవలెనని చిరకాలముగా తీరని కోరిక యుండినది. ఎంత ఆశ వుండినా, ..ధనం మూలం ఇధం జగత్.. అని వున్నది కదా, ఇన్నాళ్ళకు మా గోదాదేవి కటాక్షించినది. శ్రీమత్పరమహంస పరివ్రాజక ఉభయవేదాన్త ప్రవర్తక ఉభయ వేదాన్తాచార్య లోకోద్ధారకులై శ్రీ రామానుజుల వారి అపరావతారమైన శ్రీమాన్ శ్రీశ్రీశ్రీ త్రిదణ్డి శ్రీమన్నారాయణ రామానుజ పెద్దజియ్యరు స్వామి, చిన్నజియ్యరు స్వామి శిష్యులై, ఆచార్య నియమనమే జీవనాధరముగ, గలవారైన శ్రీమాన్ K.జగన్మోహన్‌రెడ్డిగారు, K.లలితరెడ్డిగారు, కేతి. వెంకటరెడ్డిగారు, కేతి. రత్నమ్మరెడ్డిగారు, కేతి. సుధీర్‌రెడ్డిగారు, కేతి. భారతిరెడ్డిగారు, కేతి. విష్ణువర్ధన్ రెడ్డిగారు, కేతి. వెంకటరెడ్డిగారు, R.మాదవిరెడ్డిగారు, R.జయంత్‌రెడ్డిగారు, R.శ్రీరంగనాథరెడ్డిగారు, R.వైష్ణవిరెడ్డిగారు, B.మంజుళారెడ్డిగారు, B.బ్రిందరెడ్డి గారు, B.సురేందర్‌రెడ్డిగారు, V.మాలతిరెడ్డిగారు, V.వెంకటరెడ్డిగారు, V.రఘు రాంరెడ్డిగారు, V.పాలితరెడ్డిగారు, V.లక్ష్మీరెడ్డిగారు వీరలకు మా హృదయపూర్వక అభివందనములు మఙ్గళా శాసనములు సమర్పించుకుంటున్నాము. అలర్మేల్మఙ్గ సమేత శ్రీనివాసుడువారి కిష్టమైన ఎర్రిజర్ల సీతారాముల కటాక్షము పరిపూర్ణముగా కలిగి ధన, కనక, వస్తు వాహన, పాడిపంటలతో, ఆయురారోగ్యములతో, భగవత్ భాగవత ఆచార్య కైంకర్య పరులై చిరకాలం వర్ధిల్లుదురుగాక అని కోరుచున్నాము. ఇదే విధముగా అనేక గ్రంథములు వారి వలన ముద్రణ అయి మన ఆంధ్రులందరూ ఉజ్జీవించ వలయునని వారందరూ ప్రపన్నులై శ్రీరామానుజుల వారి నిర్హేతుక కృపకుపాత్రులు కావలని ఆశించుచున్నాము.

ఇట్లు
శ్రీరామానుజ సిద్ధాన్త సభ
సికిందరాబాద్ (A.P.)

తేది : 18-11-03

శ్రీ మతే రామానుజాయ నమః

# మా ఆశయం

శ్రియఃపతి సఙ్కల్పముచే, స్వామి ఎంబెరుమానారుల కటాక్షము చేత 2001సం॥ శ్రీ రంగంలో ధనుర్మాసంపూర్తిగా శ్రీమాన్ ఎచ్చా.సర్వోపకారి రామానుజ దాసులుగారితో వుండి సన్నిధిలో పగల్‌పత్తు రాపత్తు అని అనుభవించితిమి. 2002 సం॥ ఆళ్వారు తిరునగరిలోను, 2003న శ్రీవిల్లిపుత్తూరులో ఈ ముత్తుకురి (ముత్యాలజోస్యం) అరయర్‌సేవ అనుభవించితిమి. ఈ ముత్తుకురి యందు శ్రీరంగంలో రంగని గురించిన పాశురములు ఎక్కువగా వుండును. ఆళ్వారు తిరునగరిలో నమ్మాళ్వారు పాశురములు ఎక్కువగా వుండును. అలాగే శ్రీవిల్లిపుత్తూరులో గోదాదేవి సాయించిన పాశురములు అభినయనం ఎక్కువగా వుండును. కాని ఆ పాశురములు వినబడుట కష్టము. వినబడిన ఒకటి రెండుకు అర్థం తెలీదు. ముత్తుకురి చాల గొప్పదంటారు. తీర్థం శఠారి అని భక్తులు తోసుకొని వెళ్ళి సేవిస్తారు. ఇంత గొప్పది అందరికీ వివరముగా తెలియలేదే అని చాల రోజులుగా కలత చెంది వుంటిని. చెన్నై శ్రీ రామానుజ సుప్రభాత గోష్టిమూలముగా ఎచ్చా. సర్వోపకారి రామానుజదాసులుగారు పై 3 దివ్య దేశములులో చేసేవన్ని చేరి 1993 సం॥ సికిందరాబాదులో అభినయనం చేసిరి. అపుడు పాశురములు దాని సారార్థములు వివరముగా జెప్పి అభినయనం చేసిరి. ఈ అభినయనంలో విశేషం ఏమిటంటే పలానా విషయం ఇపుడు జరుగుచున్నది. అని తెలిసి ఆనందించగలిగితిమి. వారు విలక్షణాధికారులు కావున ఇంకా ముఖ్యదివ్య దేశములైన తిరువల్లిక్కేణి, కంచి, మేల్కోట, శ్రీ పెరుంబూదూరు అన్ని చేర్చి శ్రీమాన్ ప్రతివాదిభయంకర అణ్ణఙ్గరాచార్యస్వామి (కంచి) సాయించిన విశేషములు కలిపి చేయుట దాసునికి చాల బాగా నచ్చినది. వీరు దివ్యప్రబంధపారాయణులై, ఉపన్యాసశ్రోతలై, గోవిందనామ సంకీర్తనపరులై ఉపన్యాసకులై, అరయరులై దివ్యదేశప్రచారకులై, వుండుట చాల విశేషం. ఈ ముత్యాల జోస్యం పాశురముల సారార్థములను తెనుగులో అనువాదించమని 5-8-03న ప్రార్థించితిని. అలాగే వ్రాసి సమర్పించిరి. ఇలా నెరవేరినది మా ఆశయం.

నెం -1-1-1-1. అని వున్నచో మొదటి సంఖ్య – గ్రంథం గురించి
రెండవసంఖ్య – పత్తు సంఖ్య
మూడవ సంఖ్య – పదిగం సంఖ్య
నాల్గవ సంఖ్య – పాశురం సంఖ్య

మొదటి సంఖ్య గురించి మరికొంత వివరణ :

1. మొదలాయిరం, 2. అనివుంటే పెరియ తిరుమొఴి, 3. అని వుంటే ఇయఱ్పా, 4. తిరువాయ్‌మొఴి.

ఈ లోకంలో ఎంతోమంది కన్యలు, బ్రహ్మచారులు, వివాహముకానివారు, కొన్ని లక్షలమందివున్నారు. శ్రీ రంగం, మరియు కోరుకొండ వాస్తవ్యులై కీ॥శే॥ శ్రీమాన్ పరాశర సుదర్శన భట్టరుస్వామివారు. అనేక మందికి శ్రీ గోధాదేవి సాయించిన వారణమాయిరం ఉపదేశించి, వ్రతమాచరింపచేసి నియమనిష్ఠలతో పారాయణం చేయించి, సఫలులైరి. చాలమందికి వివాహమైనది. మేము, ఎంతోమంది తల్లిదండ్రులను, బాబులకు, బిడ్డలకు వివాహము కాలేదని బాధపడుట చూచినాము. బీదవారు కట్నకానుకలు ఇవ్వలేక కన్యల విషయమై బాధపడేవారు. కుమారులకు వుద్యోగం, సంపాధన ఆధాయం లేక వివాహం కాలేదని వ్యసనపడే దంపతులు, వీరేకాదు. బాగా సంపదలు ఇళ్ళు, పొలాలు, పెద్ద పెద్ద జమింధారులు, కోటీశ్వర్లు కూడా తమకు తగిన సంబంధం కుదరక 30 ఏళ్ళు అయినా వివాహం కాని కన్యలు, బ్రహ్మచారులు వున్నారు. అటువంటివారికి ఈ వ్రతం కల్పవృక్షం, కామధేను, చింతామణి, కొంగుబంగారం లాంటిది. ఇందుకు ముఖ్యంగా కావలసినదల్లా గట్టి నమ్మకం. ఈ పదిగం అన్ని నాలాయిర దివ్యప్రబంధంలో వుంది కదా మరీమీరెందుకు ముద్రించటం అని మీరు అనుమానించ వచ్చు. అర్థం. తాత్పర్యం తెలుసుకోకుండా చదివితే అది ఫలించదు. వ్రతం ఆచరించువారికి ఇది ఉపయోగపడుటకై ముద్రించియున్నాము. ఇవి చదివి వ్రతం ఆచరించి కొన్నివేలు లక్షలమంది సఫలీకృతులు కాగలరని మాగట్టి నమ్మకం. వారు మనశ్శాంతి పొందాలని మా చిరకాల ఆశయం.

ఇక ప్రణయ కలహం ఎందుకు ముద్రించామంటే ప్రతి ఇంటిలోనూ ఆలుమగల మధ్య చిన్న చిన్న తగవులు, చిల్లిగజ్జాలు, ఆపోహలు, అపనమ్మకాలు రాక మానవు. అలాంటివి మీ జీవితంలో మరల రాకుండా వుండాలంటే ప్రతినెల పౌర్ణమి రోజున ఉదయం ఈ ప్రణయకలహం, పాశురములు అర్థము, తాత్పర్యం చదవండి. ఇకమీకు అలాంటివిరావు. పెరుమాళ్ళు, తాయార్లకు, ఈ సంవాధన ఎందుకు? వారు కూడా మనలానే అజ్ఞానులై తమోగుణముకలవారై వుంటారా. అని మీరు సందేహించవచ్చు. అలామీరు అనుకోవడం మానవసైజం. మరీ ఈ ప్రణయకలహ అంతరార్థం ఏమిటి? అంటే భార్యాభర్తల మధ్య ఆపోహలు అపనమ్మకాలు రాకూడదు. వచ్చినా ఎవరో ఒకరు సర్దుకు పోవాలి అనే ధర్మం తెలిపించడానికే ఈ రసవత్తరమైన ఘట్టం. ఇందువలన మనకు తెలిసే ధర్మం

ఏదంటే భార్యపై భర్తకు కోపం కలిగినా, భర్తపై భార్యకు సందేహం కలిగినా దానిని తన బుద్ధిచేత అల్పంగా ఆలోచించక ఇలా ఎందుకు జరిగింది. అని నెమ్మళంగా ఆలోచించాలి. ఎవరైనా పెద్దలను (మంచి గుణములు కలవారు) పిలిపించి వారిచే అనునయనం చేసి ఇద్దరికి మంచి బోధనలు చేసి, కలిసి వుండమని చెబితే, వారిమాటలు మీద గౌరవముంచి, కోపంతగ్గించుకొని, అరే మన భర్తే కదా అనియూ, లేక అరే నా భార్యేకదా అని, శాంతించి కలసి వుండాలి. పెద్దల మాటకై కట్టుబడివుండాలి అనే నీతిని ఈ ఘట్టం మనకు తెలిపిస్తుంది. దీని పలితం చదవండి అందులో మీకు భాగా తెలుస్తుంది. ఇది చదివి అందరూ సుఖశాంతులతో జీవించాలి అని మా మహత్తర ఆశయం.

ఇక నాలాయిర దివ్యప్రబంధం అంటే ఏమిటి? ఎవరు చెప్పారు? అవి మొత్తం ఏవేవి? అనే వివరం దాని విశిష్ఠత తెలుసుకుంటే మీకూ నేర్చుకోవాలని పారాయణం చేయాలని, మన ఆంధ్రా అంతా ద్రవిడదేశములో వలే ఆరుకోట్ల ఆంధ్రులు శ్రీ వైష్ణవులు కావాలని మా బృహత్ ఆశయం.

ఇంకా, మొదలు పుట్టిన ఆళ్వారుల ప్రబంధం వెనుక ఎందులకున్నది? వెనుక పుట్టిన ఆళ్వారులది ముందుకెందుకు వచ్చినది. వేదసామ్యం అంటే ఏమిటి? ఇది ద్రవిడవేదం ఎలా అయ్యింది? అని అందరికి తెలియజేయాలన్నది మా మహోన్నత ఆశయం.

ఇంతకంటే ముఖ్యమైనది వేదములకంటే నాలాయిర దివ్యప్రబంధం మిన్న అంటారు. అది ఎలా? వేదములు సంస్కృతం కదా అది దేవభాషకదా? ఇది సాదారణ ద్రవిడమే కదా ఇది పరిమితి ద్రవిడ దేశమువరకే కదా? అని చాలమందికి ఇలా ఎన్నో సందేహాలు అనుమానాలు వున్నవి. అవన్ని తొలగించుట కొరకు ఈ వ్యాసం వ్రాయించాము. ఇది గనుక మీరు చదివి బాగా అవగాహన చేసుకుంటే స్వామి యతిరాజులవారి కటాక్షముంటే మీరు ఇది ఎవరు మనకు నేర్పిస్తారు. ఇంత మహోన్నతమైన దివ్యప్రబంధం ఇన్నాళ్ళు నేర్చుకోలేకపోతిమే అని చింతించి ఇక వుత్సాహంగా నేర్చుకుంటారు. ఇలా అందరూ అధ్యాపకులుగావాలి అనేదే మా విలక్షణ ఆశయం.

ఇంకా ఇంకా ముఖ్యమైనది పుణ్యక్షేత్రాలు అని విని వున్నాం. ఇందులో కొన్ని మాత్రం దివ్యదేశాలు అంటారు. అలా ఎందుకు అయ్యింది? దానిని మనం ఎందుకు స్మరించాలి. ఎలా చదవాలి? దీనివలన మనకు ఏమి ప్రయోజనం అనేది అందురూ తెలుసుకోవాలి అనేదే మా ముఖ్య ఆశయం.

దివ్యదేశయాత్ర ఎలా చేయాలి? ఎందుకు చేయాలి? దీని వలన ఎవరికి లాభం? అనేది అందరికి తెలియజెప్పుట మా గొప్ప ఆశయం.

తెన్నాచార్య సాంప్రదాయముగా, (తెంగల) శ్రీ శ్రియఃపతులకు ఆళ్వారు ఆచార్యులకు ప్రీతికరముగా వున్న తిరువారాధనము, శిష్టాచారక్రమముగా అనుష్టించాలని, మన ఆంధ్రులందరూ, ప్రతిరోజు, మన పూర్వులవలె, అర్థంతెలుసుకొని ప్రీతిగా భక్తిగా, శ్రద్ధగా, ఆచార్య నియమనంగా చేయాలని వున్నది. మా ఆచార్య ఆశయం అందుచే మా ఆచార్యులకోరిక నెఱవేర్చుటకు తెంగల సాంప్రదాయకం అభివృద్ధి చెందాలనే ఆకాంక్షతో ఇందు దీనిని కూడా చేర్చి ముద్రించివున్నాము. మీరు అందరూ తిరువారాధన చెయ్యాలి. వీలుకానివారు కనీసం రోజు ఈ 54 శ్లోకాలు, పాశురములు అర్చన అర్థం సేవించుకోవలనని మా గరిష్ఠ ఆశయం.

ఇలా సంకల్పించిన శ్రీ రంగనాథులకు, శ్రీ గోదాదేవికి అరయర్‌గానం అని ఏర్పాటు చేసిన శ్రీమన్నాథమునికి, స్వామి ఎంబెరుమానారులకు, ప్రస్తుతము అభినయనము చేయుచున్న అన్ని దివ్యదేశ అరయర్‌స్వాములకు, ఇవన్ని ముద్రించుటకు వ్రాసి ఇచ్చి ముద్రించి ఇచ్చిన "మధురగానకవి " శ్రీమాన్ కాణ్ణారు వెంకట వరదాచార్య స్వామి ప్రియశిష్యులు అయిన "దివ్యదేశప్రచారక" శ్రీఎచ్చా. సర్వోపకారి రామానుజదాసులు వారికి, ఈ గ్రంథము ముద్రించుటకు అనుమతించిన మాసభకు, ఈ గ్రంథమునకు విరాళములు సమర్పించిన దాతలకు, ముద్రించు ముద్రాలయము R. రాధకృష్ణ వారికి, చదువరులకు, విని ఆనందించువారికి మా తరపున, మా శ్రీ రామానుజ సిద్ధాన్త సభ తరపున అందరికి మా హృదయపూర్వక అభివందనములు సమర్పించుకుంటున్నాము.

ఇట్లు తమ పాదదాసుడు
శ్రీమాన్ ఉ.వే. నల్లాన్ చక్రవర్తుల శ్రీనివాసాచార్యులు మరియు
శ్రీ మాన్ ఉ.వే. వేణుగోపాలాచార్యస్వామి శిష్యులు
**G.స్వామిదాస్**
సికిందరాబాదు

18-8-03

Camp : ఆళ్వారు తిరునగరి

శ్రీమతే రామానుజాయనమః

# విన్నపము

శ్రియఃపతి సఙ్కల్పము చేత స్వామి ఎంబెరుమానారుల అను గ్రహము చేత 1993 సం॥ శ్రీవిల్లి పుత్తూరున, శ్రీగోదాదేవి తిరువాడి పూర జన్మదిన మహోత్సవము సేవించుటకై మా శ్రీరామానుజ సుప్రభాత గోష్టి మూలముగా వెళ్ళి నాలాయిర దివ్యప్రబంధము సేవించితిమి ఆ సం॥ రథము తిరు ఆడిపుబ్బ రోజు ఆస్థానం చేరకుండా, మరునాడు చేరింది. అందుచే ముత్తుకురి అందరూ సేవించుటకు వీలుకాక పోయినది. అందరి ప్రతినిధిగా దాసుడు మాత్రం వుంటిని. శ్రీ ఆండాళమ్మకు అరయర్‌స్వామి ముత్యాల జోస్యం చాల అద్భుతముగా అభినయనం చేసిరి. ఆ పాశురములు ఆ నటన చాల విలక్షణముగా వుండినది. 1987 సం॥ శ్రీరంగంలో సేవించితిమి. మాగోష్టి వారందరూ ముత్తుకురి ఎలా జరిగినది చేసి చూపమని ఆజ్ఞాపించిరి. మొట్ట మొదటగా చెన్నై - వరదాముత్తయప్పన్ వీధిలో శ్రీ వేఙ్కటేశ్వర సుప్రభాతగోష్టివారి శ్రీ వేఙ్కటేశ్వర మందిరములో శ్రీవారు, దాసునిచే ముత్తుకురి అనుభవించిరి. గోష్టివారందరూ చూచి విని ఆనందించిరి.

అదిమొదలు నాలాయిర దివ్యప్రబంధ వాక్యజ్ఞములు అనేక దివ్యదేశములలో, ప్రముఖ పట్టణములలో మా ఆచార్య శ్రీమాన్ కాండూరు వెంకటవరదాచార్య స్వామి తిరువారాధన గోవర్ధన గిరిదారి కటాక్షించి ఆనందించిరి. ఖణ్డఖణ్డాన్తరములలో కూడా సేవించిరి. శ్రీమాన్ G.స్వామిదాస్‌గారు సికిందరాబాద్‌లో మా శ్రీరామానుజ సుప్రభాత గోష్టి జరుపు వాక్యజ్ఞములలో ఒక యజ్ఞం జరిపినపుడు సేవించిరి. ఇంత గొప్పదైన అనూహ్యామైన ముత్తుకురి అందరికి సులభముగా అర్థము కాలేదే, పూర్తిగా తెలుసుకొని ఆనందించలేక పోతున్నారే అని చింతించుచుండగా, శ్రీ గోదాదేవి 4-8-03 అనుగ్రహించి దీనిని అందరికి తెలిపింపమని నియమించిరి. అందుచే వారు ఈ పాశురములను అందలి గుహ్యాసారార్థములు తెనుగున అనువాదించి ఇమ్మని. 5-8-03 దాసునికి నియమించిరి. అలాగే శ్రియఃపతి అన్ని విశేష విషయములు వ్రాయించుకొనిరి. ఇందులో ముఖ్యముగా చదువరులు గమనించవలసినది. శ్రీరంగంలోనివి, శ్రీవిల్లిపుత్తూరులోనివి, ఆళ్వారు తిరునగరిలోనివి అన్ని కలిపి, తెన్నాచార్య సాంప్రదాయపరముగా ఇంకను కొన్ని పాశురములు దివ్యదేశగుణాను భవములు

కలిపి అభినయించుచున్నాను. అవన్ని చేరి ఇందులో వున్నవి. ఇంకా ఎవరైనా ఇలా అన్ని తెలుసుకొని అభినయనం నేర్చుకొని ఇంకా ఎక్కువగా ప్రచారం చేయాలి. అని మా ఆచార్యుల వారి ఆశ, తెంగల సాంప్రదాయమందు ప్రీతి గలవారు ఆళ్వారుల యందు, ప్రబంధములందు ప్రీతి, శ్రద్ధ, భక్తి గల మగవారు వస్తే నేర్పింతురు. ఇంకా ఇలాగే వారణమాయిరం, ప్రణయకలహం, నాలాయిర దివ్యప్రబంధ సంబంధమైన ముఖ్య గొప్పవిషయములు దివ్యదేశ ప్రాముఖ్యములు తిరువారాధన క్రమము కూడా అన్ని పెద్దల నియమనంచేత అన్ని విని, సేవించి అనుభవించిన అనుభవములను ఇందు పొందుపరచివున్నది.

3-4-63 ధరిత్తు ఇరుందే నాగనే, తారాగణప్పోర్,
విరిత్తురెత్త, వెన్నాగతున్నై – తెరిత్తు, ఎఴుది–
–వాశిత్తుం, కేట్టుం, వణఙ్గీ, వఴిపట్టుం,
పూశిత్తుం, పోక్కినేన్, పోదు॥

పా.తా॥ జ్యోతిష్యశాస్త్రమును తారాగణ సంచారమును (నక్షత్రముల) క్రమము చేసి ప్రవర్తింపజేసినవాడు ఆదిశేషుడు. అతనే సుతీక్షణ అనునాగరాజుగా అవతరించెను. అతనికి అంతర్యామిగా శ్రీమన్నారాయణుడు వుండి కాలనిర్ణయం చేసెను. తిరువాధనూరు అనేదివ్యదేశ పెరుమాళ్ళకు అణ్ణు అళక్కుం అయ్యన్ (కాలమును కొలతబద్ధ నిర్ణయించినవాడు అని అర్థం.) అటువంటి ఓ శ్రియఃపతి! నిన్ను తలచి, దానిని వ్రాసి, మరల చదివి, శ్రీ వైష్ణవతెన్నాచార్య సాంప్రదాయక స్వాములు, భాగవతుల వద్ద వినియూ, అందుచే మాకు పూర్తిజ్ఞానము కలిగి, నమస్కరించియూ, దివ్యదేశయాత్ర చేసియూ, పూజించియూ అన్ని రకముల ఉపచారములు (మానసికముగా) సమర్పించియూ, సమాశ్రయణం అయిన మొదలు ఇలా కాలమును వెళ్ళబుచ్చితిని. ఒక ఫలం కోరక ఇలా ప్రొద్దు పోనిచ్చే కైంకర్యముగా తలచి ఇదే పురుషార్థమని గడిపితిని, అందుచే ధరించితిని. అని తిరుమఴిశైప్పిరాన్ అన్నట్లు, మా కంచిస్వామి అన్నట్లు, దాసుడు అనుకారము చేయుచున్నాను. మీరందరూ కూడా ఇలాగే కాలం గడపాలని ప్రార్థించుచున్నాను.

ఇందులో స్వకపోలకల్పితములు ఏవిలేవు. అని నిర్ధారణగా విన్నవించుకుంటూవున్నాను.

ఇట్లు భాగవత పాదదాసుడు
ఎచ్చా. సర్వోపకారి రామానుజదాసుడు
18-8-03 చెన్నై, తిరువల్లిక్కేణి

శ్రీరామజయం

ఓం శ్రీ వేఙ్కటేశాయనమః ఓంగోదాసమేతరంగమన్నారుపరబ్రహ్మణేనమః శ్రీమతే రామానుజాయనమః

# ముత్తుకురి - ముత్యాలజోస్యము

పాశుర వివరం – 2 – తి.నె. 11 పా.

1. పట్టు ఉడుక్కుం అయర్తుం, ఇరంగుం, పావై పేణాళ్,
పని, నెడుం, కణ్ణీర్, తదుంబ, పళ్ళి, కొళ్ళాళ్,
ఎత్తనై పోదుం, ఎన్‌కుడంగాల్, ఇరుక్క, గిల్లాళ్,
ఎంబెరుమాన్, తిరువరంగం, ఎంగే, ఎన్నుం,
మట్టు, విక్కి, మణి, వణ్ణు, మురలుం, కూందల్,
మడ మానై, ఇదు, శెయ్‌దార్, తమ్మై,
మెయ్యే కట్టు విచ్చి, శొల్ఎన, శొన్నాళ్ నంగాయ్,
కడల్ వణ్ణర్, ఇదు, శెయ్‌దార్, కాప్పార్, ఆరే,

తాత్పర్యము :

పట్టుబట్టలు కట్టుకొనును, అతనిని తలచి మూర్ఛిల్లును. బొమ్మల నిచ్చిననూ చూడదు. ఆదరించదు. చల్లటి విశాల కనుల నిండి నీరు పొంగగా పలువరించును నిదురించదు. పోనీ చిన్నపిల్ల కదా అని ఒడిలో పడుకో బెట్టిననూ నిలవదు. నా స్వామి శ్రీరంగం ఎచట అని బిక్క చూపులతో అరుచును. అందమైన కొప్పుగలిగి అందలి వాసనలచే, తుమ్మెదలు భ్రమించి ఇదేదో తామర పువ్వుల గొత్తు అని తలచి, తేనె పీల్చుటకై వచ్చేటంత వాసన అందము మృదుత్వమైన కేశములు గలిగి, అందమైన జింక వలె, భవ్యమైన బేల చూపులు గల, నాకుమార్తెను ఇలా మోహింప జేసిన వారెవరు? అని పరకాల నాయకి (గోదానాయకి) తల్లి, ఓసోదీ! నీవు నిజముగా చెప్పుము అని ప్రశ్నింప, ఆసోది (శ్రీరంగనాథుడు) ఓ పూర్ణురాలా! ఇలా చేసినది ఎవరో కాదమ్మా; సముద్రవర్ణము వంటి (రంగు)వాడే ఇలా చేసాడు. ఇలా అతనే చేసినపుడు వేరెవరు రక్షించగలరు. కావున వాడే వచ్చి ఈమెను రక్షించవలెను.

G.T. (గోదాదేవికి తల్లి) హేకురత్తి. ఇంగేవారుం = హేసోది! ఇచటికి రమ్ము.

పా. 1-1-1-7

2. తీయిల్, పొలిగిన్ఱ, శెఙ్జుడర్, ఆழி , తిగழ், తిరుశక్కరత్తిన్, కోయిల్, పొఱి యాలే, ఒత్తుణ్ణు, నిన్ఱు కుడి, కుడి, ఆట్శెయ్‌గిన్ఱోం, మాయపొరుప్పడై, వాణనై, ఆయిరం తోళుం పొழி, కురుదిపాయ, శుழత్తియ ఆழிవల్లానాన ఎన్నైయార్ అழైత్తదు?

సూర్య, చంద్రుల, అగ్నికంటే, గుండ్రముగా కోటి రెట్లు ఎక్కువగాకల సహస్ర కిరణముల శ్రీరంగం చక్రరాజము (శఙ్కచక్రలాంచనముల)చే చిహ్నితులమై, మాపరంపర సంతానములు, శ్రీమన్నారాయణునికే దాస్యము చేయువారలమై, కృత్తిమ యుద్ధముచేయు బాణాసురుని వేయిచేతులను అతి సునాయాసముగా ఛేదించి నెత్తురు వెల్లువలుగా ప్రవహించునట్లు చక్రత్తాళ్వాన్‌చే నరికించిన శ్రియఃపతి కృష్ణుడై చక్రధారినైన నన్ను పిలిచినదెవరు?

1-4-9-2 1. మొదలాయిరం, 4. నాల్గవపత్తు, 9. తొమ్మిదవ పదిగం, 2. రెండవపాశురం (ఇలాగే అన్ని చూచుకోవాలి)

3. ఎన్అడియార్ తిరత్తగత్తు, తామరైఆళ్, ఆగిలుం, శిదైక్కుఱెక్కుమేల్, ఎన్నడియార్ అదుశెయ్యార్, శెయ్‌దారేల్ నన్ఱు శెయ్‌దార్ ఎన్నుం, తిరువరంగత్తాళాన ఎన్నై యార్ అఝైత్తదు ?

నా దాసులపై, తామరయందు జనించిన శ్రీ మహాలక్ష్మి యైన శ్రీరంగనాయకియే, కొరతలు (తప్పులు) నుడివినప్పటికిని, నాదాసులు అలా చేయరు. ఒకవేళ నీవు చెప్పినట్లు చేసినప్పటికినీ అది నాకు మంచిదే అని చెప్పే శ్రీరంగవాసియైన నన్ను ఎవరే పిలిచింది ?

2-1-8-2

4. పళ్ళియావదు, పాఱ్కడల్, అరంగం, ఇరంగవన్ పేయ్‌ముళై, పిళ్ళైయాయ్, ఉయిరుండవెన్దై, పిఱాన్ పెరుగుమిడం, వెళ్ళియాన్, కరియాన్, మణి, నిఱ, వణ్ణన్, ఎన్ఱు ఎణ్ణి, నాళ్ దోఱుం, తెళ్ళియార్, వణంగుంమలై, తిరువేంగడం, శెన్ఱు, వరుంఎన్నైయార్, అఝైత్తదు.

క్షీరసముద్రము పడకగాగల నన్ను, శ్రీరంగంన, పరుండి, శ్రీకృష్ణుడు బాలుడుగా వుండి క్రూర పిశాచి పూతన స్తనముల పాలు త్రాగి, దానిప్రాణము, తీసిననేను అందరికి ఉపకారకుడనై శుద్ధ సత్వుడై నీలమణికాంతి వర్ణుడనై, నిత్యం అనుక్షణం, శుద్ధసత్వజ్ఞానులచే సమస్కరింపబడు, శ్రీవేఙ్కటాచలమును చేరిన నన్ను ఎవరు పిలిచినది?

3-రా-నూ-31

5. కాణ్, తగు, తోళ్, అణ్ణల్ తెన్ అత్తియూరర్ అడైంద ఎన్నైయార్ అఝైత్తదు? చూపరులకు చూచి ఆనందము కలిగించే అందమై ఆహ్లాదకరమైన

చతుర్భుజుడనై, హస్తిగిరి వరదరాజ నాయకియైన నన్ను ఎవరమ్మా పిలిచింది?

4-4-1-1

6. తిరు, నారణన్, తాళ్, కాలం, పెఱ, శిందిత్తు, ఉయ్యఅడియార్ తొల్లుం, ఎన్నై, యార్, అఱైత్తదు?

లక్ష్మీనారాయణుని పాదములను ఆశ్రయించి ఉజ్జీవించవలెనని తలచు దాసులను గల నన్ను ఎవరర్రా పిలిచింది?

1-ప. తనియన్

7. మిన్నార్, తడ, మదిళ్, శూళ్లువిల్లిపుత్తూర్, ఎన్నుం, ఒరుకాల్, శొన్నార్, కళ్లల్, కమలం, శూడుం, ఎన్నైయార్అఱైత్తదు?

అత్యంత కాంతిచే ప్రకాశించు విశాల ప్రహరీలచే కట్టబడిన గోదాదేవి అవతరించిన శ్రీవిల్లిపుత్తూరు అని ఒక పర్యాయం స్మరించిన వారి పాద పద్మములను శిరసావహించు, నన్ను ఎవరమ్మా పిలిచింది?

1–తిరుప్పావై – 24 పా.

8. అన్రు, ఇవ్వులగం, అళందవన్, శెన్రుఅంగు, తెన్, ఇలంగై, శెత్తవన్ – పొన్ర, చ్చగడం, ఉదైత్తవన్, కన్రుకుణిలా, ఎరిందవన్, కున్రుకుడైయాయ్, ఎడుత్తవన్, వెన్రు, పగై, కెడుత్తవన్, ఎన్రు, ఎన్రు, శేవగమే, ఏత్తి, కొణ్డు, పఱై కుడుప్ప ఇన్రుయాం వందు ఇరంగ అఱైత్తదుయార్?

ఆకాలము (కృతయుగం)లో ఈ 14 లోకాలను త్రివిక్రమావతారములో కొలిచినవాడిని, అయోధ్య నుండి లంకకు వెళ్ళి నాశనము చేసి (రావణాసురుని చంపి)న వాడిని, ద్వాపరయుగంలో శకటాసురుని చంపినవాడిని, మడిమలపై గొంతి కూర్చొని, వత్సాసురుని నాలుగుకాళ్ళు ఒడిసి పట్టుకొని కపిత్థాసురుణ్ణి వెలగపండు రూపములో వున్న రాక్షసునిపై విసిరిచంపినవాడిని, గోవర్ధన పర్వతమును నా ఎడమచేతితో ఎత్తి చిటికినవేలు గోరుపై గొడుగుగా వుంచుకొని గోపలబాలురను గోవులను, దూడలను గోపగోపికలను రేపల్లెను, మొత్తం 7రోజులు కటిక రాళ్ళవానను కురిపించిన దేవేంద్రుని నా కోపమునకు గురి కాకుండా కాపాడి, దేవేంద్రుని, చంపక, కొట్టక, తిట్టక ద్వేషించక, విసుగుకొనక, అలసట చెందక చిరునవ్వుతో,

విశాలహృదయుడైన నేను అతని తప్పులను క్షమించితిని, ఆ దేవేంద్రుడు ఆకలి కోపము చేత పుష్కలావర్తకం అనే కాళమేఘముల చేత అహోరాత్రులు వర్షము కురిపించిననూ, నన్ను సేవించి, నాకటాక్షము చేత అతని కోపము తగ్గి, తాను చేసినది తప్పు అని తెలుసుకొని నావద్ద కొచ్చి నమస్కరింప, అతనిని పలుకరింప అతడు నాగొప్ప కల్యాణగుణములు స్తుతించి గోవులను గాచిన వాడా అనే అర్థం వచ్చేటట్లు గోవిందా అని బిరుదు నిచ్చి, గోవింద పట్టాభిషేకం చేసెను. అలాంటి ఉదార, ఔదార్య, సౌశీల్య, సౌలభ్య, వాత్సల్య, పరత్వ, వీర్య, గంభీర, తేజస్సు, శక్తి గల నన్ను, ఎలాంటిశత్రువులనైనా సులభముగా అతిసునాయాసముగా జయించే నన్ను, ఇలా స్తోత్రము చేయువారికి పురుషార్థములను ఇచ్చునన్ను, ఈనాడు ఎవరే పిలిచినది?

4-4-10-5.

9. మలిందు, శెన్నల్, కవరి, వీశం, తిరుక్కురుగూర్, అదనుళ్, పొలింద, నిన్ఱ, పిరాన్, ఆన, ఎన్నై, యార్ అఴైత్తదు?

నమ్మాళ్వారు అవతరించిన తిరుక్కురుగూర్ నందలి, మిక్కుటముగా వరిపైరు చామరమువలే వీచుచూ యుండగా అచ్చట వేంచేసియుండు పొలిందపిఱాన్ అయిన నాకు కైంకర్యము చేయు నవ తిరుపతులో ఒకరై ప్రధానుడైన నన్ను పిలిచినది ఎవరు?

2-3-6-5

10. ఓ మణ్ణళంద, తాళాళా, తణ్, కుడందై, నగరాళా, వరై ఎడుత్తతోళాళా, ఎన్, తనక్కు, తుణైయాళా, తిరువాలి, అమ్మానాన, ఎన్నై యార్అఴైత్తదు?

తిరుమంగై ఆళ్వారులచే, హే భూమిని కొలచిన పాదములు కలవాడా, కుంభకోణములో ఉత్థానసాయిగా పడుకొన్న కుడందై నగరమును పరిపాలించువాడా, గోవర్ధన పర్వతమును ఎత్తిన భుజబలపరాక్రమము గలవాడా, దాసునికి సర్వకాల సర్వ అవస్థల యందు అన్నివిధములుగా సహాయము చేయువాడా, అని స్తుతింపబడే నన్ను ఎవరే పిలిచినది?

4-5-2-1

11. పొలిగ, పొలిగ, పొలిగ, పోయిత్తు వల్లుయిర్, శాపం, నలియుం, నరగముం, నైంద, నమనుక్కు, ఇంగు, యాదు, ఒన్రుం, ఇల్లై, కలియుం, కెడుం, కణ్డు, కొణ్మిన్, కడల్, వణ్ణన్, భూతంగళ్, మణ్మేల్, మలియ, పుగుందు, ఇశై, పాడి, ఆడి, *ఉఴి*, తర, కాణుం, ఎన్నై, అఴైత్తదుయార్?

సముద్రవర్ణము వంటి ఆదికేశవ పెరుమాళ్ శాశ్వతముగా వెలసిన, ఈ భూమణ్డలమున గల శ్రీపెరుంబూదూరు, భూతపురియందు స్వామి ఎంబెరుమానారు అవతరించి నందున, యమునికి, యమలోకానికి, అతిక్రూర పాపులకు స్వల్పపాపులకు అనేక నరకబాధలు పడువారికి ఇక మీదట కష్టములు లేవు. మీరూ చూచి తెలుసుకొండి. ఆరామానుజస్వామి చే మంత్రోపదేశము పొంది అనేక వేల మంది సంసారమును త్యజించి సన్యాసులైరి, అనేక వేల మంది శ్రీ వైష్ణవులైరి. అందుచే ఈ భూలోకము అంతయూ శ్రీ వైష్ణవ సమృద్ధిచే తెన్నాచార్య సాంప్రదాయపరము అభివృద్ధి చెంది, ఎచట చూచిననూ దివ్యప్రబంధ గోష్ఠిలు, అనేక పుత్సవాదులు, కాలక్షేపాదులు, ఆచార్యపీఠములు జ్ఞానయజ్ఞములు, వాక్ యజ్ఞములు, చతుర్వేద పారాయణములు, ద్రవిడవేదఘోషములు, వ్యాఖ్యానపారాయణ ములు కనపడుచున్నవి. ఇవి ఎప్పటికినీ సమృద్ధిగా వుండాలి. విరివిగా వుండాలి. అవిచ్ఛేదముగా వుండాలి. వుంటుంది. ఆహా ఎచట చూచిననూ నాలాయిర దివ్యప్రబంధగానములు ఆగానములకు తాళములకు తగ్గట్టు నృత్యములు ఆనందపరవశముచే దేహము మైమరచి ఆడుచూ, అత్యంత పారవశ్యముచే దేహము మైమరచి ఆడుచూ, అత్యంత పారవశ్యముచే వీదిగళ్దోఱుం తుళ్ళాదార్ అనునట్లు దొర్లి పొర్లి పొంగి వచ్చు ఈ జీవాత్మలను కనులార గాంచితిమి, చూచి ఆనందించితిమి మిక్కిలి సంతసించితిమి. ఇలాటి నన్ను ఎవరమ్మా పిలిచినది?

నిత్యా–ఉప–74, పా.

12. మన్నుయిర్గాళ్, యిజ్గే, మణవాళ మామునివన్, పొన్నడియాం శెజ్కమల పోదుగళై, ఉన్ని, శిరత్తాలే, తీణ్డ, పెత్త ఎన్నై యార్, అళైత్తదు?

ఈ లీలా విభూతిలో జంబూద్వీప భరతవర్ష భరతఖండ భారతదేశములో ఉజ్జీవింపదలచినవారు మణవాళ (వరవర) మహామునుల బంగారు తామరల వంటి పాదములు (పొన్నడి)ను, ప్రీతితో భక్తితో, ప్రేమతో, శ్రద్ధతో, నాశిరస్సున ధరించి, శ్రీరంగనాథుడే శ్రీశైలేశతనియనుసమర్పించెను. అనుకీర్తి ప్రతిష్టలు కలిగిన నన్ను ఎవరమ్మా పిలిచినది?

(G.T. = గోదాదేవితల్లి) ఓ కురత్తి యింద కూడై ఎన్న? = ఓ సోదిఈ గంప ఏమి?

1-1-5-3

13. శుత్తుం, ఒళి, వట్టం, శూళ్గ్‌న్దు, శోది, పరందు, ఎంగుం, ఎత్తనై, శెయ్యిలుం, ఎన్‌మగన్, ముఖం, నేర్, ఒవ్వాయ్, విత్తగన్, వేంగడవాణన్, ఓ చంద్రుడా భూమణ్డల మంతనూ, నీ తేజస్సైన కాంతిచే, చల్లదనమును వ్యాపింపజేసిననూ, ఎంతగా మెరిసిననూ, నీవు, శ్రీవేఙ్కటేశ్వరస్వామి తిరుముఖమునకు సమము కాలేవు అని పెరియాళ్వారులచే మంగళాశాసనము పొందిన తిరుమల శ్రీవారిచే,

2-1-10-5

14. తూణాయ్, అదనూడు, అరియాయ్, వందు, తోన్ఱి, పేణా, అవుణన్ వుడలం, పిళన్దిట్టాయ్, శేణార్, తిరువేఙ్కడత్తాన్.

స్తంభం మధ్యనుండి నృసింహమై, ఆవిర్భవించి, హిరణ్యాకశ్యపుని శరీరమును గోళ్ళతో చీల్చి, అత్యున్నతమైన సప్తగిరుల నిలచిన శ్రీవేఙ్కటేశ్వరస్వామిచే.

3-1-26.

15. ఎళువార్, విడైకొళ్వార్, ఈన్‌తుళాయానై, వళువావకై, నినైందువైకల్, తొళు వార్, వినై, చ్చుడర్, నందు, విక్కుం, వేంగడం, వానవర్, మనచ్చుడరై తూణ్డుం మలై,

ప్రార్థించిన ఫలము లభించినవారు, తిరుమలకు వచ్చిమొక్కుపడి చెల్లించి సేవించి, మరల ఇంకోసారి శ్రీవారిని సేవిస్తాం అని తలవక ఒకసారి చాలులే అని తలచి, వాని నియమనం తీసుకొనక వెళ్ళే వారు, ఇక కొన్నిమంది ప్రార్థించిన దానికంటే ఎక్కువ ఫలము లభించినవారు మొక్కుపడి చెల్లించి సేవించి, మరల మరల సేవించి, వెళ్ళేటప్పుడు మరల దర్శించి నియమనం తీసుకొని వెళ్ళేవారు. అలాగే కైపల్యాలు చేయుదురు. ఇక కొద్దిమంది అంతరంగభక్తులు ఏ ఫలం కోరక, ప్రార్థనలు మొక్కుబడులు చెప్పుకొనక, సేవించుటయే ఫలముగా కలవారు, తులసి మాలికలను ధరించిన శ్రీనివాసుని పై పూర్తిభారం వుంచి కర్తృత్వం లేక నిష్ప్రయోజనముగా మంగళాశాసనము చేయువారు, గల తిరుమల వాసినిచే,

4-3-3-2

16. ఎన్దై, తన్దై, తన్దై, తన్దై, తన్దైక్కుంమున్దై, వానవర్, వానవర్‌కోనొడుం, శిందు పూమగిళుం తిరువేంగడత్తాన్, అనన్తాళ్వానుక్కు మణ్ శుమంద కూడై,

నమ్మాళ్వారు అయిన దాసునికి తండ్రి, వారికి తండ్రి, వారికి తండ్రి, వారికితండ్రి, వారికి తండ్రి వారికి తండ్రు (ఏడుతరములు)ల పర్యంతమునకు అనగా మా ఆది పరం పరలకు అందరికి కూడా ఆదిమూలం, కులదైవము, జగత్కారణుడు, నిత్యులు, అనంతగరుడ, విష్యక్సేనాథులతో సహ అందరు, స్వామియైన శ్రీ వేఙ్కటేశ్వరస్వామికి, వికసించిన పుష్పములు సమర్పింతురు. అలాంటి శ్రీవారు, తిరుమలలో పుష్పతోటకై నీటివసతికై అనంతాళ్వాన్ కోనేరు త్రవ్వగా, అందలి మట్టిని తీసి భగవద్ భాగవత ఆచార్య కైంకర్యముగా మోసిన గంప ఇది.

G.T. =కురత్తీ! నీ ఎంద కులం? = ఓ సోదీ! నీది ఏమి కులం?

వేదత్తిల్, శొన్న, నాలు, కులం, అల్ల.
వేదములో చెప్పిన నాలుగు కులములు కాదు మాది.

1–పళ్ళి–2 తనియన్

17. మణ్ణంగుడి, ఎన్బర్, మా, మఱైయోర్, మన్నియశీర్, తొణ్డర్కులం. తొండరడిపొడి ఆళ్వార్ అవతరించిన దివ్యక్షేత్రం మణ్ణంగుడిలో నివసించే గొప్ప చతుర్వేదులు, కోరే దాసుల కులం. మాది. అడియేనుళ్ళాన్ కులం అదుదాన్ దాసాను దాసర్ కులం.

నమ్మాళ్వారు తిరువాయ్ మొళ్ళిలో సాయించిరని తిరుక్కోట్టియూర్ నంబి జీవాత్మ లక్షణం దాసత్వమే అని చెప్పారు అలా గలవారం.

స్తోత్రమాలిక 9

18. నమ, జ్జనస్య, చిత్త, బిత్త, భక్తి, చిత్ర, తూలిక,
భవాహి, వీర్య, భంజనే, నరేంద్ర మంత్ర యంత్రణా।
ప్రపన్నలోక, కైరవ, ప్రసన్న, చారు, చంద్రికా,
శఠారి, హస్త, ముద్రికా, హఠాత్ కరోతుమే తమః॥

నమః అని నమస్కరింప యోగ్యత చైతన్యము కలిగిన జనుల హృదయము అనుగోడపై భక్తి అనే రంగుతో వారి జ్ఞానముద్ర అనే తూలిక(కుంచ) తో ఓం కారం అనే చిత్రమును గీసినవారునూ, సంసారము అనే సర్పము, రాగ, ద్వేషములనే కాటువేయగా, దానిని సమూలముగా నాశన మొనరింప నమ్మాళ్వారులు తిరు మంత్రమును, హృదయపీఠిక అనే యంత్రముపై వ్రాసిరి, ఇంకా వారెటువంటివారనగా, ప్రపన్నులకు మూలజనకూటస్థులై,

లోకోద్ధారకులై, వకుళభూషణభాస్కరులై, ప్రసన్నవదనులై చంద్రుని వంటి చల్లదనముతో కృపాకటాక్షము వర్షించు వారై, శఠం అనే వాయువును హరించి (తరుమగొట్టి)న వారైన శ్రీహస్తం మనయొక్కసమస్త పాపములను పారద్రోలువారు, జ్ఞానముద్ర(ఉపదేశముద్ర) కలిగిన నమ్మాళ్వారు మన ప్రపన్నులకు మూలం. కావున మాది ప్రపన్నకులం.

ప్రపన్నుడు అనగా, ఎంతకష్టము, రోగములు వచ్చిననూ, చింతించక మ్రొక్కుపడి చెల్లింతునని ప్రార్థింపక, ఇది మనపూర్వజన్మల పాపము అనియూ, ఆశ్రియఃపతి మనకు ఈ జన్మలో ఈ రోగములు కష్టములు ఇచ్చి, ఇక జన్మలేక చేస్తున్నాడే అని, అదువుం అవను ఇన్నరుళే ఇదంతా వాని కృపాఫలము. అని సంతోషముతో అనుభవించుచుండవలెను. ఈ కష్టములను తలవక, దివ్య దేశయాత్ర చేయుచూ, ద్వయానుసంధానము చేస్తూ ఈ రోగ కష్టములను అనుభవించుచూ కూవి కొళ్ళుం కాలం ఇన్నం కుఱుగాదో అన్నట్లు ఆచార్య తిరువడి చేరే సమయం ఇంకారాలేదా అని ఎదురు చూచు చుండవలెను. ఇలా వున్నవాడే ప్రపన్నుడు. ఇటువంటి వారికి మూలజనకూటస్థులు నమ్మాళ్వార్.

G.T. = కురత్తి నీ ఎంద గోత్రం = ఓ సోదీ! నీది ఏ గోత్రం.

2-3-5-1

19. నాంగళ్ వందు వునదడియేన్ మనం పుగుందాయ్ పుగుంద దర్పిన్, వణంగుం, ఎన్ శిందనైక్కుఇనియాన్ గోత్రం

మనస్సుకు ఇంపైన వాడా, నీవుగా వచ్చి దాసుని హృదయమున చేరితివి. అందుచే నిన్ను నేరుగా సేవించాలి అని నా మనస్సు ఉవ్విళ్ళూరు చున్నవి. అను తిరుమంగైయాళ్వారు పరకాల గోత్రం.

G.T. = అదుసరి నీ ఎందసూత్రం = అదిసరే, నీసూత్రం ఏమి?

3–రా–నూ–76

20. నిన్దవణ్ కీర్తియుం, నీళ్పునలుం, నిఱైవేఙ్కడపొర్కున్దముం వైకున్దనాడుం, కులవియ పాఱ్కడలుం, ఉన్దనక్కు ఎత్తనై ఇన్బంతరుం ఇరామానుశన్ సూత్రం.

దృడమై, స్థిరమై అందమై, ఎక్కువకీర్తి గలదై పెద్ద జలపాతములతో నిండిన వేఙ్కటాచలమను బంగారం వలే మెరిసే పర్వతమునూ, త్రిపాద్ విభూతి

అయిన శ్రీవైకుణ్ఠమును, కొనియాడుచున్న క్షీరాబ్ధియూ, స్వామికి ఎంతటి ఆనందము ఇచ్చునో అలాంటి ఎంబెరు మానారుల సూత్రం.

G.T. = కురత్తి ఎందనాడు = ఓ సోది నీవు ఏ దేశవాసి?

3–పె–మ–6

తెన్నన్ ఉయర్ పొరుప్పుం, దెయ్వ వడమలైయుం.

మాది దక్షిణమున తిరుమాలిరుంశోలై (అழగర్ కోయిల్) ఉత్తరమున తిరుమల (శ్రీవేఙ్కటాచలం). అసలు వూర్లు. అయినా అన్ని దివ్యదేశాలకు వెళ్ళు తుంటాము.

G.T. = ఇప్పోదు యెంగిరుందు వందే = నీవు ఇపుడు ఎచట నుండి వస్తున్నావు?

2-8-2-6

22. వడవరై నిన్ఱుం, వందు, ఇన్ఱు కణపురం ఇడవగై కొండవన్
ఉత్తరమున తిరుమల నుండి వచ్చి తిరుక్కణ్ణపురం చేరి,

23. శీర్, ఆర్, శెన్నల్, కవరి, వీశుం, శెழునీర్ తిరుక్కుడందై యిరుందు వందేన్.

గొప్పదై, అందమైన, వరిచేనులో పైరు రెండు ప్రక్కల చామరము పలే వీచు సౌభాగ్యము గల కావేరి ఒడ్డున గల కుంభకోణం నుండి వచ్చాను.

2-7-4-9

24. తేన్, మణనారుం, తణ్శోలైయిలిరుందు వందేన్నాన్.
తేనె వాసనగల చల్లని తిరుచ్చేరై నుండి వచ్చాను (పంచసారక్షేత్రం) ప్రస్తుతము షట్సారక్షేత్రం. ఎందులకనగా శ్రీమాన్ పరాశర సుదర్శన భట్టరు స్వామి అవతరించారు. కాబట్టి షట్సార క్షేత్రం అయినది.

2-6-9-1

25. పెడై, యడర్త, మడ, వన్నం, పిరియాదు, మలర్, కమలం, మడ, లెడుత్తు, మదునుగరుం, వయల్, ఉడుత్త, తిరునరైయూరి, లిరుందు వందేన్

విదేయతచే అణగి, మణిగి వున్న ఆడహంస పక్షిని విడువ జాలక వున్న మగహంస, తామర పువ్వుల రేకులు తీసి తేనె త్రాగుచూ గెంతుచున్న పొలములు గల తిరునరైయూర్, నాచ్చియార్ కోవిలనుండి వచ్చాను.

2-2-3-1

26. విత్రారు, విఖ్లవుం, కణ్ణనుం, మల్లుం, వేఖ్లముం, పాగనుం, వీఖ్ల శెత్తవన్, తన్నై, పురం, ఎరి, శెయ్ద, శివన్, ఉఱు, తుయర్గళై, దేవై, పత్తలర్, వీఖ్ల, క్కోల్, కైయిల్, కొణ్డు, పార్తన్, తన్, తేర్, మున్ నిన్హానై, శిత్తవె, పణియాల్, ముడి, తుఱందానై, తిరువల్లిక్కేణి, కణ్డేనే॥.

ధనుర్యాగవుత్సవమున కంసుణ్ణి, చాణూర ముష్టికులను, కువలయా పీడం అనే ఏనుగునూ, మావటివాణ్ణి చంపినవాడు, త్రిపురములను పరిపాలించు త్రిపురాసురులను సంహరిప బాణముగా అయి శివుని దుఃఖములను పోగొట్టిన దేవదేవుడు అయిన శ్రియఃపతి, శత్రువులు (కౌరవులు) నశింప భారతయుద్ధమున చరణాకోలను చేత ధరించిన శ్రీకృష్ణుడు, పిన తల్లి అయిన కైకేయి మాటను పరిపాలించుటకై రాజ్యమును వదలి కిరీటమును త్యజించిన పితృవాక్య పరిపాలకుడైన శ్రీరామవేఙ్కటకృష్ణుని, బృన్దారణ్య కైరవణి తీరవాసిని తిరువల్లిక్కేణిలో మఙ్గళాశాసనము చేసి వచ్చినవాడిని.

G.T. = ఓ కురత్తి నీ కురిశొల్లువాయో? = ఓసోది నీవు జోస్యం చెప్పగలవా?

ఓ! నన్హాగశొల్లువేనే = ఓ బాగుగాచెప్పగలను.

G.T. = ఇదు వరై యారుక్కావదు నీ కురిశొల్లి ఇరుక్కిరాయో? = నీవు ఇది వరకు ఎవరికైనా జోస్యం చెప్పివున్నావా?

2-2-7-1

27. తివళుం, వెణ్, మది, పోల్, తిరుముగత్తు, అరివై, శెఖ్లుం, కడల్ అముదనిల్, పిఱంద, అవళుక్కుం, శొన్నేన్.

తెల్లని చంద్రుని వలే వెలుగు, చల్లని కటాక్షము గలముఖం, క్షీరాబ్ధిలో అమృత మధనం గావించినపుడు యవ్వన ప్రౌఢయైన అత్యంత అందాల రాశియై సుగుణములే కలిగిన శ్రీమహాలక్ష్మికే చెప్పాను. నేను ఏం జెప్పానో అలాగే జరిగింది.

28. వమ్బులాం, కూందల్, మలర్మేల్, మలిమడ, మంగైక్కుం శొన్నేన్ తుమ్మెదలు సంచరించువంటి సువాసన పరిమళములు వెదజల్లే పుష్పము వంటి మృదుత్వము, విధేయత, ఓర్పుగల, భూమి పిరాట్టికినీ ఈ ముత్యాల జోస్యం చెప్పాను.

G.T.= అదుసరి హేకురత్తి నీ ఉన్మెయాగ శొల్లువాయో?=
అదిసరే ఓసోది! నీవు వున్నది వున్నట్లు సత్యాన్ని నిజంగా చెప్పగలవా?

1–పె.తి–6–5.

29. మిన్నొత్త, నుణ్, ఇడై, ఆళై, కొణ్డు, వీంగిరుళ్, వాయ్, ఎందన్‌వీధి, యూడే, పొన్, ఒత్త, వాడై, కుక్కూడలిట్టు, పోగిన్తకురత్తి అల్లేన్ నానే.

మెరుపు వంటి సన్నని నడుము గల ఒక ముగ్ధ స్త్రీని కౌగలించి మిక్కిలి చీకటిలో, ఇంకొక స్త్రీ వున్న వీధిలో, బంగారం వంటి వస్త్రము మేలాకు ముసుగు వేసుకొని వారిరువురు పోవుదురు. ఏమిరా ఇలా చేసావు అంటే నేనేమి చేయనేలేదు. అని అబద్ధము చెప్పె జోస్యకత్తెను గాను.

1–నా–తి–10–3

30. వాయ్, అళ్గర్, తమ్మై, పాంబణై, యార్కుం, తంపాంబు పోల్, నావు, ఇరండు, వుళ, వాయ్‌త్తవన్ అల్లేన్ నానే,

దొండ పండు వంటి అందమైన పెదవులు చిరునవ్వు గల శ్రీకృష్ణుడు తన పడక అయిన ఆదిశేషు పాము వలే తనకు కూడా రెండు నాలుకలు వున్నవేమో కాని, నేను అలాంటి దానిని కాను.

1–నా.తి–14–1

31. మాలాయ్, పిఅంద, నంబి, మాలే, శెయ్యుం, మణాళనై, ఏలాపొయ్‌గళ్, ఉరైప్పాన్, అల్లేన్‌నానే.

ముగ్ధవ్యామోహత రూపము గలవాడై పరిపూర్ణుడుగా అవతరించిన శ్రీకృష్ణుడు అందరిని మోహింపజేయువాడై తన మాటల వాక్ చాతుర్యముతో నమ్మశక్యముగాని అబద్ధమును నిజము వలే చెప్పె దానిని కాను.

1–పె–తి–3–1

32. మెయ్ ఇల్‌వాళ్గకైయై మెయ్ ఎన కొళ్ళుం, ఇవ్వైయం, తన్నొడు, ఇరుక్కుం, కురత్తి, అల్లేన్ నానే,

ప్రాకృత ఈ అల్పసుఖము భోగములను శాశ్వతములని భ్రమించి ఇవి వుంటే చాలు ఇంకేమి అక్కర లేదు. కొందరు అల్పులు జోస్యం తెలిసినట్లు నటించేవారు. మీ విషయములన్ని మీ ద్వారాను మీబంధువుల ద్వారా తెలుసుకొని మీకే జోస్యం చెప్పేటువంటి మోస పుచ్చే అబద్ధపు జోస్య కత్తెనుకాను నేను.

4-5-1-1

33. మెయ్యే, పెత్తొళ్లిందేన్, నానే.
సత్యమే తెలుసుకొని చెప్పగలను.

యతిరాజ సప్తతి

34. సత్యం, సత్యం, పునః, సత్యం, యతిరాజో జగద్ గురుః.

సత్యముగా యతిరాజులవారే జగద్గురువులు అనే విషయం ఎలాగైతే అందరికి తెలిసిన సత్యమో, అలాగే నేజెప్పేది కూడా సత్యమే. ద్రవ్యము నకో, పదవికో, గొప్పలకో, మీమెప్పులు పొందుటకో, అబద్దం చెప్పే దానిని కాను. (అని చేతిలో చేయి వేసి సత్యం చేసి అరచేతిలో గిల్లాలి).

2–తి.నె–11

35. G.T. = మట్టు, విక్కి, మణీ, వణ్ణు, మురలుం, కూన్దల్, ఇమ్మడమాన్లె ఇదు శెయ్‌దార్, ఆర్, మెయ్యే, కట్టు విచ్చి, శొల్, ఇవళుక్కు, ఎన్న వాయిత్తు?

భవ్యమై ఆడజింక లేడివలె బేల చూపులు చూచునది, మణుల వలే ప్రకాశించు కేశపాశములు గలది, తేనె వాసన వచ్చుచున్నది. ఇదేదో నల్లటి పువ్వులని భ్రమించే తుమ్మెదలు ఝుంకారము చేయుచూ ఈమె తలచుట్టు తిరుగులాడించు సువాసన స్వత స్సిద్ధమైన పరిమళములు గల కుంతల ములు గల ఈ, నా, కుమార్తె. ఇపుడు ఎందుకు ఇలా మూర్ఛభోయినది. ఈమెకు ఏమి అయినది నిజంగా వున్నది వున్నట్లు చెప్పాలి.

4-4-6-1

36. తీర్ప్పార్, యాం, ఇని, ఎంగనం, నాడుదుం, అన్నె, మీర్,
ఒర్, పార్, ఇవ్వాళ్, నుదల్, ఉత్త, నల్, నోయ్, ఇదు, తేఱినోం,
పోర్, పాగు, తాన్, శెయ్‌దు, అన్ఱు, ఐవర్రై, వెల్‌విత్త, మాయ, ప్పోర్,
తేర్, పాగనార్కు, ఇవళ్, శింద్దై, తుళ్లాయ్, త్తైశెక్కిన్దదే.

యుద్ధ సందానం చేసి ఆ కాలంలో పంచపాండవులను గెలిపించిన, ఆశ్చర్యగుణ చేష్టితుడైన రథసారథి, ఈ గోదాదేవిని మోహింపచేసాడు. ఇక ఈమె పొందిన వ్యామోహవ్యాధి తీర్చువారు ఎవరూ లేరు. వేరే ఎవరికినీ వీలుకాదు. అమ్మా బాగుగా విచారించితిని. నడుము సన్నగా నున్న ఈ సుందరాంగిని చంద్రబింబంలాంటి ముఖం గల ఈమెను రక్షింప ఆ శ్రీకృష్ణుడే బాగా సమర్థుడైనవాడు అని తెలుస్తున్నది.

4-4-6-10

37. ఉన్నిత్తు, మత్తొరు, దెయ్వం, తొళ్ళాళ్, అవనై, యల్లాల్,
నుంఇచ్చై, శొల్లి నుంతోళ్, కులైక్క, పడుం, అన్నైమీర్,
మన్నపడుం, మఱైవాణనై, వణ్, తువరాపతి,
మన్ననై, ఏత్తుమిన్, ఏత్తుదలుం, తొళ్ళుదు, ఆడుమే.

వేద వేధ్యుడై, సుందరమైన, దృఢమైన, ద్వారకాధీశుడైన శ్రీకృష్ణుని తప్ప, ఇంకొక దేవతను స్మరింపదు. ఇలాంటప్పుడు, ఏ అల్పదేవతలు గాని గొప్పదేవతలు దేవుళ్ళు కాని ఈమె పై ఎలా? ఆవహింతురు కావున మిరు శ్రీకృష్ణా అని నోరార స్తుతించి, గానము చేయుడు. నమస్కరించి ఆనంద పరవశముతో నృత్యము చేయుడు ఈమె తప్పక లేచును.

G.T. = అదుసరి ఇవళుక్కు కల్యాణం ఆగుమో? = అదిసరే ఓ సోదీ! ఈమెకు వివాహము అగునా

కురత్తి : ఒరు తాంబాళత్తిల్ ముత్తుక్కళ్ శేర్తు కొణ్డు వారుంగోళ్ కురిపార్తు శొల్లుగిరేన్ = ఒకరజిత (వెండి) పళ్ళెములో మంచి మేల్ జాతి ముత్యములు పోసి తీసికొని రండి. నవాంశచక్రం వేసి చూసి చెప్తాను.

(సోది క్రింద కూర్చొని ఆ పళ్ళెములో ముత్యములను ద్వయమంత్రం ఉచ్చరిస్తూ కుడిచేతితో తడిమి (రుద్ది) శ్రీవిల్లి పుత్తూరు క్రమ ప్రకారం 11 గీతలు గీచి) ఈ క్రింది విధముగా ప్రార్థించాలి.

హే అఖిలాండకోటి బ్రహ్మాండనాయకా ! శ్రీరంగనాథా ! (అకలగిల్లేన్ ఇఱైయుమెన్ఱు అలర్మేల్మఙ్గై ఉఱైమార్బా) అర క్షణము గూడ నిన్ను వదలి పెట్టను అని పలుకు అలర్మేల్మఙ్గై తాయారులను శాశ్వతముగా వక్షస్థలమున కలిగిన తిరుమల శ్రీనివాసా ! హే హస్తిగిరి కృపారస వరదరాజ ప్రణతార్తిహర ! యతిశైల తిరునారణా ! హే సంపత్ కుమారా ! హే తిరువల్లిక్కేణి కైరవణీ తీరవాసి ఓ వేఙ్కటకృష్ణా ! పార్థసారథి ! శ్రీవిల్లిపుత్తూరు వటపత్రశాయి ! తిరుమాలిరుం శోలైమలై సుందర బాహువే ! అష్టాక్షరీ మంత్రోపదేశబదరీకాశ్రమవాసి బదరీ నారాయణా ! ఆళ్వారు తిరునగరి ఆదినాథనే !పరాంకుశ ! తిరువాలి తిరునగరి కల్యాణ రంగనాథా ! పరకాలా ! అహోబిల హే నారసింహా ! అయోధ్య హే శ్రీరామప్రభో ! మధురాధిపా శ్రీకృష్ణా ! హే గోవర్ధనగిరిధారీ ! హే హేతిరాజా ! యతిరాజా !

వరవరమునయే ! ఈ బాలికను ఎవరు వివాహమాడెదరో అని నాకు తెలిపింపుమా, హే కూడలి దైవమే ! ఏ దివ్యదేశ పెరుమాళ్ళతో కూడును? అని విశదముగా తెలిపింపుమా.

(11. గీతలను 9చే బాగారించి రెండు మిగులుటచే) ఈమెకు నిశ్చయముగా శ్రీరంగనాథునితో వివాహం జరుగును.

G.T. = యేకురత్తి నన్హాగ పార్తుశొల్లు = ఓసోది! ఇంకోసారి బాగుగా చూచి తెలుసుకొని నుడువుమా.

(మరల ముత్యములను కలిపి తిరుమంత్ర, ద్వయ, చరమశ్లోకములను స్మరిస్తూ తడిమి మరల శ్రీరంగం ప్రకారం 20 గీతలు గీచి, లేచి నిలబడి ఈ క్రింది పాశురములను చెప్పుచూ, ఒక్కొక్క పాశురమునకు ఒక్కొక్క దిక్కు చూచుచూ, అభినయనం చేయవలెను).

1–నా–తి–3–1

38. తెళ్ళియార్, పలర్, కైతొఝుం, దేవనార్ (దక్షిణం దిక్కు చూచి)
వళ్ళల్, మాలిరుం, శోలై, మణాళనార్,
పళ్ళి, కొళ్ళు, మిడత్తు, అడి, కొట్టిడ,
కొళ్ళుమాగిల్, నీ, కూడిడు, కూడలే॥

ప్రపన్నులు అనేకులు నమస్కరింప, పరమ ఉధారుడైన పరమస్వామి తిరుమాలిరుంశోలై అఝగర్‌నాథుడు, శయనించే శ్రీరంగస్వామి పాద (పాదములు ఒత్తుటకు) సేవచేయుభాగ్యము లభించేటట్లయితే ఓ కూడిక చక్రమా నీవు కూడుము.

1–నా.తి.3–2

39. కాట్టిల్, వేఙ్గడం, కణ్ణపుర, నగర్, (ఉత్తరదిక్కు చూస్తూ)
వాట్టమిన్ఱి, మగిఝ్ందు, ఉఱై, వామనన్,
ఓట్టరా, వందు, ఎన్, కై, పత్తి, తన్నొడుం,
కూట్టుమాగిల్, నీ కూడిడు, కూడలే॥

దణ్డకారణ్యమున వేఙ్కటాద్రిన, తిరుకణ్ణపురమున, శంకలేక మహాప్రీతితో వేం చేయు వామనమూర్తి పరుగిడి వచ్చి, నా చేయిపట్టి తనతో చేర్చుకొను భాగ్యము కలిగి వున్నచో ఓ కూడిక చక్రమా నీవు కూడుము.

1–నా.తి–3–9

40. కొణ్డకోల, కుఆళ్, ఉరువాయ్, శెన్ను, (పడమటదిక్కు చూచి)
పణ్డు, మావలి, తన్, పెరు, వేళ్వియిల్,
అణ్ణముం, నిలనుం, అడి, ఒన్టినాల్,
కొణ్డవన్, వరిల్, కూడిడు, కూడలే॥

వామన రూపమున వెళ్ళి పూర్వము మహాబలి యజ్ఞవాటిక యందు, 3 అడుగులు, దానం గైకొని పై సప్తలోకములను ఒకపాదముతోనూ, క్రింది సప్తలోకములను మరొక పాదముతో కొలచి, తన స్వంతము గావించుకొన్న వాడు, నాతో కూడునట్లయితే ఓ కూడిక చక్రమా నీవు కూడుము.

1–నా.తి–3–10

41. పఴగు, నాల్, మఱైయన్, పొరుళాయ్, (తూర్పుదిక్కుచూచి)
మద, ఒఴుగు,వారణం, ఉయ్, అళిత్త,
ఎం, అఴగనార్, అణి ఆచ్చియర్, శిందైయుళ్,
కుఴగనార్, వరిల్, కూడిడు కూడలే॥

అనాది యగు నాలుగు వేదముల సారార్థమై, మధజలము స్రవించు గజేంద్రుని ఉజ్జీవింప వచ్చి రక్షించిన మా సుందరుడు, అందమైన గోపికల హృదయకమలమున విహరించువాడు నన్ను వచ్చి చేరుచో ఓ కూడిక చక్రమా నీవు కూడుము. క్రింద కూర్చొని ఆసోది గీతలను ఎంచి 20 అని చెప్పి 9చే బాగారించి రెండు మిగిలినవి అని చెప్పి ఓయమ్మలారా ఇప్పుడు కూడా సరిసంఖ్యనే రెండు వచ్చుటచే తప్పకుండా కల్యాణము జరుగును.

G.T. = అదు ఎప్పోదు నడక్కుం? = అదిసరే ఆ వివాహం ఎపుడు జరుగును?

కురత్తి = పంగుని మాసం పత్తాంతేది పరంపొరుళాన పరమరంగనుడన్ పంగుని వుత్తర తిరుక్కల్యాణ మణ్డపత్తిలే పరుప్పు కల్యాణం నిశ్చయం నడక్కుం.

పాల్గుణమాసం పదవతేది. ఉత్తమ పురుషుడైన శ్రీరంగనాథునితో పంగుని వుత్తర కల్యాణ మణ్డపమున పాల్గుణశుద్ధ పౌర్ణమి ఉత్తర నక్షత్రమున విశేషముగా కనుల పండుగగా శ్రీఆణ్డాళ్ రంగమన్నారులకు కల్యాణోత్సవము జరుగును.

(ఈ మాట సోది చెప్పుటతో ముగియును. ఇంతటితో ఆగక శ్రీవిల్లి పుత్తూరున మాత్రం, కోవిల ముత్తుక్కురి మండపం నుండి సన్నిధి ధ్వజస్తంభం దాటి వెళ్ళువరకు 4దిక్కులను చూచుచూ గోదాదేవి లేచి గంతులు వేసి ఆనందముతో ఆడినట్లు అభినయింతురు.

ఆ వివరం.

4-7-2-9

42. ఎన్, తిరుమగళ్, శేర్, మార్భనే, ఎన్నుం, ఎన్నుడై, ఆవియే, ఎన్నుం,
నిన్‌తిరుఎయిత్తాల్ ఇడందునీకొణ్డ, నిలమగళ్‌కేళ్వనే ఎన్నుం,
అన్ను ఉరువేళ్లుంతళ్లువి నీకొణ్డ, ఆయ్‌మగళ్ అన్బనే ఎన్నుం
తెన్ తిరువరంగం కోయిల్ కొణ్డానే,

నాలక్ష్మి చేరిన వక్షస్థుడా అనియూ, నాప్రాణమా అనియూ, నీ పవిత్రకోరదంతముల చేత భూమిని ఎత్తిన ఓభూదేవి భర్తా అనియూ, ఆ కాలంలో 7 ఎద్దులను అణచి, గొల్లకుల నప్పిన్నైకు ప్రీతి పాత్రుడా అనును. దక్షిణసుందర శ్రీరంగమును నివాస కోవిలగా గలవాడా.

1–తి–చ–వి–81

43. కడైంద, పాఱ్కడల్, కిడందు, కాలనేమియై, కడిందు. (ఉత్తరంగా)
ఉడైంద, వాలి, తం, తనక్కు, ఉదవ, వంద, ఇరామనాయ్,
మిడైంద, ఏళ్లమరంగళుం, అడంగ, ఎయ్‌దు, వేంగడం,
అడైంద, మాల, పాదమే, అడైందు, నాళుం, ఉయ్‌మినో॥

అమృతమునకై చిలికిన క్షీరాబ్ధి యందు శయనించి, కాలనేమి అనే రాక్షసుణ్ణి చంపి, వాలి భాధలకు తట్టుకోలేక, ఋష్యమూక పర్వతమున దాగి వున్న తమ్ముడైన సుగ్రీవునికి సహాయము చేయ శ్రీరాముడు, ఒత్తుగా వంకరటింకరగా వున్న సాల వృక్షములను ఒకే బాణముతో పూర్తిగా పడకొట్టి వాలిని చంపగలను అని అతనికి నమ్మకము కలిగించిన వాడు, శ్రీవేఙ్కటాచలమున స్థిరముగా నిలబడిన శ్రీవారి పాదములనే ఆశ్రయించి ఎల్లరూ ఎల్లప్పుడూ ఉజ్జీవించండి.(తిరుమల కొండపై నున్నవాడు, నారసింహ, రాఘవసింహ, యాదవసింహమే అని తెలుపుతున్నారు).

పడమటగా 1–నా–తి–5–5

44. మెన్నడై, అన్నం, పఱందు, విళైయాడుం, విల్లి పుత్తూర్, ఉఱైవాన్ తన్,

పొన్, అడి, కాణ్బదు, ఒర్, ఆశైయినాల్, ఎన్, పొరు, కయిల్, కణ్, ఇణై, తుఞ్జా,
ఇన్, అడిశలొడు, పాల్, అముదు, ఊట్టి, ఎడుత్త, ఎన్, కోల, కిళియై, ఉన్నొడు, తోళ్ళమై, కొళ్ళువన్, కుయిలే, ఉలగమళందాన్, వర, క్కూవాయ్.

మందగమన హంసలు అంతట సంచరించు శ్రీవిల్లి పుత్తూరున, శయనించిన వటపత్ర శాయి బంగారం వంటి పాదములును సేవించ తలచిన, గొప్ప ఆశచే, నా మనో నేత్రములు రెండునూ నిద్రపోక బాధపడుచున్నది. తియ్యని పాలు కలిపిన అన్నమును తినిపించి అత్యంత ప్రేమతో పెంచిన నా అందమైన పంచవర్ణ రామచిలుకను నీ తోటి స్నేహము చేయింతును ఓ కోకిలా! ముల్లోకములను కొలచిన వాడు నావద్దకు వచ్చునట్లు కూయుమా. (ఈ పాశురము చేత మనకు తెలియుసారార్థమేమనగా, భగవన్నామ స్మరణ చేత భాగవత సంబంధం దొరుకును. భాగవత సంబంధం చేత ఆచార్యసంబంధం దొరుకును. ఆచార్య సంబంధం చేత మనం ఉజ్జీవింతుము).

3-2-96

45. అత్తియూరాన్ పుళ్ళైయూర్వాన్, అణిమణియిన్, (తూర్పు)
తుత్తిశేర్ నాగత్తిన్ మేల్ తుయిల్వాన్,
ముత్తీ మత్తైయావాన్, మాకడల్ నంజుండాన్, తనక్కుం,
ఇత్తైయావాన్ ఎంగళ్ పిరాన్.

శ్రీ విష్ణుకంచిలో వున్న శ్రీ వరదరాజస్వామి, వేదాత్మవిహగేశ్వరుడైన పెరియ తిరువడీ అయిన గరుడునిపై వేంచేయును. అందమైన నాగమణులు ధరించిన శిరస్సు, శరీరమంతా మచ్చలు కలిగిన ఆదిశేషునిపై పవ్వళించును. మూడు అగ్నులచే ప్రతిపాదించే వేదవేద్యుడు, క్షీరాబ్ధియందు మొదట వచ్చిన విషమును మ్రింగిన శివునికి కూడా అతనే స్వామి అయినవాడు. జీవాత్మలందరికి మహోపకారకుడై ప్రణతార్తిహరుడై హస్తిగిరిన అత్యంత ప్రియముతో వేంచేసి వున్న దేవరాజ పెరుమాళ్.

1-4-3-5

46. పల, పల, నాళుం, శొల్లి, పళ్ళిత్త, శిశుపాలన్, తన్నై,
అలవలమై తవిర్త అళ్ళగన్, అలంకారఞ్మలై,

కులమలై, కోలమలై, కుళిర్మామలై, కొత్తమలై,
నిలమలై, నీణ్ణమలై, తిరు, మాల్, ఇరుం, శోలై, యతే॥

పలువిధములుగా వినేవారికి కర్ణకఠోరముగా జుగుప్స కలిగించేటట్లు, (కల్యాణగుణములనే) దోషములుగా చెప్పి నిందించిన శిశుపాలుని అతని దోషములు పాపములు పోయేటట్లు చక్రాయుధముచే శిరస్సును ఛేదించిన అందమైన శ్రీ కృష్ణుడు వేంచేసి వున్న అలంకార పర్వతము. దాసకుల కొండ, అందమైనగిరి, చల్లనిశైలం, జయము నిచ్చు అచలం, యోగమైన అద్రి, ఎత్తైన మలై, తిరుమాలిరుం శోలైలో వేంచేసి వున్న పఞ్చాయుధ ములతో పరమస్వామి, సుందరబాహువే,

(ఈ ప్రపంచములో నేటికి ఎల్లప్పటికి పంచాయుధములతో (5) సేవ సాయించు మూల విరాట్ వీరు ఒక్కరే. మరెవ్వరూ లేదు). అళగర్కోయిల శ్రీరంగం నుండి 200 K.M. దూరంలో వుంది).

1–తి–చ–వి–14

47. తూయ్మై, యోగం, అయినాయ్, తుళాయ్, అలంగల్, మాలైయాయ్ (తూర్పు)
ఆమై, యాగి, ఆళ్కడల్, తుయిన్ట, ఆది, దేవ,
నిన్, నామధేయం, ఇన్నదెన్న, వల్లం, అల్ల, ఆగిలుం,
సామవేద, గీతనాయ, చక్రపాణి అల్లయే॥

అప్రాకృత, పవిత్రమైన దివ్యదేహము కలవాడై, తులసి మాలకలవాడై, శ్రీకూర్మమై, (తాబేలు) ఎక్కువ లోతు కలిగిన క్షీరాబ్ధియందు శయనించిన ఆదిదేవా, నీ అసంఖ్యాకములగు నామధేయములను వాచామగోచరమగు కల్యాణ గుణములను, చేష్టితములను ఇంతయేవున్నవి. అని చెప్ప సమర్థుడు దాసులము (మేము) గాకున్ననూ, నీవు సామవేద ప్రతి పాద్యుడైన చక్రపాణివి కావా.

3–రా–నూ–106

48. ఇరుప్పు, ఇడం, వైకున్దం, వేఙ్గడం, మాలిరుంశోలై, యెన్నుం
పొరుప్పు, ఇడం, మాయనక్కు ఎన్బర్ నల్లోర్, అవైతన్నొడుంవన్దు
ఇరుప్పుఇడం, మాయన్, ఇరామానుశన్ మనత్తు ఇన్ఱు అవన్ వన్దు
ఇరుప్పుఇడం, ఎన్తన్ ఇదయత్తుళ్ళేతనక్కు ఇన్బుఅవే ॥

మికు వాసస్థానం (శ్రీరంగం) శ్రీవైకుణ్ఠం, వేఙ్కటాచలం, తిరుమాల్, ఇరుంశోలై మలై, అను ప్రసిద్ధగొప్ప స్థానములు ఆశ్చర్యగుణచేష్టితుడైన శ్రియః పతికి అని విలక్షణాధికారులైన ప్రపన్నులు అందురు. ఇంకా అన్ని దివ్యదేశ దివ్యమంగళ విగ్రహములుతో కలసి వచ్చి, ఇపుడు వుండు ఆ సర్వేశ్వరుడు, శ్రీరామానుజుల వారి హృదయపీఠమున స్థిరముగా ఆనందముతో వేంచేసి యున్నారు. ఇటువంటి ఎంబెరుమానారు ఇపుడు (తిరువరంగత్తముదనార్) నా హృదయమున (ఈ ప్రబంధం ప్రీతిగా భక్తిగా సేవించేవారి) స్థిరముగా నిత్యముగా శాశ్వతముగా, తమకు ఇంపుగా సుఖముగా వేంచేసి వున్నారు.

(ఎక్కడి దివ్యదేశాలకు పోను ఏలుకానివారు, శక్తిలేకనో, ద్రవ్యములేకనో మనిషి సహాయములేకనో వున్న, ప్రపన్నులకు జీవించివున్న చోటులోనే, స్వామి ఎంబెరుమానారులను స్మరిస్తూ ఈపై పాశురము చెప్పుకున్నాచాలు. అన్ని సేవించినంతఫలము లభించును అని పూర్వాచార్యుల నిర్వాహం).

తనిముక్తం.

49. *ఆండాళ్వాళ్లి, అరంగన్వాళ్లి,*
*విల్లిపుదువైవాళ్లి, తిరువరంగంవాళ్లి,*
*ఆళ్వార్గళ్వాళ్లి, అరుళిచ్చెయల్వాళ్లి,*
*నాథమునివాళ్లి, తంబిరాన్పడివాళ్లి,*
*అరయర్గళ్వాళ్లి, అభినయనంవాళ్లి,*
*రామానుజన్వాళ్లి, మణవాళమామునివాళ్లి,*
*ఆచార్యర్గళ్వాళ్లి, అణ్ణఙ్గరాచార్యర్వాళ్లి,*
*వరదాచార్యర్వాళ్లి, భాగవతాళ్వాళ్లియే*

శ్రీ గోదాదేవి, శ్రీరంగనాథుడు, శ్రీవిల్లిపుత్తూరు, శ్రీరంగం, దివ్యసూరులు, దివ్యప్రబంధములు, శ్రీమన్నాథమునులు, తంబిరాన్పడివ్యాఖ్యానం అరయర్లు, ఏకపాత్రాభినయనములు, రామానుజులు, మణవాళమహాము నులు, పూర్వాచార్యులు, ప్రతివాది భయంకర అణ్ణఙ్గరాచార్యస్వామి కంచి, వేళుక్కుడి వరదాచార్యస్వామి, ఈ అరయర్సేవ సేవించిన ప్రపన్నులు, భక్తులు భాగవతులు సదాకాలం సుఖముగా ఆయురారోగ్యములతో అష్టఐశ్వర్యములు కలిగి వుండ వలెనని మంగళాశాసనము చేయమని శ్రీలక్ష్మీనారాయణులను ప్రార్థించుచున్నాము.

శ్రీ గోదాసమేత రంగమన్నారు పరబ్రహ్మణే నమః

# వివాహార్థవ్రతం

శ్రియః పతి సజ్కల్పము చేత స్వామి ఎంబెరుమానారుల అనుగ్రహముచేత వివాహముకాని, కన్యలు, బ్రహ్మచారులు, శ్రీ గోధాదేవి కృపజేసిన ఈ క్రింది పాశుర ములను దాని అర్థములు శ్రద్ధగా చదివి భక్తితో మనస్సు నందు ఉంచుకొని పాశురములను మాత్రం ఎవరి వద్దనైనా నేర్చుకొని ఒక రోజుకు 9 పర్యాయములు ఆ విధంగా 12 రోజులు నియమనిష్ఠలతో, ప్రీతి, శ్రద్ధా, భక్తిలతో పారాయణము గావించి శుక్రవారం నాటికి 5 మంది ముత్తయిదువులకు పసుపు కుంకుమం ఇచ్చి ఆశీర్వాదం పొందిన శీఘ్రముగా కల్యాణమగును.

1-1-6-

1. వారణం ఆయిరం, శూழ வలంశెయ్దు,
నారణ నమ్బి, నడకిన్డాన్ ఎన్ఱు ఎదిర్,
పూరణ పొఱ్కుడం, వైత్తు పుఱమెజ్గుం,
తోరణం నాట్ట,క్కనాక్కణ్డేన్ తోழிనాన్ ॥

తాత్పర్యం – వేయి ఏనుగులవలే భక్తులు చుట్టు కొనగా (ప్రధక్షిణముగా) నారాయణుడు నడచి వచ్చుచున్నాడని, ఎదురుగా, పూర్ణ స్వర్ణబిందెలులో మంచి తిరుముక్కళతీర్థం వుంచి శ్రీవిల్లిపుత్తూరున నివసించు అగ్రజులు ఇల్లంతయూ తోరణములు కట్టి ఎదురు చూచినట్లు ఓ సఖీ నేను స్వప్నం (కల) కాంచితిని.

2. నాళై వదువై, మణమెన్ఱు, నాళిట్టు,
పాళైకముగు, పరిశుడై పన్దల్ కీழ்,
కోళరి మాదవన్, గోవిందన్ ఎన్బాన్, ఓర్ –
కాళ్ పుగుద, క్కనాకణ్డేన్ తోழி నాన్ ॥

తాత్పర్యం – రేపు (నాకు) కన్యా వివాహమని ముహూర్తం నిర్ణయించిరి. పండ్ల గుత్తులు, పోకచెట్లు అందమైన పందలి క్రిందకట్టిరి. బలిష్ఠసింహమై మాధవుడైన గోవిందుడు అనే ఒక అధ్వితీయమైన యువకుడు (కృష్ణుడు) వచ్చినట్లు కలలో సేవించితిని.

3. ఇన్దిరనుళ్ళిట్ట, దేవరకుళ్లామెల్లాం,
వందిరుందు ఎన్నై, మగళ్ పేశి మందిరిత్తు,
మన్దిరకోడి ఉడుత్తి, మణమాలై,
అన్దరిశూట్ట, క్కనాక్కణ్డేన్ తోళ్లి నాన్ ॥

తాత్పర్యం – ఇంద్రుడు మొదలగు దేవతలు అందఱూ వచ్చివుండిరి. నన్ను వధువుగా తీర్మానించి ఆశీర్వదించి శ్రీవైష్ణవ అగ్రేసరులు మంత్రోచ్చారణతో పట్టుచీర ఇచ్చిరి. అది దాసురాలు కట్టుకొని వివాహమాల (దండ) ధరించి, శ్రీమన్నారాయణుని చెల్లెలు అయిన పార్వతి దుర్గ (యశోద గర్భమున పుట్టినది. కృష్ణునికి తరువాత ఆమెను వసుదేవుడు తెచ్చి దేవకి ప్రక్కలో పడుకోబెట్టాడు కావున ఆడబిడ్డ అయినది.) పసుపు కుంకుమ ఇచ్చి ధరింపచేసినట్లు కల కంటిని).

4. నాల్ దిశై తీర్తం కొణర్న్దు, ననినల్గి,
పార్ పన శిట్టర్‌గళ్, పల్లార్ ఎడుత్తేత్తి,
పూప్పునైకణ్ణి, పునిద నోడు ఎన్ తన్నై,
కాప్పునాణ్ కట్ట, క్కనాక్కణ్డేన్ తోళ్లి నాన్ ॥

తాత్పర్యం – ఓ చెలీ! నాలుగు దిక్కులలో సముద్ర పవిత్ర తీర్థములను దెచ్చి, శ్రీ వైష్ణవబ్రాహ్మణశ్రేష్టులు బిగ్గరగా వేదమంత్రములు పఠించుచూ తీర్థప్రోక్షణ చేసి మంచి పుష్పములమాలను పవిత్రుడైన శ్రీ కృష్ణునితో చేర్చి సమర్పించి, నాకు రక్షాబంధమును కట్టినట్లు కలలో చూచాను.

5. కదిర్ ఒళి దీపం, కలశం ఉడన్ ఏన్ది,
శదిర్ ఇళ మంగైయర్ తాం, వన్దు ఎదిర్ కొళ్ళ,
మదురైయార్ మన్నన్, అడినిలై తొట్టు, ఎఙ్గుం –
అదిర ప్పుగుద, క్కనా కణ్డేన్ తోళ్లి నాన్ ॥

తాత్పర్యం – ఓ చెలీ! సూర్య కాంతి వలే దీపములు, కలశములు చేత ధరించి, చాతుర్యము కలిగిన, యౌవ్వన ముగ్ధలు ముత్తైదువలు వచ్చి ఎదుర్కొన, మధురాధి పతి శ్రీ కృష్ణుడు పాదుకలు ధరించి ఇచట వేం చేయుచుండగా ఘల్లు ఘల్లున అంతయూ శబ్దించునట్లు కలకన్నాను.

6. మత్తళం కొట్ట, వరిశఙ్కం నిన్నూత,
ముత్తుడై తామం, నిరైత్తాళ్ఘంద పందల్ కీళ్ఘ,
మైత్తునన్ నంబి, మధుసూదన్ వన్దు, ఎన్నై –
కైత్తలం పత్త, క్కనాక్కణ్డేన్‌తోళ్ఘి నాన్ ॥

తాత్పర్యం – ఓ చెలీ! మద్దెలలు తట్టగా, దక్షిణావర్తశఙ్కములు బంబం అని వూదుచుండ, ముత్యముల మాలలు నిండుగా వ్రేలాడు పందిలి క్రింద నా మేనబావ మధుసూదనుడు వచ్చి నాచేతిని పట్టుకున్నట్లు కలను కంటిని.

7. వాయ్‌నల్లార్, నల్లమత్తై యోది, మన్దిరత్తాల్,
పాశుఇలై నాణల్, పడుత్తు, పరిదివైత్తు,
కాయ్ శినమాకళిఅన్నాన్, ఎన్‌కైపత్తి,
తీవలం శెయ్య, క్కనా క్కణ్డేన్ తోళ్ఘి నాన్ ॥

తాత్పర్యం – ఓ చెలీ! సుస్వర సమర్థులు బాగుగా వేదముల జెప్పి మంత్రములచే పచ్చని ఆకుల ధర్భలు పరిస్తరించి, సమిదలనుంచగా, కోపించిన గొప్ప ఏనుగు వంటి కృష్ణుడు నా చేతిని పట్టి అగ్నిని ప్రదక్షిణం చేయకలగంటిని.

8. ఇమ్మైక్కుం ఏ ళ్ఘేళ్ఘ పిఱవిక్కుం, పత్తావాన్,
నమ్మై యుడైయవన్, నారాయణన్ నమ్బి,
శెమ్మైయుడయ, తిరుక్కైయాల్ తాళ్‌పత్తి,
అమ్మిమిధిక్క, క్కనాక్కణ్డేన్ తోళ్ఘి నాన్ ॥

తాత్పర్యం – ఓ చెలీ! ఈ జన్మకును, ఇంకా రాబోయే ఏడేడు జన్మలకునూ, మనకు రక్షకుడై, నాకు శేషియైన నారాయణుడు సకల కల్యాణగుణములు కలిగిన పరిపూర్ణుడు, అంతటి గొప్పవాడై శ్రేష్ఠుడైన అతను దాసురాలి కాలు (పాదమును) తన శ్రీహస్తములతో, నాబొటనవేలును సన్నికల్లుపై పెట్టి త్రొక్కించునట్లు స్వప్నమును కన్నాను.

9. వరిశిలై వాళ్‌ముగత్తు, ఎన్నైమార్ తాం వందిట్టు,
ఎరిముగం పారిత్తు, ఎన్నై మున్నే నిఱుత్తి,
అరిముగన్ అచ్చుతన్, కైమేల్ ఎన్‌కైవైత్తు,
పొరిముగం తట్ట, క్కనా కణ్డేన్ తోళ్ఘి నాన్॥

తాత్పర్యం – ఓ చెలీ! అందమగుకనుబొమల కాంతి, అలాగే ముఖముగల నా సహోదరులు వచ్చి నన్ను అగ్నిగుండము ఎదురుగా నిలబెట్టి, సింహ

ముఖము వంటి గంభీరము గల అచ్చుతుని చేతిపై దాసురాలి చేతినుంచి లాజహోమమున పేలాలను సమర్పించునట్లు కలలు కంటిని.

10. కుఙ్గుమం అప్పి, కుళిర్ శాన్దం అట్టిత్తు,
మఙ్గల వీధి వలంశెయ్దు, మణనీర్,
అఙ్గుఅవనోడు, ఉడన్ శెన్ఱు, అఙ్గు ఆనై మేల్,
మఞ్జనమాట్ట, క్కనాక్కణ్డేన్‌తోళీనాన్॥

తాత్పర్యం – ఓ చెలీ! వివాహమున 5 రోజులుగా విశ్రాంతి లేకుండా ఇరువురము శ్రమించి వున్నందున ఆ అలసట తీరునట్లు పరిమళద్రవ్యములతో కుంకుమమును మా ఇరువురి తిరుమేనిన అలది మంచి చందనంతో మధనము చేసి, మఙ్గళార్థముగా అతనితో (శ్రీకృష్ణుని) ఏనుగుపై ఎక్కించి తిరువీధి ప్రధక్షిణముగా వేంచేపు చేయించి ఒకే బట్టను ఇరువురికి చేరి కట్టి వసంతపు నీరుతో స్నానం ఒనరింప ఇరుపురుసూ మిగుల సంతసించినట్లు స్వప్నమున సేవించితిని.

11. ఆయనుక్కాగ, తాన్ కణ్డ కనావినై,
వేయర్ పుగళ్‌విల్లిపుత్తూరుకోన్ కోదై శొల్,
తూయ తమిళ్‌మాలై, ఈ రైన్దుం వల్లవర్,
వాయుం నన్‌మక్కళై పెత్తు, మగిళ్‌వరే॥

తాత్పర్యం – గోపాలకృష్ణునికై, దాసురాలు చూచిన ఈ కలను శ్రీ వైష్ణవబ్రాహ్మణోత్తములచే స్తుతింపబడు శ్రీవిల్లిపుత్తూరుకు శిఖరమువంటి పెరియాళ్వారుల కుమార్తె అగు ఈ గోధానుడివిన పవిత్రమైన ద్రవిడ ప్రబంధపాశురమాలను ఈ 10 పాశురములను అర్థముతో నేర్వగల సమర్థులు, మంచి తగిన కుటుంబము, భర్త, భార్య, సంతానము లభించి సంతోషముతో జీవింతురు.

ఈ విదముగా శ్రీ ఆండాళ్ ఫలము సాదించి (చెప్పి) వుండుటచే మొదటగా చెప్పినట్లు, నియమ నిష్టలతో పారాయణం ఒనర్చిన ఏఫలం కావాలన్నా తప్పక లభిస్తుంది. నమ్మకముతో శ్రద్దతో, భక్తితో, ప్రీతితో, పారాయణము చేయవలెనని ప్రార్థించుచున్నాము.

మఙ్గళం

ఓం శ్రీ రంగనాయకీ సమేత శ్రీ రంగనాథ పరబ్రహ్మణే నమః
శ్రీ రఙ్గనాచ్చియారుకు శ్రీరంగనాథునికిజరిగిన

# ప్రణయకలహం

సంకలనకర్త తెలుగు అనువాదం : "శ్రీమధురగానకవి" శ్రీమాన్ కాండూరి వెంకటవరదాచార్యస్వామి ప్రియశిష్యులు "దివ్యదేశ ప్రచారక" శ్రీ ఎచ్చా సర్వోపకారి రామానుజదాసుడు

శ్రియఃపతి సఙ్కల్పముచేత శ్రీరంగంలో శ్రీరంగనాచ్చియారుకు శ్రీ రంగనాథునికి, పాల్గుణశుద్ధ పౌర్ణమి ఉత్తర నక్షత్రము (పంగుని ఉత్తరం)ఈ ప్రణయకలహం అనిఉదయం 8.30 గం॥ జరుగును. కొన్ని వేలమంది సేవించి విని తరింతురు. తాయార్లకు పెరుమాళ్ళకుజరుగుసంవాదమునుఅరయర్ స్వాములు, పండారిలు చాల అద్భుతముగాద్రవిడ భాషలో నుడువుదురు. అరయర్ స్వాములు ఆళ్వారుల పాశురములను కూడా సేవింతురు. అవి ముద్రణలోలేదు. అందుచేవారు సాయించు వాక్యములు మాత్రము ద్రవిడములో శ్రీవైష్ణవ శ్రీ అనువారు ముద్రించిరి. అచట రెండుమూడు పర్యాయములు నేరుగా అనుభవించివుండుట వలన ఆపాశురములను చేర్చి అందలి అర్థమును కూడా ఇందు పొందుపరుచుదుము. శ్రీ రంగం అనుష్టానం అనుసరించి శ్రీ విష్ణుకంచి, తిరునారాయణపురం, శ్రీవిల్లిపుత్తూరు, ఆళ్వారు తిరునగరి, రాజమన్నారు కోవిల ఇంకా అనేక దివ్యదేశములలోనూ జరుగును. అవన్ని ఇంచుమించు ఇలాగే వుండును. కొన్ని పాశురములు మాత్రం వేరువేరుగా వుండును. తాయార్లపేర్లు, ప్రశ్న, సమాధానములు కొద్దిగా మార్పులు చెందివుండును. మొత్తం మీద విషయం ఇదే. ప్రదానక్షేత్రం (మనకు) శ్రీరంగం కావున అచట పాశురములు ఆ వాక్యములు దాని సారార్థములు తెలిపించుచున్నాము.

## ప్రణయ కలహం

శ్రీ నంపెరుమాళ్ పంగుని వుత్సవమున ఆఅవ రోజు నిచుళాపురీ అను ఉఱైయూర్ దివ్యదేశమునకు వెళ్ళి ఉఱైయూర్వల్లి, నిచుళాదేవి కమలవల్లి అను తాయార్లుతో సేర్తి జరిగి ఆరాత్రి 10.00 గం॥ వరకు వుండి తాయర్లకు లోనికి పంపి, రాత్రి 3 గం॥ సన్నిధి చేరుదురు. 9వ రోజు ఉదయం పల్లకి తిరువీధి వేంచేసి తాయార్ సన్నిధికి 8.00 గం॥ వేంచేయుదురు. అపుడు శ్రీ రంగనాచ్చియార్ సన్నిధి పండారీలు, ముఖద్వారంను మూసి వేయుదురు.

అరయర్‌లకు పండారీలకు, అరుళప్పాడు చేసి మాలె, చందనం తులసి అన్ని సమర్పించిన పిదప ప్రారంభింతురు. (ఈ ప్రణయకలహంను ద్రవిడంలో ఊడల్ అనియూ మట్టైయడి అనియూ అందురు.)

( నంబెరుమాళ్, అరుళిచ్చెయ్‌ద, ప్రకారం : న. అ. ప్ర.

తా. అ. ప్ర. = తాయార్ అరుళిచ్చెయ్‌ద ప్రకారం
తెలుగులో:– పె.సా. ప్ర = పెరుమాళ్ సాయించిన ప్రకారం
తా.సా. ప్ర = తాయార్ సాయించిన ప్రకాపం )

పె. అ. ప్ర = 4-5-6-1

కడల్‌జ్ఞాలంశెయ్‌తేనుంయానే, కడల్ జ్ఞాలం ఆవేనుంనానే,
కడల్ జ్ఞాలం కొణ్డేనుం యానే, కడల్ జ్ఞాలం కీణ్డేనుం యానే,
కడల్ జ్ఞాలం ఉణ్డేనుంయానే, కడల్ జ్ఞాలంత్తీశ నాగ వన్దవన్‌యానే,
కడల్ జ్ఞాలత్తిల్ అనేక వుత్సవంగళ్ నడత్తి కొళ్‌భవన్ నానే ..

సముద్రమును, భూమిని సృజించినది నేనే, సముద్రమునకు భూమికి అంతర్యామినేను, సింధును, పృథ్వీని ఎత్తినదినేను, సముద్రము, భూమిని విడదీసినదినేను, అబ్ధిని నేలను మ్రింగిననది నేను, రత్నాకరమునకును, భువికి స్వామిని నేను, ఈ పుడమిలో అనేక వుత్సవాదులు చేయించుకునే వాడినినేను.

నాంవుత్సవార్ధమాగ పురపట్టరుళి, తిరువీధిగళెల్లాం వలం వందు దేవతైగళ్ పుష్పవర్షం వర్షిక్క, బ్రాహ్మణర్‌గళ్ ఎల్లారుం స్తోత్రం పణ్ణ, ఇప్పడి పెరియ మనో రథత్తోడే, తంగళిడత్తిల్, వందాల్ తంగళ్ ఎప్పోదుం ఎదిరే విడైకొణ్డు, తిరుక్కై కొడుత్తు, ఉళ్ళే ఎళ్లుందరుళ పణ్ణికొండుపోయ్ దివ్య సింహాసనత్తిలే ఏటీ అరుళపణ్ణి తిరువడి విళక్కి తిరువొత్తువాడై శాత్తి, తిరువాలవట్టం పరిమాటీ, మంగళాలత్తి కణ్డరుళపణ్ణి, శురుళముదు తిరుత్తి సమర్తిత్తు, ఇప్పడి అనేక ధూప దీప ఉపచారంగళ్ ఎల్లాం నడక్కుమే, ఇన్తైక్కు నాం ఎళ్లుందరుళిన విడత్తిల్, తిరుపళ్ళక్కై తొట్టు తళ్ళి, తిరుక్కాప్పుశేర్తుకొణ్డు, తిరుముఖ మణ్డలత్తై తిరుప్పికొణ్డు తిరుశేవడిమార్‌గళ్, కైగళాలే, పన్దుక్కళాలుం పళ్లంగళాలుం, విట్టెరిందు ఇప్పడి ఒరునాళుం పణ్ణాద అవమానంగళెల్లాం ఇన్తైక్కు పణ్ణవందకారియం ఏదెన్ను కేట్టు వరశొల్లి నం. అ. ప్ర.

తెనుగు అనువాదం : పె.సా. ప్ర. మేము నంపెరుమాళ్ ( లేక నంబెరుమాళ్) పంగుని వుత్సవమునకై తిరువీధులలో వేంచేసి రాగా, పుష్పవర్షం దేవతలు

కురిపింప, బ్రాహ్మణులందరు స్తుతింప అని మహా సంతోషముతో ఆనందంగా మనోరథింప తమ వద్దరాగా, మీరు ప్రతి పర్యాయం, కైలాకిచ్చి (చేయి అందించి) లోనికి వేంచేపు చేయించి, దివ్యసింహాసనమున అమరింపజేసి, శ్రీపాదములు ప్రక్షాళనజేసి, నూతనపట్టు వెల్వెట్టు వస్త్రముతో పాదములను ఒత్తి, ఆలవట్టం (విసనకర్ర)తో విసిరి, మంగళ హారతిచ్చి, తమలపాకుల పట్టి సమర్పించి, ఇంకాధూప, దీప, ఉపచారములు చేయుదురే. అలాంటి మీరు ఈ రోజు మమ్ములను పల్లకిని త్రోసి, తలుపులు మూసి, మీ అందమైన చంద్రబింబం లాంటి తిరు ముఖమును త్రిప్పి, (మూతి విరుచుకొని) ఇది చాలదనా మీ పరిచారికలు పూలబంతులచేతనూ, ఫలముల చేతనూ, విసిరి కొట్టి తరుముచున్నారు. ఇలా మమ్ములను అవమానించుటకు కారణం ఏమి? ఇలా అడుగుట పె.సా.ప్ర.

నా.అ.ప్ర:- తాం ఎప్పోదుం పోల ఎళ్లుందరుళినదే మెయ్ ఆనాల్, తిరుక్కణ్‌గళ్ ఎల్లాం శివందిరుప్పానేన్? తిరుక్కుళ్లల్ కత్తైఎల్లాం శివం దిరుప్పానేన్? కస్తూరి నామం కరైందిరుప్పానేన్? తిరువదరం వెళుత్తు ఇరుప్పానేన్? తిరుక్కళ్లుత్తెల్లాం నఖక్షతంగళాయ్ ఇరుప్పానేన్? తిరుమేని ఎల్లాం కుంకుమప్పొడిగళాగ యిరుప్పానేన్? తిరుప్పటీ వట్టంగళెల్లాం మఙ్జళ్ వర్ణమాయ్ ఇరుప్పానేన్? తిరువడిగళెల్లాం శెమ్మంజి కుళ్లంబాయ్ ఇరుప్పానేన్? ఇప్పడిప్పట్ట అడైయాళంగళ్ ఎల్లాం పార్తు నాచ్చియారుక్కు మిగవుం తిరువుళ్ళం కలంగి ఇరుక్కిరదు. ఆనపడియాలే, వుళ్ళే ఇరుక్కిఱ అవర్‌గళై వెళియే విడవేణ్డా మెన్నుం వెళియే ఇరుక్కిఱ అవర్‌గళై వుళ్ళేవిడవేణ్డామెన్ను ఇప్పడి కట్టుప్పాడు పణ్ణి కొండిరుక్కిఱ సమయత్తిలే. ఉళ్ళేవిణ్ణప్పం శెయ్యు సమయం ఇల్లై. ఆనపడియాలే నేత్తైక్కు ఎళ్లుందరుళిన విడత్తిలేత్తానే ఇన్నైక్కుం ఎళ్లుందరుళశొల్లి. నా.అ.ప్ర.

నా.సా.ప్ర:- దేవరనారు (మీరు) తిరువీధి వుత్సవం వేంచేసినదే నిజమైతే తిరునేత్రములు, ఎందుకు ఎర్రగా వున్నది? కేశపాశములు చెదిరివున్నదెందులకు కస్తూరి నామము కరిగినది ఎందుకు? విరిచిన దొండపండువంటి ఆ అధరములు తెల్లగా పాలిపోయినది ఎందులకు? గొంతు మెడ అన్నిటిలో గోళ్ళ చిహ్నములు వున్నవెందులకు? దేహమంతా పుప్పొడి చల్లినట్లున్నది ఎందుకు? పీతాంబరములు పసుపు అలదినట్లున్నది ఎందుకు? శ్రీపాదములు కంది పోయినది ఎందులకు? ఇలావున్న దేవరవారి తిరుమేనిని సేవించిన మా శ్రీ రంగనాయకి అమ్మగారికి కలత ఎక్కువైనది. అందుచే లోనివారిని బయటకు పంపవద్దు. బయటవున్నవారు ఎవరైనా సరేలోనికి పంపవద్దు. అని కట్టుబాటు చేసివున్నారు. కావున ఈ

సమయంలో దేవరవారు వేంచేసినారని చెప్పడానికి ఇది సమయం కాదు. అందుచే దేవరవారు నిన్న వేంచేసిన చోటుకే ఈ రోజుకూడా వేంచేయవలసింది. తాయార్ పరికరం (బండారి) సాయించినది ఇది.

నం. అ. ప్ర. 2-10-8-1

కాదిల్ కడిప్పిట్టు, కలింగముడుత్తు,
తణ్ణంతుళ్ళాయ్, కొడుఅణిందు,
పోదుమరిత్తు, పుఱమేవందు నిన్గీర్
ఏదుక్కిదువెన్, ఇదువెన్ ఇదువెన్నో ॥

2-10-8-2

తువరాడై ఉడుత్తు ఒరుశెణ్డు శిలుప్పి,
కవరాగ ముడిత్తు, క్కలిక్కచ్చుకట్టి
శువరార్‌కదవిన్ పుఱమే వందునిన్గీర్
ఇవరార్ ఇదువెన్ ఇదువెన్ ఇదువెన్నో ॥

తిరుక్కణ్ శివందిరుప్పాన్ ఏనెన్నాల్ నాం శెజ్కోలుడైయ తిరువరంగ శెల్వనార్, ఆనపడియాలే కవరి ముడిత్తు కలిక్కచ్చై కట్టి వళైయమేంది కుదిరైనంపిరాన్ మేలే రాత్రి ముళ్ళువదుం నిత్తిరై ఇన్ఱి జగత్ రక్షణార్థ మాగ జాగరూకనాయిరుంద పడియినాలే తిరుక్కణ్ శివందు పోచ్చుదు. తిరుక్కుళ్ళల్ కత్తైగళ్ ఎల్లాం కలైందిరుప్పాన్ ఏనెన్నాల్ కాత్తడిత్తు కలైందు పోచ్చుధు. కస్తూరి తిరుమణ్‌కాప్పు కరైందిరుప్పదు ఏన్ఎన్నాల్. అతి కఠోరమాన సూర్య కిరణత్తాల్ కరైందు పోచ్చుదు. తిరువదరం వెళుత్తిరుప్పదు ఏన్ఎన్నాల్ అసుర నిరసనార్థం దేవతలకై శఙ్కనాథం. పణ్ణిన పడియాలే శ్రీ పాఞ్చజన్య స్పర్శత్తాల్ వెళుత్తు పోచ్చుదు. తిరుక్కళ్ళుత్తెల్లాం నఖక్షత్తమాయ్ ఇరుప్పాన్‌యేన్ ఎన్నాల్ అతిప్రయా సమాన కాడుగళిలే పోగిఱ పోదు పూముళ్‌క్కిళ్ళిత్తదు. తిరుమేని ఎల్లాం కుంకుమపుప్పొడిగళాయ్ ఇరుప్పాన్ ఏనెన్నాల్, దేవతైగళ్ పుష్పవర్షం వర్షిత్తపడియి నాలే పుష్పరేణు పడిందదు. తిరుప్పరి వట్టంగళెల్లాం మఞ్జళ్ వర్ణమాయ్ ఇరుప్పాన్ ఏన్ ఎన్నాల్, సంధ్యారాసంపోలే యిరుక్కిఱ దివ్యపీతాంబర మాన పడియాలే వుంగళ్ కణ్ణుక్కు మఞ్జళ్ వర్ణమాగ తోత్తుగిరదు. తిరువడిగళెల్లాం శెమ్మంజ కుళ్ళంబాయ్ ఇరుప్పానేనెన్నాల్ కుదిరైనంబిరాన్ మేలేటి అంగవడివమేల్ తిరువడిగళై వైత్తుకొణ్డుపోన పడియినాలే తిరువడిగళ్ శివందు పోయిన,

ఇప్పడిప్పట్ట అడైయాళమే ఒ*ళ్లి*యవేరిల్లై ఆనాల్, పోదుకళ్లిత్తు వరవాన్ ఏన్ ఎన్నాల్, వేట్టైయాడి వేర్తువిడాయ్‌త్తు వరుగిఱ సమయత్తిలే, తిరుమంగై ఆళ్వాన్ ఎన్నవన్ ఒరువన్‌వందు, సర్వస్వాపహారత్తియుం పణ్ణికొండు పోనాన్, అవనైశిల నల్ల వార్తైగళై శొల్లి తిరు ఆభరణంగళై మెళ్ళవాంగికొణ్డుపోయ్ కరుకూలత్తిల్ ఎణ్ణి పార్క్క మెడత్తిల్ కణైయా*ళ్లి* మోదిరం కాణామల్ పోచ్చుదు. అదర్కాగ విడియ పత్తు నా*ళ్లి*గైక్కు పుఱప్పట్టరుళి తిరువీధిగళెల్లాం వలం వందు కణైయా*ళ్లి* మోదిరత్తై కణ్డెడుత్తుక్కొణ్డు మీళవర నిఱ్కచ్చెయిదే, అప్పొళ్లుదు దేవతైగళ్ పారిజాత పుష్పంగళ్ కొణ్డు వందు సేవిక్క వందార్‌గళ్. నాం నమ్ముడైయ పెణ్డుగళిన్ని యిలేశూడుకిడక్కిఱదిల్లై యెన్ఱు నమక్కు మున్నమే వరకాట్టి నాముం పిన్నే ఎ*ళ్లుం*దరుళినోం ఆనపడియినాలే నాంకొడుత్త పుష్పత్తై వాంగికొణ్డు నమ్మైయుం అళైక్క శొల్లి. నం.అ.ప్ర.

పె.సా.ప్ర.

పా.తా. చెవిన మఖర కుణ్డలములు ధరించి నల్లబట్ట కట్టుకొని, చల్లని అందమైన మకరందము స్రవించి మంచి సువాసన వెదజల్లే తులసిమాలెను మెడను ధరించి వచ్చుటచే కొద్దిగా ఆలస్యమైనది.

పా.తా. పైకి ఎర్రబట్ట పీతాంబరములు ధరించి ఒక పూల చెండు గుత్తిని లావణ్యముగా త్రిప్పుతూ, అందమైన కొండ, శిఖ ధరించి గట్టిగా ముడివేసి వచ్చుటచే కొంత తడవు ఏర్పడినది.

తిరునేత్రములు ఎర్రగా ఎందులకైనదనగా, మేము రాజదండ ధరించిన శ్రీ రంగనాథుడు అగుటచే అందమైన పొడవైన కేశపాశ ములు వొత్తుగా మడచి కొణ్డముడివేసి, పంచకచ్చము పోసి దోవతికట్టి కంఠాభరణ ములు, కడియములు బాజీమంతులు మఖర కుణ్డలములు సర్వాభరణములు సొగసుగా ధరించి, గుఱ్ఱముపై ఎక్కి నిన్నరాత్రి పూరా, నిద్రలేక జగత్ రక్షణ కొరకై జాగరూకనై తిరిగి తిరిగి వేసారుటచే మా తామర నేత్రములు ఎర్రబడినవి. జుట్టు కొణ్డవీడి కలసి చెదిరిపోయినది ఎందులకనగా, ఎక్కువ వేగముతో గుఱ్ఱము మీద వెళ్ళుచుండగా ఎదురు గాలి అతివేగముగా వీచుటచే చెదిరినది. కస్తూరి తిరుమణికాప్పు కరిగిపోయినది ఎందులకనగా, అతి కఠోరమైన సూర్య కిరణ ఉష్ణతీవ్రతచే కరిగినది. తిరు అధరములు తెల్లగా పాలిపోయినది ఎందులకనగా, అసురల నిరసనార్థం, దేవతల మనస్సు కలత తీరుటకై శంఖధ్వానం చేసితిని. తెల్లని శ్రీ

పాఞ్చజన్య స్పర్శచే పాలి (తెల్లగా) పోయినది. మాగొంతు మెడ నఖచిహ్నములు (గోరులచే గీయబడినట్లు) కలిగిన వెందుల కనగా అతిప్రయాసమైన కారడవిలలో వెళ్ళినపుడు రోజా పూల ముల్లులు తగిలి రాచుకొన్నందున గాలి గీతలవలే తగిలినవి. తిరుమేని యంతా కుంకుమ పుప్పొడిలవలే ఎందులకుందనగా, అసురలను చంపినందుచే, దేవతలు సంతసించి మంచి వాసన గల పుష్పములను వర్షమువలే కురిపించిరి. అపుడు పుప్పొడి రేణువులు మకరంద దూళి పడుటచే పసుపురంగు అయినది. సంధ్యారాగంవలే వున్న మా పట్టు పీతాంబరములు అగుటచే మీ కలువనేత్రము లకు పసుపురంగు అయినట్లు కన్పడుచున్నవి. మా పాదములు ఎర్రబడిన వెందులకనగా – గుఱ్ఱముపై ఎక్కి, క్రిందపడకుండుటకై దానివీపుపైవున్న పై పాద ములు దూర్చివున్నందున ఆ ఇనుప చట్టముపై వున్నందున గాలి ఒత్తిడి, వేగవొత్తిడి, సూర్యకిరణ తీవ్రలచే పాదములు కందిపోయి ఎర్రబడినవి. ఇటువంటి చిహ్నములే కాని వేరే ఏమి జరుగలేదు. అయితే ప్రొద్దుపోయి ఎందులకు వచ్చాననగా, అసురసంహారమై, శ్రమచేత మెల్లగా గుఱ్ఱముపై వచ్చి విశ్రమించి నపుడు, తిరుమంగై ఆళ్వార్ అను ఒక దారి దోపిడి దొంగ వచ్చి, సర్వాభరణము లను అపహరించి పోయెను. అతనిని పట్టి అతనికి మంచి వార్తలు ఉపదేశించి తిరుఆభరణములను అతని వద్దనుండి తిరిగి పొంది; మా సంస్థానమునకు వచ్చి బొక్కసమునందు పెట్టుటకై లెక్కపెట్టగా అందులో కుడిచేతి బంగారపు వుంగ రము కనపడలేదు. అందులకై తెల్లవారు జాముననే బయలుదేఱి తిరువీధులలో తిరిగి వెతికి అవజ్రపు వుంగరమును ఎత్తుకొని తిరిగి మీవద్దకు వచ్చుచుండ దేవతలు పారిజాత పుష్పములు తీసుకు వచ్చి సమర్పించిరి. మేము పత్నిలేక పుష్పములను, ధరించుట అలవాటు లేదుకదా అని తీసుకువచ్చి, పంపితిమి. కాన మీరు ఆపుష్పము తీసుకొని మమ్ములను లోనికి రమ్మని ఆహ్వానింపుడు పె.కృ.ప్ర.

నా.అ.ప్ర

1–పె–తి–6–2

కెణ్డైఒణ్కణ్ మడవాళ్ ఒరుత్తి, కీழை అగత్తుతయిర్కడైయ –
– కణ్డు, ఒల్లై నానుంకడైవనెన్ను, కళ్ళవిழ विழत्तु పుక్కు,
వణ్ణమలర్ పూఙ్కుழல் తాழన్దులావ, వాణ్ముఖంవేర్ప శెవ్వాయ్ తుడిప్ప,
తణ్డయిర్ నీకడైందిట్ట వణ్ణం, దామోదరా మెయ్అఱివన్ నానే.

**1–పె–తి–6–6**

మిన్నొత్తనుణ్ ఇడైయాళై కొణ్డు, వీళ్గిరుళ్ వాయ్ ఎన్తన్‌వీధి యూడే,
పొన్నొత్తవాడై కుక్కూడలిట్టు, పోగిన్ర పోదు నాన్ కణ్డునిన్రేన్,
కణ్ణుత్తవళై నీకణ్ణాళిట్టు, కైవిళిక్కిన్రదుం, కణ్డేనిన్రేన్
ఎన్నుక్కు అవళైవిట్టు యిఙ్గు వన్దాయ్ ఇన్నం అఙ్గే నడైనమ్బినీయే.

కణైయాళ్గిమోదిరం కాణామల్‌పోనదే మెయ్యానాల్ విడియ పత్తు నాళ్గిగైక్కు పుఱప్పట్టరుళి ఉఱైయూరిలేపోయ్, మిన్నిడమడవార్‌శేఱి ఎల్లాంపుగుందు, యథామనోరథం అనుభవిత్తు, అవ్వనుభవత్తాలే వుండాయిరుక్కిఱ అడైయాళంగళ్ ఎల్లాం తిరుమేనియిలే స్పష్టమాగ తోట్రానిర్కచ్చెయ్‌దేయుం అవ్వడైయాళంగళెల్లాం అన్యాదవాగ శొల్లిక్కొణ్డు, నాంగళ్ ఏట్రైగళ్ ఆనపడియినాలే యిప్పడిప్పట్టిరుక్కిఱ వఞ్చనోక్తిగళై ఎల్లాంశొల్లివందీర్ ఇప్పడిపట్టిరుక్కిఱ పొయ్‌గళెల్లాం నేత్తైక్కు ఎళ్లుందరుళిన విడత్తిలే దానే శొల్లిక్కొణ్డు ఇన్రైక్కుం అంగే తానే ఎళ్లుందరుళ శొల్లి తా.సా.ప్ర.

తా.చె.ప్ర.

మీనము వంటి నేత్రములు గల అందమైన స్త్రీ ఒకతి తూర్పుదిశ ఇంటిలో పెరుగు చిలుకుచుండుట చూచి ఓ చెలీ నేను, శీఘ్రముగా నీతో కలిసి చిలికెతే అని కపటపు మాటలు పల్కి చిలిపి చూపులు చూచి, తుమ్మెదలు ఝుంకారము చేయుచు ఇదేదో మకరందపు పుష్పములు అనుకొనునట్లు సువాసలు వెదజల్లు కేశపాశము కొప్పు కలిగిన ఒకముగ్ధ స్త్రీతో సరసము లాడుచూ చిలుకుచున్నడు ఆ క్రొప్పువ్రేలాడి ముంగురులు ముఖముపైపడి చలించుచుండ, ఆ అందమైన ముఖం శ్రమకై చెమర్చ ఎర్రని దొండ పండువంటి అధరములు వణికి, చల్లని పెరుగును నీవు చిలికెడి విధమును ధామోధరా నిజమును బాగుగా ఎరుగుదును.

మెరుపు వంటి సన్ననినడుము గల మోహన సుందరాంగిని కౌగలించి, మిక్కిలి చీకటిలో నావీధిలోనే, బంగారు వలే నీ పీతాంబరమును ముసుగు వేసి నీవు పిలుచుకొని పోవునపుడు నేను చూచితిని, అదే సమయంలో ఇంకొక అందాల రాశి కనిపింప నీకను సైగలతో రమ్మని పిలిచినదియూ చూచితిని. ఎందుకు వారిని వదలి నావద్దకు వేంచేసితివి. ఇంకనూ ఇపుడు కూడా అచటికే పొమ్ము.

వజ్రపుటుంగరము కనకపడకపోయినది నిజమైతే, ఉదయ మైన పది ఘడియలుకుపైగా బయలుదేఱి ఉఱైయూరుకు పోయి మెరపువంటి సన్ననినడుము గల పద్మినీ జాతి స్త్రీలు గల పల్లెకుజేఱి మీ ఇష్టం వచ్చినట్లు

మనస్సుకు నచ్చిన స్త్రీలతో సుఖభోగాదులను అనుభవించి, ఆ అనుభవముచే ఏర్పడిన గుర్తులు స్పష్టముగా కన్పడుచుండగా, ఆ చిహ్నములేవియూ అలా కాలేదని బుకాయించి, మేము లోకజ్ఞానము లేని పాతకాల పతివ్రతల మగుటచే ఇటువంటి వంచన మాటలు పలికి వేంచేసితిరే. ఇలాంటి అప్పటపు అబద్ధపు పలుకులు నిన్న వేంచేసిన ఉఱైయూరికే నేటికి కూడా పోయి బొంకి అనుభవింపుడు అని. తా.చె.ప్ర.

పె.అ.ప్ర. 1–నా–చి–11–3. పా

పొజ్గు ఓదం శూழ்న్ద, పువనియుం, విణ్ణులగుం,
అజ్గాదుం శోఱామే, ఆళ్గిన్ఱ ఎంబెరుమాన్,
శెజ్గోలుడైయ తిరువరజ్గ శెల్వనార్.

నామానాల్ ఉఱైయూరై కణ్ణాలే కండదుమిల్లై కాదాలే కేట్టదుమిల్లై. దుష్టర్గళాయ్ ఇరుక్కిఱపేర్గళ్ ఉన్మనత్తుక్కు సరిప్పోనపడి శొన్నాల్ నీయుం అందవార్తైగళై కణ్డదానే కేట్టుక్కొణ్డు, నమ్మై ఒరునాళుం పణ్ణాద అవమానం గళెల్లాం పణ్ణలామా? నీంగళ్ స్త్రీ గళాన పడియినాలే మున్ పిన్ విశారిక్కామల్ ఇప్పడిక్కు అవమానం పణ్ణీర్గళాం ఎణ్గిర అవమానం ఉంగళుక్కే ఒழியి నమక్కు తేవైఇల్లై, ఆనపడియినాలే, నాంకొడుత్త పుష్పత్తైయుం వాంగి శూట్టికొణ్డు నమ్మైయుం ఉళ్ళే అழைక్కశొల్లి పె.కృ.ప్ర.

పె.చె.ప్ర.

అలలుపొంగు సముద్రముచే చుట్టబడిన ఈ విశాల భూమిని, త్రిపాద్ విభూతి అయిన శ్రీవైకుణ్ఠమును దేనికినీ ఎటువంటి కొఱత రాకుండునట్లు పరిపాలించే స్వామిని, ఆజ్ఞాదణ్డమును ధరించి వున్న శ్రీరఙ్గనాధుడు అయినమేము

ఉఱైయూరును కన్నులచేత చూచినదిలేదు. చెవిలోను ఇంత వరకు వినలేదు. దుష్టులు చాడీలు చెప్పి ఆనందించేవారు, నీమనస్సు కలతచెందు నట్లు బొంకినది విని, నీవునూ నమ్మి మమ్ములను ఎప్పుడూ చేయని విధముగా అవమానించుచున్నారే. ఇదిమీకు తగునా? మీరు స్త్రీలగుచేత ముందు వెనుకలు ఆలోచించక విచారించక మమ్ములను అవమానించారు అను చెడ్డ పేరు, మీకే గాని మా కేమిలేదు. అందుచే ఇప్పటికైనా మించిపోయినది ఏమిలేదు. నలుగురు చూచి నవ్వి పోకముందే. మేము పంపిన పూల గుత్తులను. కొప్పున ధరించి.

మమ్ములను సాదరంగా ఎప్పటి వలే ఆహ్వానించిలోనికి గొంపోయి ఉపచరించండి అని. పె.చె.ప్ర.

నా–అ–ప్ర. 2–10–8–8

పుక్కాడరవం, పిడితాట్టుంపునిధీర్,
ఇక్కాలంగళ్‌యాం, ఉనక్కేదు ఒన్టుమల్లోం,
తక్కార్‌పలర్‌దేవిమార్, శాలవుడైయార్
ఎక్కేఇదువెన్, ఇదువెన్, ఇదువెన్నో ॥

2–10–8–9

అడియశైన్దాయ్, మడవారొడు నీపోయ్,
కూడికుర్వై పిణై, కోమళపిళ్ళాయ్,
తేడి తిరుమగళ్, మణ్‌మగళ్‌నిఱ్ఱ,
ఏడీఇదువెన్, ఇదువెన్, ఇదువెన్నో॥

1–నా.తి–8–9

మదయానై పోల్యెళుంద, మాముగిల్‌గాళ్, వేంగడత్తై –
– పదియాగవాళ్వీర్‌గాళ్, పాంబణైయాన్ వార్తైయెన్నే,
కది ఎన్నుంతానావాన్, కరుదాదు, ఓర్ పెణ్‌కొడియై –
– వదైశెయ్‌దాన్ ఎన్నుంశొల్, వైయ్యగత్తార్ మదియారే.

కాట్టినాడి దేనుకనుం; కళిరుం పుళ్ళుం ఉడన్ మడియ, వేట్టైయాడి వరువానై విరుందావనత్తే కణ్డోమే, ముందానాళ్ అళగియ మణవాళప్పెరుమాళ్ వేట్టైయాడి వేర్తు విడాయిత్తు ఎళుందరుళినార్ ఎన్టు అడియోంగళ్ అతిప్రీతి యోడే, ఎదిరే విడై కొణ్డు తిరుక్కై కొడుత్తు, ఉళ్ళే ఎళుందరుళ పణ్ణి కొణ్డు పోయ్, మఙ్గళహారత్తి కణ్డరుళపణ్ణి దివ్య సింహాసనత్తిల్ ఏఱి అరుళపణ్ణి, తిరువడివిళక్కి, తిరువొత్తువాడైశాత్తి, తిరువాల వట్టం పరిమాఱినోం. అప్పోదు అధిక శ్రమ త్తోడే ఎళుంగరుళి యిరుందార్. ఆనాల్ యిళైప్పో వెన్టు వెన్నీర్ తిరుమఙ్జనం శేర్తు సమర్పిత్తోం, అదైనీరాడినదు పాదియుం నీరాడాదు పాదియు మాగ ఎళుందరుళి యిరుందార్. ఆనాల్ ఇళైప్పోవెన్టు తిరు అత్తైక్కు తగుడి యాన దివ్య పీతాంబరం కొణ్డువన్దు సమర్పిత్తోం, అదువుం ఎప్పోదుం పోలశాత్తి కొళ్ళామల్ తాఱుమాఱాగ శాత్తి యరుళినార్. ఆనాల్ యిళైప్పో ఎన్టుశొల్లి కస్తూరి తిరుమణ్ కాప్పుసేర్తు సమర్పిత్తోం అదువుం

ఎప్పోదెయుం పోలే శాత్తి కొళ్ళామల్ తిరువేఙ్గడముడైయాన్ తిరుమణ్కాప్పు పోల కోణా మాణావాయ్ శాత్తియరుళినార్. ఆనాల్ ఇళైప్పోవెన్ను తంగపళ్ళయత్తిల్ అప్పం కలంద శిత్తుండి అక్కారం పాలిల్కలందు వర్గ వగైగళ్ ముదలానదుగళైశేర్తు సమర్పిత్తోం. అదైయుం అముదసెయ్దదు పాదియుం, శెయ్యాదదు పాదియు మాగ ఎళ్లుందరుళి యిరుందార్. ఆనాల్ యిళైప్పో వెన్ను శురుళ్ అముదు తిరుత్తి సమర్పిత్తోం అదైయుం అముదు శెయ్యాద పడిదానే ఎళ్లుందరుళి యిరుందార్. ఆనాల్ ఇళైప్పో వెన్ను. తిరువనంతాళ్వానై తిరుపడుక్కైయాగ విరిత్తు అదన్ మేలే తిరుక్కణ్వళర పణ్ణి, అడియోఙ్గళ్ తిరువడిగళై పిడిత్తుకొణ్డిరుందోం. తాంవఞ్జకళ్వన్ మామాయన్ ఆనపడియినాలే ఎంగళుక్కు ఒరు మాయానిద్దిరై పుణ్ణాక్కి, ఎంగళ్ కరువూలం తిఱన్దు ఎంగళ్ స్త్రీ ధనంగళాన అమ్మానై పందు కళ్లంజి పీతాంబరంగళై యుం, ఆభరణం గళైయుం కైక్కొండు ఇన్నవిడత్తుక్కు ఎళ్లుందరుళు గిరోం ఎన్ను శొల్లాదపడి ఎళ్లుందరుళి నార్. అంద ఉత్తర క్షణమే అడియోంగళ్ అచ్చముడన్ దిడుక్కిట్టు ఎళ్లుంది రుందు తిరుప్పడుకైయై పార్కుమిడత్తిల్, నంబెరుమాళై కాణామైయాలే కై నెఱిత్తు వయిఱడిత్తు, అణుగవిడుం వాసల్కాప్పారై అళైత్తు కేట్కుం అళవిల్, అవర్గళ్ వందు, అమ్మానై, పందు, కళ్లఞ్జి పీతాంబరం, స్త్రీ దనత్తైయుం ఆభరణంగళైయుం కైక్కొణ్డు ఇన్నవిడత్తుక్కు ఎళ్లుందరుళుగిరోం ఎన్ను శొల్లాదపడిక్కుత్తానే ఎళ్లుం దరుళినార్ ఎన్ను శొల్ల వందార్గళ్. అంద ఉత్తర క్షణమే అంతరంగ పరిజనంగళాయ్ ఇరుక్కిఱ తిరుశ్శేవడి మార్గళై అళైపిత్తోం. అవర్గళ్ వందు అడిపిడిత్తు అడిమిదత్తు కొణ్డు పోనవిడత్తిలే ఉఱైయూరిలే కొణ్డుపోయ్విట్టదు. అంగేతాం మచ్చిని యెన్ను ఒరుత్తిక్కు ముఱైయై శొల్లి, మత్తొరుత్తియై మడియై పిడిత్తదుం, కచ్చపోన్ములైయాళ్ ఒరుత్తియై కణ్ణాల్ అళైత్తదుం, కనివాయ్ కొడుత్తుం కైయిల్ నఖక్కుఱి మెయ్ అంగమానదుం కార్మేని యెంగుంపశుం మంజళ్ పూత్తదుమాగ కరుమ్బు తోట్టత్తిల్ యానై సంచరిక్కుమాప్పోలే దేవరీర్ సఞ్చరిక్కిర్ ఎన్ను నాంగళ్ ఉచితమాగ పోగవిట్ట దాది యోడి అంగే ఉళ్ళపడి వందు శొన్నాళ్. ఉమ్మాలే ఎంగళ్ మనదు ఉలైమెళ్లుకాయ్ ఇరుక్కిఱదు. నీర్ ఇంద వేళైయిలే ఒన్నుం శొల్లాదే పోం పోం ఎన్ను – నా. అ. ప్ర.

తా. చె. ప్ర. పు. పా. తా. పాకే పామును, (కాళింగుని పట్టి ఆడించు పవిత్రమైన ఓ శ్రీ కృష్ణా, ఇపుడు మేము ఒక విద సంబంధంలేని వారమైనాము ఎందుకంటే నీకు సరియైన జోడి తగుమైన దేవేరులు చాలమంది అందమైనవారున్నారు. కావున మేము ఇపుడు అవసరములేకపోతిమి. హయ్యో

అక్కటా ఇదియేమి వైపరీత్యము. ఇది మా కర్మమా? లేక నీ నాటకమా? ఇటుల మమ్ములను చిన్న చూపు చూడతగునా?

ఆ.పా.తా. గొల్లభామలతో (ఉత్తైయూర్‌నాచ్చియారుతో) ఆడి శ్రమపడి, రాసక్రీడ అనుభవించినవాడా నీసుకుమారమైన తిరుమేని అలసిసొలసినది శ్రీ మహాలక్ష్మి అయిన శ్రీరంగనాయకి నేను, భూదేవి అయిన కరువూలనాచ్చియారు, నీళాదేవి అయిన గోదాదేవి, వుండగా మమ్ములను వదలి ఇంకా కమలవల్లి వద్దకు వెళ్ళుదువా ఇది ఏమి? అన్యాయం, ఇది ధర్మమా? అని మిమ్ములను అడిగే వారులేదు కదా.

మ.పా. తాత్పర్యం : మదపుటేనుగులవలె ఆకసమునకేగిన నీలమేఘము లారా, తిరుమలను వాసముగా గలవారా, ఆశేషశాయిమాట అబద్దమే. దానిని స్థిరముగా నమ్మిగతిగావున్ననాకు, అయ్యో ఓ లతను తన చేష్టలచే హింసించి వదించెను. అనుమాటను లోకులు తలచరా.

కారడవులలో వేటాడి వత్సాసురుణ్ణి ఏనుగుని, బకాసురుని మొదలగు రాక్షసులను సంహరించి, మొన్న(ఈరోజుకు ముందు ముందురోజు)టి రోజున అందమైన మణవాళప్పెరుమాళ్ళు చాల శ్రమించి బహు అలసట చెంది స్వేద బింధువులు, ముత్యముల వలే మెరయ వేంచేసినారని దాసురాలు అత్యంత ప్రీతితో ఎదురేగి కైలాక్కు (చేతినందుకొని) ఇచ్చి లోనికి వేంచేపు చేయించి, మజ్జళహారతి ఇచ్చి, దిష్టితీసి, దివ్య రత్న సింహాసనముపై వేంచేపుచేయించి శ్రీపాదములను తిరుక్కావేరి తీర్థముతో ప్రక్షాళన చేసి, మెత్తని బట్టలచే తుడిచి, తిరువాలవట్టం (విసనకర్ర) తో విసిరితిమి. అపుడు అధిక శ్రమతో వుండినట్లు కనిపించిరి. చాల బలహీనముగా సేవసాయించిరి. సరేలే వేటాడిన అలసట కాబోలు అని తలచాము. మంచిజలమును వేడిచేసి, పరిమళ ద్రవ్యములు వట్టివేరు మొదలగునవి చేర్చి తిరుమంజనము చేయించితిమి. అయినా శ్రీవారు సరిగ్గా స్నానం చేయక, నలుగును చేర్చుకొనక అయిందా పోయిందా అన్నట్లు (కాకిమునక) ముగించివచ్చిరి. అరే ఎక్కువగా అలిసినట్లుందని పట్టు పీతాం బరములను ఇచ్చితిమి. అదియూ పంచకచ్చము కట్టుకొనక తారుమారుగా క్రిందబట్టలు పైకి వేసుకొని, పైపంచ దోవతిగా కట్టి ముందుది వెనక్కి, వెనకటిది, ముందుగా పెట్టి అస్తవ్యస్తంగా ధరించిరి. అరే ఇంతగా శ్రమగా వున్నారే అని చింతించి, కస్తూరి తిరుమణ్ మేమే కలిపి ఇచ్చితిమి. అదియూ ఎప్పటివలే సమర్పించుకొనక శ్రీ వేఙ్కటేశ్వరస్వామి వలే పెట్టుకొనిరి ఏమి ఇంత పరధ్యానంగా

వున్నారే అంతగా ఏమి జరిగింది. మామూలు వేటే కదా ఎప్పుడూ లేని శ్రమ ఇవాళ ఇంతగా అగుచున్నారే అని మిగుల కలత జెంది బంగారు పళ్ళెములలో అప్పములు, చిత్తుంటలు చిక్కటి పాలును బాగుగా మరగబెట్టి అందులో పలసరుకులు బాదం, పిస్తా, అక్‌రోట్ జీడిపప్పు, పచ్చకర్పూరం, ఏలకులు లవంగాలు, కుంకుమ పువ్వు, జాపత్రి, పటికబెల్లం అన్నివేసి బాగా వుడికించి చిక్కగా గోరువెచ్చని వేడితో (అక్కార) పాలు సమర్పించితిమి. అంతగా రుచింపక కొంత ఆరగించి, మిగత తినక, చక్కటి చిక్కటి పాలును మొత్తం త్రాగకుండా పరధ్యానంలో వుండి, ఎక్కడోచూచుచూ, వుండిరి. మేము మిగుల భాదపడి అయ్యో సరిగ్గా స్నానం లేదు అనుష్టానం లేదు సాపాటులేదు. పోనీ మంచి తమలపాకులు కిళ్ళిచిలుకలు వలే చుట్టి సమర్పించితిమి. అదియూఆరగించక కలతచెంది వుండిరి. అరే ఏమి జరిగినది అని ఆయన చెప్పారు. మేము వూహించి తెలుసుకోలేకపోతిమి. శ్రమపరిహారంగా వుంటుందని పగలనికూడా చూడక ఆదిశేషపాన్పుని హంసతూలిక తల్పమును శుద్ధి చేసి పవ్వళింపచేసితిమి. పాదములను ఒత్తుచూ పాదసేవచేయుచూ చామర ఆలవట్టములు వీచితిమి. నిదురపోయినట్లు నటించిరి. మేము మగతలమైతిమి. మావారు వంచన చేయుటకు మాయమాటలు చెప్పుటలో సమర్ధులు కదా, మమ్ములను తమ మాయతో నిదురించిననట్లుచేసి, మాకోశాగారం తెరిచి మా శ్రీధనములైన ఆభరణములు, పూబంతిగొత్తులు, మంచి మంచి జరీపట్టుచీరలు, పీతాం బరములు వెత్తుకొని, పలానాచోటికి వేంచేయుచున్నానని చెప్పక వేంచేసిరి. కొంతతడవుకు మాకు మైకమువలే వున్న నిదుర నుంచి మెళుకువ కలిగినది. అయ్యో అని ధబాలున కన్నులు తెరచి చూడ, పడకను చూడగా అందులో నంబెరుమాళ్ కనపడలేదు. మాకు ఇంకా నిద్రమత్తు వదల లేదేమో కన్నులు నులిపికూడా చూచితిమి దిగ్భ్రమ చెంది కలత చెంది భయకంపితులై అయ్యో అయ్యో అని నోటిని కడుపును బాదుకొని ఏమి జరిగింది. ఏమైనారు మావారు అని విలపించి శోకించి ఏమియూ గోచరింపక మా అంతఃపుర ద్వార పాలకులను పిలిపించి ఏమిరా! మావారు కనుపింపలేదు. మీరేమైనా చూచారా అని ఆతురతగా ప్రశ్నించితిమి. అందులకతను అమ్మా! మీ నగలు, పూలబంతిలు, కళ్ళంజి అను పీతాంబరములను పట్టు జరీచీరెలను, మీ స్త్రీ ధనమును అన్నియూ ఎత్తుకొని, పలానాచోటికి వెళ్ళుతున్నాను అని చెప్పకుండా గభగభా బెదురు చూపులతో పాదములు తడబడ అస్తవ్యస్తంగా పరుగునడకలతో వేంచేసిరి. అని విజ్ఞాపించెను. వెంటనే మేము మా అంతరంగదాసీలను పిలిచి జరిగినది చెప్పగా, వారు మావారి

అడుగు జాడలును గమనించుచూ వెళ్ళిరి. అలా వెళ్ళగా వెళ్ళగా, ఉత్తైయూరుకు వెళ్ళిరి. అచట మావారు ఒకదానిని (కమలవల్లిని) మరదలు వరుస పెట్టి గేలిచేయుచూ, మరొకతెతో సరస మాడుచు చీరెకుచ్చిళ్ళు లాగుచూ, బిగువై బంగారము మెరయు వక్షోజములుగల స్త్రీని కనుసైగచే రమ్మని పిలుచుచూ, ఒకామెకు అదరామృతమునిచ్చుచూ మెడను గోళ్ళతో మెల్లగా గిల్లుచూ, నీలమేఘపుచాయ గల తిరుమేని (దేహం) పశుపచ్చగా అయినది (గ్రేకలరు) ఏనుగు చెరుకు తోటలో స్వైర విహారం చేయుచున్నాట్లు యధామనోరథంగా దేవరవారు తిరుగులాడినట్లు, మాకు, మేము పంపిన చేడీలు అచట ఏమేమి జరిగినదో ఉన్నదున్నట్లు పూసగ్రుచ్చినట్లు అంతా వివరంగా అభినయించి చెప్పిరి. అందుచే నీవలన వంచింపబడిన మేము (శ్రీరంగనాయకి) ఆవేదనతో మా మనసు కలతచెంది కొవ్వొత్తి వలే కరిగి కృశించితిమి. కావున మీరు ఈ సమయంలో ఏమి చెప్పినా వినము. పో పో అని. తా.చె.ప్ర.

1–నా–తి–11–7. పా

పె–సా–ప్ర

ఉణ్ణాదు ఉఅజ్గాదు, ఒలికడలై ఊడఱుత్తు,
పెణ్ ఆక్కె ఆప్పుణ్ణు, తాంఉత్త పేదెల్లాం,
తిణ్ణార్మదిళ్ శూళ్ల్, తిరువరజ్గ శెల్వనార్,
ఎణ్ణాదే తమ్ముడైయ, నన్మైగళే ఎణ్ణువరే.

నాం ఉమక్కాగ అలైకడల్ కడైందోం, భూదేవిక్కాగ మానమిలా పన్ఱియాయ్ అవధరిత్తోం, నీళా, నపిన్నైయాయ్ అవదరిక్క అవళుక్కాగ ఏళ్లువృషభంగళై అడైక్కినోం, ఇప్పేఱ్పట్టఎమ్మై నీ సంశయిక్కలామా ఒరువరుక్కొరువర్, మేల్ సంశయ పట్టాల్. అంద సంశయం ఒరు ప్రకారం తీరామల్ పోనాల్ ప్రమాణత్తాలే తీర్తు కొళ్ళువార్గళ్. అందప్పడి, నాం ప్రమాణం, పణ్ణి తరుగిరోం నాం దేవాది దేవన్ ఆనపడి యాలే, దేవతగళై తాణ్డి తరుగిరోం. సముద్రత్తిల్ మూళ్గిరోం, అగ్ని ప్రవేశం పణ్ణుగిరోం పాంబుకుడత్తిలే కై యిడుగిరోం, మళ్లువేందుగిరోం, నెయ్ కుడత్తిలే కైయిడుగిరోం, ఇప్పడిప్పట్ట ప్రమాణంగళై యానాలుం, అల్లదువేరే ఎప్పడిపట్ట ప్రమాణజ్గళైయుం వాంగి కొణ్డు నాంకుడుత్త పుష్పత్తైయుం వాంగి శూట్టికొణ్డు, నమ్మైయుం పుళ్ళై అణైక్కశొల్లి – పె.అ.ప్ర.

పె.అ.ప్ర:- తాత్పర్యము:- ఆహారం భుజింపక, రాత్రంత (వైకుణ్ఠ ఏకాదశి) నిదురింపక అలలచే శబ్ధించు క్షీర సముద్రమును బందించి (చిలికి) శ్రీ మహాలక్ష్మి (శ్రీరంగనాయకి) అయిన మీ కొరకు కష్టబడి, శ్రమ నంతయు తొలగుటకై సుదృడ ప్రాకారయుక్తులై శయనించిన మేము శ్రీ రంగనాథుడు మా పరత్వమును మీరు లెక్కింపకవున్నారు.

పాచిపట్టి పడియున్న భూమి (భూదేవి)ని ప్రళయమున బురదనీరు తిరుమేని యందు స్రవించ సిగ్గుపడక లజ్జింపక మహా వరాహమై స్ఫుట పద్మలోచనుడై అత్యంత తేజోమయుడై శ్రీ రంగనాథుడైన నేను చెప్పిన వార్తలు (తిరుమన్త్ర ద్వయ, చరమ శ్లోకములో) నా భక్తులకు బాగుగా నమ్మకం కలిగినది. దానిని పై వాక్చాతుర్యము గలవారునూ ఆనమ్మకమును, వమ్ముచేయ లేరు.

నప్పిన్నై పిరాట్టికై ఏడు వృషభములను అణిచితినికదా:- పె.సా.ప్ర.

ఇటువంటి మా మాటను మీరు నమ్మక పోవుట. హాస్యస్పదముగా వున్నది. సరే ఒకరిపైగా ఒకరికి అనుమానము సందేహములు కలిగినపుడు అది నివృత్తి చేసుకొనుటకు ప్రమాణం (సత్యములు) చేసి తీర్చుకుందురు. (ఆ ప్రకారము మేము ఏ ప్రమాణము కావాలన్నా చేయుదుము. మిగతా వారైతే దేవతలపైగాని, వారి పాదములపైగాని ప్రమాణము చేయుదురు. మేము అన్ని దేవుళ్ళకు, అన్ని రకముల దేవతలకు, సృష్టి కర్త, ఆది మూలము, జగత్ కారణభూతుడు, దేవాది దేవుడు కావున వారిని పడుకోబెట్టి దాటి వెళ్ళేదము.) ఇంతకు మించి ఏదిలేదు కదా. లేక అంత పెద్ద ప్రమాణము అక్కరలేదంటే సముద్రములో మునిగి వుండమందువా? అగ్ని ప్రవేశం చేయమందువా? లేక నాగుపాము నోటిలో (పాము వున్నకుండలో) చేయి పెట్టమందువా? గొడ్డలి ఎత్తమందువా? (కట్టలు కొట్టేది. పరశు అంటారు.) పవిత్రమైన ఆవు నేతి కుండలో చేయిని పెట్టమందువా? ఇటువంటి ప్రమాణాలైన చేసెదను. మీరు మేము పంపిన సువాసన పుష్పములను ప్రీతితో స్వీకరించి అలవోకగా ధరించి మీ అందమైన ముఖమును మరింత చిరునగవుతో పలకరించి మమ్ములను మీ అంతపురములోనికి వేంచేపు చేయించుకొనుడు.

నా.అ.ప్ర. 4–6–2–4

ఆలినీళ్ ఏழ்ఉలగముణ్డు, అన్ఱు నీకిడందాయ్, ఉన్మాయంగళ్
మేలే వానవరుం అఱియార్, ఇనిఎంపరమే,
వేలినీర్ తడంకణ్ణినార్ విళైయాడుశూழலై చూழவే నిన్ఱు
కాలిమేయ్క్క వల్లాయ్, ఎమ్మైనీకழఱేలే ॥

4–6–2–5

**కళ్ళతేల్‌నమ్బి ఉన్‌కైతవం మణ్ణుం విణ్ణుం నన్గఱియుం, తిణ్‌శక్కర**
**నిళ్ళఱుతొల్‌పడైయాయ్, ఉనక్కు ఒన్ఱు ఉణర్తువన్‌నాన్**
**మళ్ళఱుతేన్ మొళ్ళియార్‌గళ్ నిన్ అరుళ్‌శూడువార్, మనం వాడినిఱ్క**
**కుళ్ళఱుప్పూవైయొడుం, కిళియోడుం కుళ్ళగేలే ॥**

4–6–2–6

కుళ్ళగి ఎంగళ్ కుళ్ళమణం కొణ్డు, కోయిన్మైశెయ్‌దు కన్మం ఒన్ఱిల్లై,
పళ్ళగియాం ఇరుప్పోం, పరమే ఇత్తిరువరుళ్‌గళ్
అళ్ళగియార్ ఇవ్వులగు మూన్ఱుక్కుం, దేవిమార్ తగువార్ పలర్‌వుళర్,
కళ్ళగం ఏఱేల్‌నంబి, ఉనక్కుం ఇళైదే కన్మమే.

4–6–2–10

నిన్ఱు ఇలంగు ముడియినాయ్, ఇరుపత్తోర్ గాల్ అరశుగళైకట్ట,
వెన్ఱినీళ్ మళ్ళువా, వియన్ జ్ఞాలం మున్ పడైత్తాయ్,
ఇన్ఱు ఇవ్వాయర్ కులత్తై, వీడు ఉయ్యాతోన్ఱియ కరుమాణిక్కచ్చుడర్,
నిన్దన్నాల్ నలివే పడువోం ఎన్ఱుం, ఆయ్‌చ్చియోమే.

ఒరువర్‌క్కు ఒరువర్ సంశయ పట్టాల్ అంద సంశయం ఒరుప్రకారత్తా లుం తీరామల్ పోనాల్ ప్రమాణత్తాలే తీర్తు కొళ్ళువార్‌గళ్. లోకత్తిలే బ్రాహ్మణను క్కుం, మత్తొరు బ్రాహ్మణనుక్కుం వివాదం వందాల్ బ్రాహ్మణన్ బ్రాహ్మణనై తాండికొడుప్పాన్. తాందేవాది దేవనాన పడియాలే దేవతైగళై దాణ్డి కొడుక్కిరోం ఎన్ఱు శొల్లపందీరే. అంద దేవతైగళ్ తమ్ముడైయ తిరువడిగళై ఎప్పో కాణప్పోగిరోం, ఎప్పో కాణప్పోగిరోం, ఎన్ఱు సదా ప్రార్థిత్తు కొణ్డిరుక్క అవర్‌గళై, వలువిలే దాణ్డి తరుగిరోం ఎన్ఱాల్ వేణ్డామెన్పార్‌గళా? అడియోగంళ్ సీతైయాగ అవదరిత్తు, ఇలంగైయిలిరుందు మీట్కప్పోం అళవిల్ అగ్నిప్రవేశం పణ్ణశెయ్‌దీరే. ఎమ్మై యే దహియాద అవన్, ఉమ్మై ఎన్నప్పణ్ణువాన్? అవనాలే ఎన్న శెయ్యముడియుం? అవర్‌గళ్ దేవరీరుడయ పరికర మాయిరుక్క, అవర్‌గళ్ ఎన్న శెయ్‌వార్‌గళ్? బ్రహ్మ ఉత్తరవేదియిల్ తిరుక్కచ్చియిల్ అశ్వమేదయాగం శెయ్యా హోమగుండ అగ్నియిల్ ఆవిర్భవిత్త తమక్కు, అగ్నిశుడుమా? సముద్రత్తిలే మూళ్ళుగిరోం ఎన్ఱు శొల్లి వందీరే ప్రళయకాలత్తిలే సకల లోకంగళైయుం, తం తిరువయిత్తిలే వెత్తు కొణ్డు రక్షిత్తు ఒరు ఆలిలైతళిరిలే తిరుక్కణ్‌వళర్‌ంద వుమక్కు

సముద్రత్తిలే మ్ముழுగుగిఱదు ఓర్ అరుమైయా? నిలమగళై ఇరణియన్ ఎడుత్తు శెన్టు ఉప్పు కడలిల్ మూழ்గి కిడందు మత్తైందిరుందపోదు. దేవరీర్ మహావరాహమాయ్ మేరు పర్వతం కుழுంబైయిల్ అడంగుంబడి అవదరిత్తు సముద్దరత్తిల్ మూழ்గి, అవనైవదం పణ్ణి, ఎమ్మైతం కోరపఱ్కాళిన్ మేల్ ఎడుత్తు రక్షిత్తీరే. అడియోంగళై సముద్రత్తిల్ అడియిల్ ఇరుందపోదిలుం ఒన్టుంశెయ్యాద సముద్రరాజనా, వుమ్మైమూழ்గడిప్పాన్. దేవరీర్ చాపమానయ సౌమిత్రే ఎన్టు అంబు తొడుత్తవారే, గిడు గిడు వెన్టు నడుంగి ఓడి వందు తంతిరువడియిల్ విழுందానే, అవనా ఉమ్మక్కు తీంగు శెయ్వాన్? ఉమ్మై మూழ்గడిక్క ఒరువరాలే ముడియుమా? వేదత్తిల్ భీషాస్మాత్ వాతః పవతే, భీషాద్ అగ్నిశ్చేంద్రశ్చ ఎన్టు సాదిత్తుళ్ళదే అదుపోయ్ ఆగుమా? దేవరీరుడయ ఇమై అశైప్పాల్ కారియం శెయదు పోగుం అంద దేవతైగళ్ ఉమ్మై ఒన్టుం శెయ్యమాట్టార్గళ్. అదనాల్ తానే దేవరీర్ ధైర్యమాగ, అగ్నియిల్ కుదిక్కట్టుమా? సముద్రత్తిల్ మూழ்గట్టుమా ఎన్టీర్. ఇనిపాంబుకుడత్తిల్ కైయిట్టు తరుగిరోం. ఎన్టు శొల్లవందీరే !

3-1-53. పా.

శెన్టాల్కుడైయాం, ఇరుందాల్ శిఙ్గాసనమాం,
నిన్టాల్ మరై వడియాం, నీళ్కడలుళ్ – ఎన్టుం –
– పుణైయాం, మణివిళక్కాం, పూంపట్టాం, పుల్గుం
– అణైయాం, తిరుమాఱ్కు అరవు..

ఎన్టు సదా సర్వకాలం తిరువనంతాழ்వాన్ మేలే తిరుక్కణ్వళరుగిఱ వుమక్కు పాంబు కుడత్తిల్ కైయిట్టాల్ పాంబుకడిక్కుమా? భాగవతర్ తిరుడమాట్టార్గళ్, పొయ్శొల్ల మాట్టార్గళ్, యారైయుం దూషిక్క మాట్టార్గళై అప్పేర్పట్టవర్గళుక్కాగ నంశిరియ తగప్పనార్ కులశేఖరర్, కొడియ విషపాంబై కుడత్తిల్ వైత్తు కైయైవిట్టు మోదిరం ఎడుత్తార్గళ్ అల్లవా, తఙ్గళడి యార్గళై తీణ్డాద పాంబు, తంగళై తీణ్డుమా? దేవరీర్ శొన్న దెల్లాంసిరిప్పు వరశెయ్ వదేతవిర ఒన్టుకూడా ప్రమాణమాయ్ ఇల్లైయే. ఇనిమ్ముழுవేందుగిరోం ఎన్టు శొల్ల వందీరే, కోటి సూర్యప్రకాశకమాన తిరువాழிఆழ்వానై సదాతిరుక్కైయిలే ధరిత్తుకొణ్డిరుక్కిఱ వుమక్కు, అప్రయోజక మాన ఇరుంబుమ్ముழுవేందుగిరదు అరుమైయా, దేవరీర్ పరశురామనాయ్, మ్ముழுవేంది, 21 తలముఱై దుష్ట అరశుగళై నిరసిత్త తమక్కు, ఇప్పొழுదు మ్ముழுవేందు వదు ఓర్ ప్రమాణ మాగుమా? నెయ్కుడత్తిలే కై వైక్కిరేన్ ఎన్టీరే. అదు ఎన్న అదిశయమా? ప్రమాణామా? శ్రీ కృష్ణావతారత్తిలే తిరువాయ్ప్పాడియిలే పఞ్చలక్షం కుడియిలే

వెణ్ణెయుణ్డతమక్కు నెయ్ కుడత్తిలే కై యడుత్తు తరుగిఅదు అరుమైయా? నెయ్ఎన్నకసక్కుమా? అదుమట్టుమా, దేవరీర్ సత్యంశొల్లవేణ్డాం, దేవరీర్ శొన్నవార్త్తైతానాగా సత్యమాగుమే. ఉమ్మడయ లీలైగళ్ నాంగళ్ అరియోమో? పంచపాండవర్గళ్ భారతయుద్ధత్తిల్ జయిక్క ఎణ్ణి, చతుర్దశి అన్ఱు యమునక్కరై యిలే పితృతర్పణం శెయ్య యావరుం అయ్యామోడు నిఱ్క, ఇదైపార్త్తసూరియన్ చందిరన్, ఏన్నం స్వామి ఇన్ఱు, తర్పణం శెయ్గిరార్ ఎన్ఱు వియప్పడైందు. ఇరువరుం తని త్తనియే వందార్గళ్. అవర్గళ్ అయ్యాముడన్యాదు ఎన్ఱుకేట్క, ఇన్ఱు అమావాస్య అల్లవా ఎన్రీర్. అవర్గళ్ అయ్యాముడన్ స్వామి ఇన్ఱు చతుర్దశితానే నాళై అల్లవా అమావాస్యై యన్ఱు విణ్ణపిక్క, దేవరీర్ హే సూర్య చందిరర్గళే! అమావాస్య ఎన్ఱువరుం? ఎన్ఱుకేట్క, స్వామి సూర్యనుడైయ అమా ఎన్ఱు కిరణత్తిల్ నాన్ సేరుంబోదుదాన్ అమావాస్యతిథి ఆగుం ఎన్ఱు చందిరన్ విణ్ణప్పిక్క, దేవరర్ అదుదాన్ ఇరండు పేరుంశేర్ందు ఇరుక్కిరీర్గళే ఎన్ఱు సిరిక్క, అయ్యోనాంగళ్ శేరువదర్కాగ వరవిల్లై, అయ్యాతుడన్ అడియేన్ విడైకొణ్డేన్. అవరుం అజ్ఞనమేఎన్ఱు సూరియన్. విణ్ణపిక్క ఎప్పడియో నీజ్గళ్ ఇప్పొழுదుశేర్ందు తానే ఇరుక్కిరీర్గళ్. ఎన్ఱుసాదిత్తీరే. ద్రౌపదిక్కాగ ఒరునాళ్ ముందచ్చెయ్దీరే. సత్యత్తై తాంగళ్ శొల్లవేణ్డాం, దేవరీర్శాదిత్తదు సత్యమే ఆయ్విడుమే. ఆదలాల్ ఇప్పడి పట్ట పరిహాస ప్రమాణంగళై ఎల్లాం తమక్కు సరిప్పోన విడత్తిలే తానే పణ్ణికొణ్డు ఇన్నైక్కుం అంగే తానే ఎழுందరుళ శొల్లి. తా. అ. ప్ర.

పా. తాత్పర్యము:– మఱ్ఱి ఆకుపై, ఏడు లోకములు మ్రింగిప్రళయ కాలములో నీవు శయనించితివి, నీ ఆశ్చర్యగుణచేష్టితములు, గొప్ప, నిత్యసూరులు కూడా తెలుసు కోలేరు. అటువంటిది ఇక మావశమా? ఈటెలవంటి విశాల నేత్రములు గల సరోజాక్షులు క్రీడించు నీవు ఆవులను మేపు సమర్థుడా, మమ్ము ఇంకాబాదించకము. బుకాయింపకము.

పా॥ తా॥ ఓనంబి! నీ కపట నాటకము చర్యలు భూలోకవాసులు ఆకసమున వసించువారు బాగుగా తెలిసినవారు. బలిష్ఠమైన చక్రపు తేజము కలిగిన ఆయుధుడా, నీకొకటి తెలిపించెదను; వినుమా, కొత్త తేనే పలుకులువారు నీ ధయను పొందువారు కమలవల్లికదా! మా మనసు వాడియుండ గొణుగుచూ, మాచిన్నచిలుకతో పెద్దచిలుకా క్రీడింపకుమా.

పా॥ అలంకృత మాబొమ్మను తెచ్చి అక్రమము చేసి ఫలమేమియూ లేదు. ఓనమ్బి! మిమ్ములను నమ్మి స్నేహము చేసితిమి (వివాహమాడితిమి). నీ విలక్షణ

కృపాకార్యములకు అతిలోక సుందరులు ఈ ముల్లోకములకు పట్టము కట్టతగినవారు మీకు పలువురు కలరు. కావున మా గోష్టికి రావలదు. నీకూనూ ఇవి పిల్లచేష్టలు ఇది మాకర్మమా,

పా॥ తా॥ స్థిరముగా వెలుగు, కిరీటివై, ఇరువది ఒక పరంపరల రాజులను నిర్మూలింప, జయపు పెద్దగొడ్డలి ధరించిన పరశురామా! ఈ విశాల భూమిని మునుపు సృష్టించితివి. ఇప్పుడు గొల్ల కులమును బాగా ఉజ్జీవింప అవతరించిన నీలమాణిక్య్య జ్యోతి అయిన శ్రీకృష్ణ! నీ (నంబెరుమాళ్) చేత గోపికల (పెరియపిరాట్టి) మైనమేము ఎల్లప్పుడునూ బాధనే పడుచుంటిమి

ఒకరిపై ఒకరికి సంశయము కలిగినపుడు ఆ సంశయం తీర్చుకొనుటకు ఒక విధమైన దారి కనబడక పోయినచో సరియైన సాక్షి, మాట సహాయం, లేనప్పుడు ప్రమాణముల (సత్యం) చేసి సంశయ నివృత్తి చేసుకుందురు. లోకములో ఒక బ్రాహ్మణునికి ఇంకొక బ్రాహ్మణునికి వివాదము కలిగినచో ఆబ్రాహ్మణుడు ఇంకొక బ్రాహ్మణుని దాటి సత్యం చేయును. దేవరవారు దేవాతిదేవుడు గనుక దేవతలను దాటెదము. అని చెప్పారే. ఆదేవతలు దేవర వారి యొక్క శ్రీ పాదములు ఎపుడు సేవింతుమా అసలు మనకు ఆభాగ్యంకలుగునా అని ప్రార్థించుచూ ఎదురు తెన్నులు చూచుచూ తహతహలాడుచున్నారే. ఇటువంటి సమయంలో (ఎదురాడబోయిన గంగానది ఎదురైనట్లు) మేము మిమ్ములను ఇపుడు దాటెదము అంటే వద్దని పలుకుదురా కాదందురా. మహద్ భాగ్యమని అత్యంత సంతోషముతో ప్రీతితో భక్తితో ఉవ్విళ్ళూరుచూ తలధాల్చరా.

దాసురాలు సీతగా జన్మించినపుడు, లంకాపట్టణమున అశోకవనము నుండి మమ్ములను తీసుకురాగా అగ్నిగుండములో దూకమంటిరే. మా పాతివ్రత్యం పరిక్షించాలి అని నుడివితిరే. అపుడు మేము అగ్ని గుండములో ప్రవేశించి ఎటువంటి శరీర వికారము లేక బయటికి రాలేదా. మమ్ములనే ఏమి చేయని అగ్ని మిమ్ములను ధహించునా. బ్రహ్మ! సృష్టి దణ్డంపొందగోరి కాంచీపురమున అశ్వమేదయాగం జరిపించి హోమగుండములో పూర్ణాహుతి చేసిన వెంటనే దేవరవారు హస్తి గిరిశులుగా ప్రణతార్తి హరులుగా దేవరాజుగా వరందదాతీతి వరదుడుగా ఆవిర్భవించితిరే. అపుడు మీకేమైనా అగ్ని ఉష్ణము తగిలినదా. వికసించిన తామరపుష్పమున నిలుచున్నట్లు వుండినదే. అలాంటప్పుడు ఇప్పుడు దేవరవారు దుమికితే మాత్రం అదికాల్చునా? ఇక సముద్రములో మునుగుదునా అని పలికారే. ఆ సముద్రము మిమ్ములను ఏమి

చేయగలదు? ప్రళయ కాలములో సప్తసముద్రములను చతుర్దశ భువనములను దేవరవారి చిరుబొజ్జలో వుంచుకొని రక్షించి చిన్నచిగురులాంటి మర్రి ఆకుపై వటపత్రశాయిగా శయనించితిరే. అటువంటి మీకు సముద్రములో మునుగుట ఒక అతిశయమా? మా భూదేవిని, హిరణ్యాక్షుడు చాపవలె చుట్టి ఉప్పు సముద్రములో దాచుకొనగా, దేవరవారు, మహా అందమైన వరాహమై, మేరు పర్వతము గిట్టలలో గులకరాయివలే ఇముడునట్లు మహావరాహ: స్ఫుట పద్మలోచన అన్నట్లు అవతరించి సముద్రములో మునిగి ఆ రక్కసుని చంపి మమ్ములను మీ అందమైన కోరపల్లులపై ధరించి ఉద్ధరించితిరే. మమ్ములనే ఏమి చేయని సముద్రరాజు, మిమ్ములను మునుగజేయునా మీకేమైన ఇబ్బంది కలిగించునా? కష్టపెట్టునా? అంత, ధైర్యమున్నదా? దేవరవారు చక్రవర్తి తిరుమగనారై అవతరించి రావణ సంహారార్థము, లంకను చేరుటకై విభీషణాళ్వాన్ సలహా ప్రకారం సముద్రశరణాగతి చేసితిరి. 3 రోజులవరకు రాకపోవు సరికి, మీరు కోపమును ఆహ్వానించి చాపమానయ సౌమిత్రే. అని గర్జించి, విల్లంబులనుగైకొని సముద్రరాజుపై ఎక్కుపెట్ట అతను గడగడ వణకుచూ భీతిల్లి దయ వినయ భయంబులతో మీ పాదములందు వ్రాలగా అతనిని రక్షించితిరి. వేదం భీషాస్మాత్ వాతః పవతె, భీషాదగ్నిశ్చేంద్రశ్చ అని ఘోషించుచున్నది. మిమ్ములను తలచియే గడ గడలాడువారు అని వున్నదే ఆ సముద్రములో మునిగిన లేత చిగురువలే తేలివత్తురు కదా, దేవరవారి కనుసైగలకే కార్యం జరిపించువారు మిమ్ములను ఏమిచేయ గలరు? అందుచేతనే గదా, నిప్పులో దూకనా? నీటిలోదుమకనా అని ప్రమాణము చేయుచుంటిరి. ఇక పాముకుండలో చేతిని పెట్టనా అన్నారు. ఇది బాగుబాగు, మహాబాగు. నివాస, శయ్యా, ఆసన, పాదుక, అంశు, వారణాధిభిః అని మీకు ఆదిశేషుడు, చత్రముగా, సింహాసనముగా, పాదుకలుగా, పడకగా, మణులవలే ప్రకాశించు దీపముగా, పట్టు పీతాంబరములుగా, ఒరుగుదిండు (తలగడ)గా ఇన్నిగా మారి, ఆయా సమయములలో దేవరవారికి అవసరమునకు తగినట్లు రూపము ఎత్తి సకలకాల సర్వ అవస్థలందు అనుక్షణము విడువక, మీరు అవతరించినపుడు మీతో కూడా అవతరించి మిమ్ములను ఎడబాయక, వున్నదాసుడు మీకు కీడు తలపెట్టునా? అసలు తలచునా? భాగవతులు తస్కరించరు, అసత్యంలాడరు. ఇతరులను దూషింపరు కదా! అటువంటివారి కొరకు మా చిన్నాన (బాబాయి) (శేరగుళవల్లి తండ్రి కావున) శ్రీ కులశేఖర ప్పెరుమాళ్ క్రూర విషము కలిగిన పామును కుండలో పెట్టి అందులో తమ చేతిని పెట్టి స్వర్ణ ఉంగరమును వెలుపలికి తీసిరే. వారినే ఏమి చేయని సర్పం ఇక మిమ్ములనేమి జేయును. దేవరవారు చెప్పిన వన్ని

హాస్యపు మాటలే తప్ప ప్రమాణములు కావే. ఇక గొడ్డలి (చెట్లను కొట్టుటకు ఉపయోగించే ఆయుదం) ధరింతునంటిరే. కోటి సూర్యప్రకాశం గలిగిన శ్రీ సుదర్శన మూర్తిని సదా కాలం ధరించిన దేవరవారికి అప్రయోజకమైన అల్పమైన అస్థిరమైన ఇనుప గొడ్డలి ధరించుట ఒక గొప్పనా? అతిశయమా? ఇది ప్రమాణమా? దేవరవారు పరశురాముడుగా అవతరించి గొడ్డలి ధరించి 21 పరంపర దుష్టరాజులును ఖండించిన మీకు, గొడ్డలి ధరించుట ఒక శ్రమనా అది ప్రమాణమా? నెయ్యి కుండలో చేతిని పెట్టమాంటావా? అని ప్రశ్నించితిరే. అదేమైనా కష్టమైన పనా మిగతాపైవన్ని మీకు కష్టము కాకున్ననూ, మిగతా వారికి కష్టమే. నెయ్యి కుండలో చేతిని పెట్టుట సాధారణ అల్పులే పెట్టగలరే ఇలాంటి వా ప్రమాణాలకు పలుకవలసింది. దేవర వారు శ్రీ కృష్ణావతారములో రేపల్లెలో 5 లక్షల భవనములలో వెన్నతిన్న తమకు నెయ్యి కుండలో చేతిని పెట్టుదునా అని ప్రశ్నించితిరే? నెయ్యి చేతికి తగిలిన జుగుప్స కలిగించునా? ఇటువంటి, ప్రమాణాలు హాస్యమునకే తప్ప మరేమిటికిపనికిరాదు. ఇకదేవరవారు సత్యము పలుకనక్కరలేదు. దేవరవారు ఏది పలికితే అది సత్యమై కూర్చుంటుంది. మీ లీలలు మేము ఎరుగమా? పంచ పాండవులును భారత యుద్ధంలో జయింప తలచితిరి. మార్గశిర, అమావాస్య నాటికి యుద్ధానికి బయలుదేరితే మీకు జయం కలుగుతుంది అని సహదేవుడు ధుర్యోధనునికి జ్యోతిష్య శాస్త్రప్రకారం లగ్నం దినం పెట్టివ్వగా, భీమార్జునలు శ్రీకృష్ణుణ్ణిని బావా మాగతి ఎట్లా? మేము ఎప్పుడు యుద్ధానికి బయలుదేతేదానికి ముహూర్తం అని ప్రార్థింప మీరు అమావాస్యనాడు బయలుదేరండి అని పలికితిరి. ఇరువురము అమావాస్యనాడే బయలుదేరితే మాకా కౌరవులకా జయం అని వినవ, సరేలే మరల చూస్తాం అని, భీముణ్ణి తనీగా పిలచి రహస్యంగా మెల్లగా బావా నేను పాఞ్చజన్య శజ్కానాథం చేసిన మరుక్షణం యుద్ధమునకు అందరూ బయలుదేరాలి. త్రయోదశికే అందరిని ఆయత్తంగా వుండమను. రథములు గుఱ్ఱములు, సేనలు, మీరు అందురూ ఆయుదములు కవచములు ధరించి సన్నిద్ధులై వుండాలి. నా శజ్కానాథం విన్న మరుక్షణం బయలుదేరాలి. అని సాయించితిరి. (ధనుర్మాస కృష్ణపక్ష చతుర్దశి ఉదయం యమునానదిలో నిలుచుని దేవరవారు తర్పణం సమర్పించుచుంటిరి. ముప్పదిముక్కోటి దేవతలు, అష్టదిక్పాలకులు, నవగ్రహాలు బ్రహ్మ, ఈశ్వరుడు అగు మొదలగు వారు దిగ్భ్రమతో ఈ రోజు ఈ పితృతర్పణం ఎందుకు? మన స్వామి చేయుచున్నారు. వారి వారెవరికి ఈ రోజు తిధిలేదే. అని సజ్కతో తిలకించుచుండిరి. అంతలో సూర్యుడు ఒక ప్రక్కవచ్చెను. చంద్రుడు ఒక

ప్రక్కవచ్చి స్వామి ఈ రోజు తర్పణం చేయుచున్నారే కారణమేమి? అని ప్రార్థింప ఈ రోజు అమావాస్య కదా అని నవ్వుచూ బొంకితిరి. వారు ఆశ్చర్యముతో నోళ్ళు వెళ్ళబెట్టి స్వామి ఈ వాళ చతుర్ధశి అని ధీనంగా విన్నవించుకొనిరి. అందులకు దేవరవారు అమావాస్య ఎపుడు వచ్చును. అని నవ్వుచూ ప్రశ్నించితిరి. అందులకు చంద్రుడు స్వామి! దాసుడు సూర్యుని అమా అను కిరణముతో కలసి వుందును నెలకు ఒక రోజు ఆ రోజు అమావాస్య అందురు. అని పలికెను. దానికి దేవరవారు విరగబడినవ్వుతూ చంద్రునితో ఏమయ్యా నీవు సూర్యునితో కలసి వున్నావు. ఇంకేమి అన్నారు. అందులకు చంద్రుడు స్వామి దేవరవారు పితృతర్పణం చేయుటచే దాసుడు వస్తిని. సూర్యుడు మరొక ప్రక్క వచ్చారు అని విన్నపింప ఎలాగైతే నేమి. ప్రస్తుతము మీరిరువురు కలిసియే వున్నారు కదా అని చిరునవ్వుతో పలికితిరి. అలా చతుర్ధశి తిథిని అమావాస్యగా మార్చితిరి. మీ నడత వలన మీరు పలికినది సత్యం అగును. కాని సత్యం మీరు పలుకనక్కరలేదే. (పాఠకులకు గమనిక – కావుననే తిధులన్ని కొన్ని 55 ఘడియలు, కొన్ని 65 ఘడియలుగా ప్రస్తుతము వచ్చుచున్నవి. అంతకు ముందు. అన్ని తిధులు 60 ఘడియలే సమముగా వుండినది. ఈ రోజు 25.9.2003 గురువారం చతుర్ధశి రోజు కాని ఘడియలు లోపించి వుండుటచే ఈ రోజే మహాలయ అమావాస్య అయినది. అయితే సన్నిధిలలో మాత్రం పెరుమాళ్ళ తిరుమజ్ఞనం పొరప్పాడు అన్ని 26.9.03 శుక్రవారం తిథి మిగులును బట్టి చేయుదురు.) అని పలికి కావున ఇటు వంటి హాస్య ప్రమాణాలు మాకు అక్కరలేదు. అదినమ్మిమోస పోయే ఏమరికత్తెలకు చెప్పి అచటికే ఇప్పుడు కూడా వేంచేయండి అని. తా.చె.ప్ర.

పె.అ.ప్ర 1–4–9–2

తన్నడియార్ తిఱత్తగత్తు, తామరైయాళాగిలుం శిదైక్కురైక్కుమేల్,
ఎన్నడియార్ అదుశెయ్యార్, శెయ్‌దారేల్‌నన్రుశెయ్‌దార్ ఎన్బర్‌పోలుం
మన్నుడయ విభీడణర్కాయ్, మదిళ్ ఇలంగైదిశైనోక్కి మలర్ కణ్వైత్త
ఎన్నుడైయ తిరువరఙ్గర్ కన్రియుం, మత్తొరువర్కు ఆళావరే.

1–నా.తి–11–2. పా.

ఎழிలుడైయ అమ్మనైమీర్, ఎన్అరఙ్గత్తు ఇన్నముదర్,
కుழல్ అழగర్, వాయ్ అழగర్, కణ్అழగర్, కొప్పూழ் –
– ఎழுకమల పూవழగర్, ఎమ్మానార్, ఎన్నుడైయ –
– కழల్‌వళైయై త్తాముం, కழల్‌వళైయే ఆక్కినరే.

1–పె–తి–1–1 పా.

ఇరుళిరియ శుడర్ మణిగళ్, ఇమైక్కుంనెత్తి,
ఇనత్తుత్తి, అణి పణం ఆయిరంగళ్ ఆర్ంద,
అరవరశపెరుం శోది, అనందనెన్నుం,
అణివిళంగుం ఉయర్ వెళ్ళై అణైయై మేవి
తిరువరఙ్గ పెరునగరుళ్, తెన్నీర్ పొన్ని,
తిరుక్కైయాల్ అడివరుడ, పళ్ళికొళ్ళుం,
కరుమణియై క్కోమళత్తై, కణ్డుకొణ్డు,
ఎన్‌కణ్ ఇణైగళ్ ఎన్ఱుకొలో, కళిక్కుంనాళే..

1–తి–చ–వి–21

అరఙ్గనేతరఙ్గనీర్, కలఙ్గవన్ఱు కున్ఱుశూழ்
మరఙ్గళ్తేయ మానిలం కులుఙ్గ, మాశుణం శులాయ్.
నెరుఙ్గనీకడైంద పోదు, నిన్ఱ శూరర్ ఎన్శెయ్‌దార్,
కురఙ్గై ఆళుగందవెన్దై, కూఱు తేఱ వేరిదే..

1–అ.పి–10 పా.

కొణ్డల్ వణ్ణనై, కోవలనాయ్, వెణ్ణై –
– యుణ్డ వాయన్, ఎన్నుళం కవర్ందానై,
అణ్డర్‌కోన్ అణియరఙ్గన్, ఎన్నముదినై –
కణ్డకణ్‌గళ్, మత్తొన్ఱినై, కాణావే.

3–1–6 పా.

ఒన్ఱుమఱిన్దరియేన్, ఓదనీర్ వణ్ణనైనాన్,
ఇన్ఱుమఱప్పనో, ఏழைగాళ్, అన్ఱు –
– కరువరఙ్గుత్తుళ్ కిడన్ఱు, కైతొழுదేన్ కణ్డేన్
తిరువరఙ్గమేయాన్, దిశై.

ఇప్పడి అడియవరాల్ కొణ్డాడప్పడుంనాం వుత్సవార్థమాగ పుఱప్పట్టరుళి తిరువీధిగళెల్లాం వలం వన్దు, దేవతైగళ్ పుష్పవర్షం వర్షిక్క, బ్రాహ్మణర్‌గళ్ ఎల్లారుం స్తోత్రం పణ్ణ, వేదవిణప్పం శెయ్‌వార్‌గళుం, దివ్యప్రబంధంగళ్ ఇనిమైయాన ఇశైయిల్, తాళత్తోడు పాడువార్‌గళాన నంఅరయర్‌స్వామిగళ్ ఎழுందరుళ ఆழ்వార్‌గళై విశేషిత్తు కటాక్షిక్క, స్వామి ఎంబెరుమానారిడం ఎళనీర్

అముదుశెయ్యా మనోరథిత్తు పెరియ పుఱప్పాడోడే వర తంగళిడత్తిల్ వందాల్, తాంగళ్ ఎప్పోదుం పోలే ఆదరియామల్ పడిక్కు, అపరాధం పణ్ణినోం ఎన్ఱుం, వేట్టైయాడి వేర్తు విడాయ్త్తు వరుగిఱ అడైయాళంగళై అన్యదవాగ శొల్లియుం, నిన్ఱీర్. నామానాల్ నీంగళ్ శొల్లుం ఉఱైయూరై కణ్ణాలే కణ్డదిల్లై, కాదాలేకేట్టదుం ఇల్లై. ప్రమాణం. పణ్ణి తరుగిరోం ఎన్ఱు శొన్నోం. అత్తై పరిహాసం పణ్ణినీర్. ఇప్పడినాం ఎత్తనై శొన్నపోదిలుం అత్తనైయుం అన్యదవాగకొణ్డు శత్రుం తిరువుళ్ళత్తిల్ ఇరక్కం వారామల్, కోపత్తాలే తిరుక్కణ్గళ్ శివందు, తిరుముఖ మండలం కరుత్తు ఇప్పడి ఎఴుందరుళి యిరుందాల్. నమక్కెన్న గతి ఇరుక్కిఱదు? అఴగియ మణవాళ ప్పెరుమాళై, శ్రీరంగనాచ్చియార్ సన్నిధివాశలిలే, తళ్ళుప్పట్టు కొణ్డు ఇరుక్కిఱారాం ఎంగిర అవమానం ఉంగళుక్కే ఒఴియ, నమక్కుయిల్లై. ఆనపడియినాలే నాంకొడుత్త పుష్పత్తైయుం వాంగిక్కొణ్డు నమ్మైయుం శీగ్గిరత్తిలే ఉళ్ళే అఴైక్కశొల్లి. పె. అ. ప్ర.

పా॥తా॥ తన దాసులపై పిరాట్టి చాడీలు చెప్పినా నా భక్తులు అలాచేయరు అని సాధించే నంబెరుమాళ్, ఒకవేళ చేసియున్నచో అవి మంచిపనులే అనెదను, అనియూ, స్థిరమైన సంపద గల ప్రాకారయుక్తలంకను, దాన్ని పరిపాలించు విభీషణుని కటాక్షించుటకై వికసిత తామర రేకుల వలే వున్న నేత్రములు గల నా శ్రీ రంగనాథునికి తప్పమీరు మరియొకరికి దాసులగుదురా. వేరేఎవరికి దాసులు కాకూడదు.

పా॥తా॥ అందమైన తల్లులారా! నా శ్రీ రంగపు భోగ్యమైన అమృతమా, సుందరకేశపాశములు గలవారు, అందమైన దొండ పండువంటి అధరములు, అందమైన తామర నేత్రములు కలవారు, అందమైన నాభియందు వుద్భవించిన తామర గల సుందరుడు, నా స్వామి నాయొక్క గలగల శబ్దించు గాజులను, తాము, జారునట్లు చేసిరే.

పా॥తా॥ చీకటి చెదరి పారిపోవునట్లు కాంతిగల మణులు ప్రకాశించు తలయూ, తగినపాద చిహ్నములు కలిగిన వేయి పడగలు నిండుగా గల నాగ రాజు అన తగిన గొప్పతేజస్సుగల అనంతుడను మిక్కిలి అందము గల ఉన్నతుని తెల్లని ఆదిశేషపాన్పుపై అలవోకగా అమరి శయనించివున్న శ్రీరంగ మను గొప్ప నగరమున తేటనీరు ప్రవహించు కావేరి అలలతో చేతులతో పాదములను స్పర్శిం పపడుకొని వున్న నీలమణివంటి సుకుమారుని (పెరియపెరుమాళ్) సేవించి, నా కనులు ఎప్పుడో కదా సంతోషించుట అని కులశేఖరులు ప్రార్థించిరి కదా.

పా॥తా॥ ఓ శ్రీ రఙ్గనాథా తరంగిణీలు గల క్షీర సముద్రము కలత పడునట్లు, కృతయుగమున మందర పర్వతము పైనున్న వృక్షములు పెల్లగిల్ల మహా ఈ భూమియే చలింప, వాసుకి అనే సర్పమును చుట్టి ఒరుసుకొనునట్లు నీవు చిలికి నపుడు నీదగ్గిఱ ఇటు దేవతలు అటు రాక్షసులు ఏమి చేసారు. (బలముగా లాగి చిలక గలిగారా లేదే) వానర సైన్య దాస్యమును ప్రీతిగా స్వీకరించిన ఓ నా స్వామి! విశేషమును స్పష్టముగా నుడువుము. (దేవతల ప్రక్కను తానేనిలిచి, అసురల ప్రక్కన తానే నిలిచి పాలసముద్రమును చిలికెను. అని చరిత్ర)

పా॥తా॥ మేఘవర్ణుడై గొల్లకులమున చేరి వెన్నను ఆరగించిన నోరుగలిగి, నామనస్సును ఆకర్షించిన వాడు అన్ని అండములకు అధిపతియై అతి సుందరమైన శ్రీ రంగనాథుని (పెరియపెరుమాళ్ళని) నా (నంబెరుమాళ్) అమృతభూతుని చూచిన నా దివ్యనేత్రములు వేరే ఏ ఒక్కదానిని చూడవు చూడలేందు. చూడనేచూడదు.

పా॥తా॥ ఓ చపలులారా! సముద్రవర్ణుని శ్రీ రఙ్గనాథుణ్ణి ఆ దిక్కునూ, ఆనాడు తామర పుష్పగర్భమునందు ఉండినపుడే నమస్కరించితిని కనులారచూచి సేవించితిని. ఇక ఇపుడు నేరుగా సేవించి మరతునా? ఒకప్పుడునూ మరిచి ఎరుగును. (శ్రీరంగ క్షేత్రమును పాడిన మొదటిపాశురం ఇది. దివ్యదేశ గుణానుభవములలోనూ మొదట్టి పాశురమిది. నాలాయిర ద్వివ్యప్రబంధములలో మొదటగా పాడిన ఆళ్వారు పొయగై ఆళ్వార్, దివ్యప్రబందములలో మొదటగా పాడిన పాశురం; శ్రీరంగానికి ఈ పాశురం అన్ని విధములుగా గొప్ప తనం శ్రేష్టం కలిగినది.)

ఇన్ని రకములుగా ఆళ్వారుల చేత కొనియాడబడు మేము పంగుని బ్రహ్మోత్సవంనకై తిరువీధిలలో ప్రధక్షిణంగా వేంచేసి దేవతలు పుష్పవర్షము కురిపింప బ్రాహ్మణులు అందరూ స్తుతింప, వేదం విన్నప్పము చేయువారు, ద్రావిడ వేదమైన దివ్యప్రబందం ఇంపైన లయబద్ధ దేవరాగముతో సరియైన తాళములతో అరయర్ స్వాములు దేవగానం ఆర్తితో చేయ, పదిమది ఆళ్వార్లను, కటాక్షించి స్వామి ఎంబెరు మానారుల అతిధి సత్కారముగా కొబ్బరిబోండాలను ఆరగించదలచి ఇలామనోరధించుచూ పెద్ద మేళతాళములతో మీవద్దకు రాగా, తాము ఎప్పటివలే ఆధరించక, అపరాధములు చేసితిరి అని, వేటాడి అలసి సొలసి మిగుల శ్రమపడి అనేక గాయములతో మీ చెంతకురాగా, మీరేమో వేరవిధంగా తలచి నిందించుచుంటిరి. మేము, మీరు చెప్పినట్లు ఉఱైయూరును

కంటితో చూడనేలేదు. కనీసం ఆ శబ్దముపేరు ఇంతవరకు వినను కూడాలేదు. అందుచే ధైర్యంగా ప్రమాణములు చేయుదమంటిమి. దానిని పరిహాసంగా పరిగణించి త్రోసి పుచ్చితిరి. ఇలా ఏది చెప్పినా దానిని అన్యథా తలచి మీ మనస్సులో కనికరం లేక, మీకు ఆగ్రహం కలిగి మీ కలువ నేత్రములు ఎర్రబడినవి. మీ చంద్ర బింబంలాటి ముఖము నల్లగావాడి పోయినది. ఇలా మీరుంటే మాకు వేరేదారి, గతి, ఏముంది. (అழగియ మణవాళ పెరుమాళ్ళ (నంబెరుమాళ్)ను శ్రీ రంగనాయకి, తమ సన్నిధి నుండి త్రోసి పుచ్చిరి. అని మనవూరి వారందరూ మిమ్ములను దోషిగా తలతురు. ఆ అపవాదు మీకేగాని మాకేమి కాదు. ఆ అపవాదు మీకు రాకుండా వుండాలంటే మేము పంపిన పూలచెండును శిరస్సున తురిమి అలంకరించి, మమ్ములను యథా ప్రకారం సాధరంగా ఆహ్వానించి లోనికి తీసుకు వెళ్ళండి. ఇలా చేస్తే మీకేలాభం. పె.చె.ప్ర.)

నా.అ.ప్ర. 4-6-2-2

పోగునమ్బి ఉన్‌తామరై కణ్ఇణైయుం శెవ్వాయుం, ముఱువలుం
ఆకులజ్గళ్ శెయ్య, అழితక్కే నోత్తేమేయాం.
తోకై మామయిలార్‌గళ్‌నిన్ అరుళ్‌శూడువార్, శెవిఒక్కైవెత్తెழ
ఆగళ్ పోగవిట్టు, కుழల్ ఊదు పోయ్ ఇరున్దే.

4-6-2-3

పోయ్ఇరుందు నిన్ పుళ్ళువం అఱియాదవర్కు, ఉరైనంబి, నిన్‌శెయ్య–
– వాయ్ ఇరుకనియుం కణ్గళుం, విపరీతం ఇన్నాళ్,
వేయ్ ఇరు తడం తోళినార్, ఇత్తిరువరుళ్, పెరువార్ యవర్‌గొల్,
మాయిరుం కడలై కడైంద, పెరుమానాలే.

1-పె.తి.-6-4

తాయ్ములై పాలిల్ అముదిరుక్క, తవழందు తళర్‌నడైయిట్టు చ్చెన్ఱు,
పేయ్ ములై వాయ్ వైత్తు నఞ్జైయుణ్డు, పిత్తన్ ఎన్ఱే పిఱర్ ఏశనిన్ఱాయ్,
ఆయ్మిగుకాదలోడుయాన్ ఇరుప్ప, యాన్ విడవంద ఎన్‌తూదియోడే,
నీమిగు భోగత్తై నన్ఱు ఉగందాయ్, అదువుం, ఉన్‌కోరమ్బుక్కు ఏఱ్కుమన్ఱే

1-పె.తి-6-7

పై అరవు ఇన్ పళ్ళియినాయ్, పణ్డెయోం అల్లోంనాం, నీ ఉగక్కుం.
మై అరి ఒణ్ కణ్ణినారుమల్లోం, వైగిఎన్‌శేరి వరవొழినీ,

శెయ్య ఉడైయుం తిరుముగముం, శెంకనివాయుం కుழలుం కణ్డు,
పాయ్ ఒరునాళ్ పట్టదే అమైయుం, పుళ్ళువం పేశాదేపోగునమ్బి ॥

తాం ఇప్పడి వరుషత్తుక్కు ఒరుతరం వழిమాఱాట్టమాగ ఎழுందరుళి ఇరుందు ఉమక్కు సరిప్పోనపడి నడందు పోట్టు పిన్నుం ఇంగుదానే వందు, నామానాల్ ఒన్ఱు అఱి యోం ఎన్ఱుం ప్రమాణం పణ్ణితరుగిరోం ఎన్ఱుం పరిహాసజ్గళ్ పణ్ణి ఇప్పడి పట్టిరుక్కిఱ ఆగత్యంగళ్ ఎల్లాం పణ్ణి కొణ్డువరుగిరీర్. నామానాల్ ఇదుగళై ఎల్లాం పొరుక్కిఅదిల్లై. నం పెరియోర్గళ్ ఎవరేలుం, దేవరీర్ శొన్న దెల్లాం మెయ్ ఎన్ఱు నిరూపిప్పరే యాగిల్. పిఱగు యోచిప్పోం – నా.అ.ప్ర.

పా॥తా॥ ఓనమ్బీ! మీతామరవంటి నేత్రములు దొండపండువిరిచినట్లు ఎర్రని నోటి చిరునవ్వును. మేము రుచి చూచి అనుభవించలేక వ్యాకులత చెంది చచ్చుటకే నోచితిమి. అందమైన శ్లాఘ్యమైన నెమిలితోక పించములవలే పొడవుగా కేశపాశములు గల నవయవ్వనయువతులు నీ కృపను పొందుదురు. నీవు వేణువును వూదుచూ రేపల్లె నుండి బృందావనమునకు వెళ్ళునపుడు ఆ మురళీ నాథం గానము విని ఆవులు పరువులెత్తి నీ ముందుకు వచ్చును. స్త్రీలందరూ పరుగిడివత్తురు.

పా॥తా॥ ఓ పూర్ణుడా! నీ ఎర్రని అధరములు గలనోరు లేత ఎర్రతామర రంగైన కన్నులు, వెదురు బొంగులవలే దృఢమైన భుజాలు కలిగి, అగాధమైన పాల సముద్రమును చిలికిన అధికుడా! నీ విపరీతమైన కపటపుమాటలు నిన్ను గురించి తెలియని వారికి పోయి చెప్పుము.

పా॥తా॥ ఓకృష్ణా! యశోద తల్లి చెంత అమృతం వంటిపాలుండగా, తప్పటడుగులుచే పాకుచూ వెళ్ళి పూతన స్తనములందు నోరుంచి విషం పాలు త్రాగి పిచ్చివాడని అందరు నిన్ను తిట్టి గేలిచేయుచుండిరి. కదా. ఓ స్వామి మిక్కిలిప్రేమతో నీరాకకై ఎదురు చూచుచూ, ఆలస్యం తాళజాలక ఓ దాసిదాన్ని దూతగా నీవద్దకు పంపగా ఆమెను మిక్కిలి సంతోషముతో భోగము ననుభవించితివి. ఇది నీ కొంటె చెడ్డపనులకు తగినదే.

పా॥తా॥ ఓ నమ్బీ! విశాల పడగగల ఆదిశేషుని ఇంపైన పడకపై పరుంటివి. అందమైన పీతాంబరము లావణ్యా తిరుముఖమును, అందమైన దొండపండు వంటి అధరములు, నల్లటి పొడువైన శిరోజాలము కల మిమ్ములను చూచి ఆశించి ముందు వచ్చి మిమ్ములను అనుభవించాము. ఇపుడు మేము వెనుకటి వారము కాము. నీవు ప్రీతి చేయుటకు నల్లని తుమ్మెదల కాంతిగల కనులము

గలవారము కాము. ఆలస్యముగా మా ఇంటికి వచ్చి బొంకి వంచన చేసినది చాలు. ఇక వంచన చేయక వారిండ్లకే పొమ్ము

దేవరవారు సం॥నకు ఒక పర్యాయం దారి తప్పి వేంచేయుటయూ మీ మనస్సుకు తోచినట్లు అనుభవించి, మరల ఇటవచ్చి మాకేమి తెలియదని బొంకి, మీకు కావలసిన ప్రమాణాలు చేస్తామని పరిహాసం చేసితిరి ఇటువంటి ఆఘాత్యపు పనులు చేసి వచ్చుచున్నారు. మేము ఇవన్ని సహించలేము. మన పెద్దలు ఎవరైనా వచ్చి మీరు చెప్పిన వన్ని సత్యములు, అని నిరూపించినచో మరల ఈ విషయముగా ఆలోచింతుము. తా.చె.ప్ర.

నమ్మాళ్వార్: అమ్మా! నంబెరుమాళై పత్తి తెరియాదా. అవన్ సాదరణమానవనా: అవర్ పొయ్యేశొల్ల మాట్టారే.

ద్యౌఃపతేత్ పృథ్వీశీర్యేత్, హిమవాన్ సకిలీ భవేత్
శుష్యేత్ తోయనిధి కృష్ణే, నమేమోఘం వఛోభవేత్..

అదనాలే అవర్ సాదిత్తరుళువదెల్లాం ఉణ్మైయే. నం తిరుమంగైమన్నన్ తిరుడియదు ఉణ్మైయే. అమ్మా! కరువూల నాచ్చియారుం, శేరగుళవల్లియుం, తులుక్కనాచ్చియారుం, నం ఆండాళుం, ఉఱైయూరు కమలవల్లియుం, తిరుక్కొట్టారత్తిల్ ఎழுందరుళి ఇరుక్కుం శ్రీరంగశెల్వియుం యావరుం ఉమ్ముడయ అంశంగళ్ తానే. ఎత్తనై పేర్ దేవిమార్గళుం ఇరుందాలుం, తాన్ అస్కలిత బ్రహ్మచారి ఎన్డుం, సత్యసందన్ ఎన్డుం, అఱంనழுవాదవనెన్డుం ఉషయిన్ తిరువయిత్తిల్ ఇరుందు కీழేవిழுంద పిండత్తై తొట్టు సత్తియం శెయ్దానల్లవా. ధర్మనెఱిక్కి కట్టుపట్టుదానే పిండం శిశువాయ్ మాఱియదు. నం అరంగన్ నంపెరుమాళ్ అవన్ తానే, ఇత్తనైయుం తాంగళ్ అరిందదు దానే. అవరై అழைశెయ్యాదీర్గళ్. లోకరక్షణం పణ్ణవేణ్డు మల్లవా. అవరుం తాంగళుం శేర్ందాల్ అల్లవా. ఎంగళుడైయ విణ్ణప్పంగళై నిఱైవేత్తి ఉలగుయ్య శెయ్యలాం.

నమ్మాళ్వారులు చెప్పిన ప్రకారం:- అమ్మా నంపెరుమాళ్ళను గురించి మీకు తెలియదా? వారు సాదారణమానవుడా, దైవమా? సాక్షాత్ శ్రీ మన్నారాయణుడుకదా భారతంలో రాయభారం వెళ్ళుచూ శ్రీ కృష్ణుడు ద్రౌపదిని చూచి హే కృష్ణే అని సంభోదించి, (ఆకాసము) మిన్ను విరిగి నేలపై పడిననూ ఒకవేళ భూమి చీలిపోయిననూ, సముద్రములో నీరు ఇంకిపోయిననూ, హిమవత్పర్వతము కరిగినీరుగా మారినను. (ఈ నాలుగు ఎప్పుడూ జరుగదు) సరే, నామాట అనగా నేను ఒకరికి నిన్ను కాపాడుతాను అంటే ఎన్ని కష్టములు అడ్డంకులు

కలిగిననూ తప్పక కాపాడుతాను వదలిపెట్టను అన్నారు కదా. వాడేవీడు కదా. అందుచే నంబెరుమాళ్ సాయించినది అంతానిజమే. పెరుమాళ్ వేటకు వెళ్ళినపుడు తిరుమంగై ఆళ్వార్లు తస్కరించినది నిజమే. అమ్మా! బొక్కస తాయార్లు శేరగుళవల్లితాయార్లు, తురుష్కనాచ్చి మారులు, మనగోదాదేవి; ఉత్తైయూర్ కమల వల్లి తాయార్లు, శ్రీ ధాన్యగారమున వున్న శ్రీ రంగశెల్వి, అందరూ నీ యొక్క అంశములేకదా. శ్రీరంగానాథునికి ఎంతమందిదేవిమార్లు వున్నా, అతను అస్కలిత బ్రహ్మచారి అనియూ, సత్యసందుడనియూ, ధర్మమార్గం తప్పని వాడని, ఉషగర్భము నుండి పిండము బయటపడినపుడు ఆ పిండమును స్పృశించి సత్యం చేసెను కదా. ఆధర్మవాక్యములు సత్యము కావును కనుక పిండము శిశువయ్యెను కదా. ఆ శ్రీ కృష్ణుడే కదా మన రంగనాథుడు. ఇన్నియూ మీకు తెలిసినదే కదా. వారిని ఏడిపించకమ్మా లోక రక్షణ చెయ్యావలదా. మీరిరువురు చేరి వుంటేనేకదా మా విన్నపములు నెఱవేఱును. ప్రపంచము ఉజ్జీవింపబడును. ఆ.చె.ప్ర.

నా.అ.ప్ర.

నామానాల్ పొరుక్కిఅదిల్లై. నమ్ముడైయ అయ్యా శ్రీ నమ్మాళ్వారు ఎళుందరుళి మంగళమాగ సాదిత్తరుళియ అముదమొళియాలే, నాంపొరుత్తోం, నంబెరుమాళై శడక్కైన వుళ్ళే ఎళుందరుళ పణ్ణుమ్బడి శొల్లి. తా:అ.ప్ర.

తా.చె.ప్ర:– మేమైతే ఇదంతా మన్నించము. కాని మన పెద్దవారై తండ్రి సమానులైన నమ్మాళ్వారులు వచ్చి మంగళకరముగా సాయించిన అమృత వాక్కులకై, నంబెరుమాళ్ళని మన్నించితిమి. పెరుమాళ్ళని శీఘ్రముగా లోనికి వేంచేయ వలసినదిగా ప్రార్థించుచున్నాము. తా.చె.ప్ర.

ఇంతవరకు ప్రణయకలహం వాదోపవాదములు శ్రీ రంగంలో జరుగునది మూలం ద్రవిడమును తెనుగు లిపిలోను, దాని అనువాదము సులభ శైలిగా అతి సుందరమైన ఇంపైన మన మాతృభాష అయిన తెలుగులో అందరికి అర్థమగులాగున శ్రియఃపతి వ్రాయించుకొనిరి. ఇక ఆ రోజు జరుగుమిగతా కార్యక్రమమును క్లుప్తముగా విన్నవింతుము. తాయార్లు లోనికి రమ్మని పలుకగనే నంబెరుమాళ్ మణియగార్ స్వామిని పిలిచి శేషమాల, కస్తూరి, చందనం, నగలు, దివిటీ, దాసనంబిని అందరిని ముందుగా పంపి నంబెరుమాళ్ళునూ లోనికి వేంచేసిరి. తదుపరి అరయర్స్వాములు తాయార్ల మూలవరుల వద్దకు వెళ్ళి పల్లాణ్డు మంగళా శాసనము, చేసి శేషమాలె, చందనం, తీర్థం శఠారి పొంది. తిరిగి

వేంచేయుదురు. పండారిలకు అదేవిధముగా ఇత్తురు. తరువాత నంబెరుమాళ్ శ్రీ రంగనాంచిమారు (పుత్సవరులు) పంగుని ఉత్తరసేర్తి మండపంనకు వేం చేయుదురు. మొదలు ఏ కాంతం తళిగె అంశ, మరల రెండవ ఏకాంతం జరుగును. వేలకొలది భక్తులు. 11.00 to 9.00 సేర్తిని సేవించుచుందురు. రాత్రి 9.30 గం॥ శెల్వర్ కొల్లడంనకు వేంచేయుదురు. తీర్థవారి జరుగును. 10.30 గం॥ గద్యత్రయ గోష్టి జరుగును. రాత్రి 11.45 p.m to 3.30 a.m. (మరునాడు ఉ॥ పూ॥) 18 పర్యాయములు తిరుమంజనములు జరుగును. 4.00 ఉ.పూ॥ 4.30 గం॥ తీర్థగోష్టి. ఉ॥పూ॥ 5.45 గం॥ గోరథమునకు వేంచేయుదురు.

పలశృతి: ఈ ప్రణయ కలహంను వ్రాసిన పూర్వాచార్యులు, అభినయనం చేసిన అరయర్లు, ఇవినేరుగా (చూచిన) సేవించిన సన్నిధి అర్చక. పరిచారకలు, స్వాములు, పండారీలు పైగా వన్ని తాళపత్రములలో వున్న దానిని ముద్రణకు ఒసగిన నాథముని అరయరుస్వామికి, దీనిని మొదటగా ద్రవిడ భాషలో ముద్రించిన శ్రీ వైష్ణవ శ్రీ గ్రంథాలయ కార్యకర్తలకు, దీనిని తెలుగులో అనువాదించి ఆంధ్రుల కందరికి దీని గొప్పతనము శ్రేష్ఠత తెలిపించవలెనని మంచి ఉద్దేశం కలిగిన శ్రీ రామానుజ సిద్దాంత ప్రచార సభ కార్యకర్త లందరికి దీనిని దాసునిచే వ్రాయించిన (మా గోవర్ధనగిరి ధారికి,)ందులకు, ఈ గ్రంథం చదివిన వారికి, విన్నవారికి ఇలాటి గ్రంథం ఒకటి వున్నది అని తెలుసుకున్న వారికి ఇహలోక సంసారములో స్వల్పకలతలు ఏర్పడిననూ వెంటనే రూపుమాశి శ్రీ రంగనాథుడు శ్రీ రంగనాచ్చియారులవలే ఎల్లప్పుడు చేరియే యుందురు. సుఖ సంతోషములతో, భోగభాగ్యములు కలగి సదాభగవత్ భాగవత ఆచార్య కైంకర్య పరులై, దివ్య దేశవాశము గలవారై, అన్ని పుత్సవాదులు, కాలక్షేపాదులు, దివ్యప్రబంధపారాయణులై, వ్యాఖ్యాన, చదువరులై సన్నిధిల జీర్ణోద్ధారకులై, భాగవత తధీయారాధన పరులై మహోన్నతముగా కీర్తి ప్రతిష్ఠలు కలిగి ఆనందపరులై జగజ్జోతిలుగా ప్రకాశించుచుందురు. శ్రీ, శ్రియఃపతులకు మంగళం, ఆళ్వారులు ఆచార్యులకు, దివ్యదేశములకు దివ్యప్రబంధములకు అనన్య ప్రయోజనులైన ప్రపన్నులకు అందరికి మంగళము. స్వామి ఎంబెరుమానారులు కృపాకటాక్షమునకు తప్పక పాత్రులగుదురు.

శుభమస్తు

శ్రీ మతే శఠకోపాయ నమః

# నాలాయిర దివ్యప్రబంధం చతుర్వేద సామ్యం

నాలాయిర దివ్యప్రబంధం శ్రేష్ఠం అంటారుకదా. దీనికెందుకు ఇంత గొప్ప ప్రాముఖ్యం. ఏదేశంలో (State) వెళ్ళినా, ఏ పాశ్చాత్యదేశం (Country) వెళ్ళినా, చిన్నపల్లెమొదలుకొని పెద్ద పెద్ద పట్టణములలో కూడా తెన్నాచార్య సాంప్రదాయమున వున్న పెరుమాళ్ళ సన్నిధిలందు ప్రతిరోజు తిరుప్పావై సేవ శాత్తుమర, తిరువీధి వుత్సవములలో పెరుమాళ్ళకు ముందుగా దివ్యప్రబంధగోష్ఠి అని అధ్యాపకస్వాములు వేంచేస్తారు. ఇది ద్రవిడంకదా? దీనిని మన ఆంధ్రలో, కర్నాటకలో ఎందుకు సేవించాలి? అలాగే అన్ని స్టేటు (బొంబాయి, డిల్లీ, కలకత్తా) లలోనూ ఇంతేకాక పాశ్చాత్య దేశాలయిన అమెరికా, ఆఫ్రికా, ఐరోఫా, ఇంగ్లాండు వంటి నవీన నాగరికతకు చెందిన దేశాలలో కూడా మన వైష్ణవుల సన్నిధిలలో దివ్యప్రబంధము పారాయణం జరుగుచున్నది. మనవారు, అండమానులోను, నేపాలు, అమెరికాలోనూ ఈ పారాయణవైభవాన్ని నేరుగా సేవించి అనుభవించివున్నారు. ఇంత విశేషంగా దీనిని ఆధరించుటకు కారణమేమి? అని చాలమందికి సందేహము కలిగివున్నది. ఇందులకు సమాధానమే వేదసామ్యం, అని వివరించుచున్నాము.

నమ్మాళ్వారు (అవయవి) సాయించిన 4 ప్రబంధములు 4 వేదములే, 1. ఋగ్వేదం – తిరువిరుత్తం; 2. యజుర్వేదం – తిరువాశిరియం; 3. అధర్వణ వేదం – పెరియతిరువందాది; సామవేదం. – తిరువాయ్మొ*ళ్ళి* 4 వేదముల సారమే. ఈ 4 ప్రబంధములు.

తిరుమంగైఆళ్వారు (అవయవము కుడిపాదం) సాయించిన 6 ప్రబంధములూ 6 అంగములు. 1. శీక్ష; 2. వ్యాకరణం; 3. చందస్సు; 4. నిరుక్తం; 5. జోత్యిషం; 6. కల్పం. దీనినే 6 ప్రబంధములుగా సాయించిరి. 1. పెరియతిరుమొ*ళ్ళి* 2. తిరుక్కురుందాణ్డకం 3. తిరువెళ్ళుకూత్తిరుక్కై 4. శిరియ తిరుమడల్ 5. పెరియతిరుమడల్ 6. తిరునెడుందాణ్డకం.

ఇకమిగతా 8 మంది ఆళ్వార్లనూ 8 ఉపాంగములుగా సాయింతురు. వారు సాయించిన ప్రబంధములు మొత్తం 11.

ఉపాంగములకు సామ్యం. 1. పొయ్గై ఆళ్వారు 2. పూదత్తాళ్వారు 3. పేయాళ్వారు 4. తిరుమ*ళ్ళి*శై ప్పిరాన్; 5. కులశేఖర ప్పెరుమాళ్. 6. పెరియాళ్వారు

7. తొండరడిప్పొడి ఆళ్వారు; 8. తిరుప్పాణి ఆళ్వారు (మన సాంప్రదాయములో శ్రీ వైష్ణవ స్వాములకు, ఆచార్య పురుషులకు పెద్దలకు శ్రీ ముఖము (ఉత్తరము Letters)లు వ్రాసేటప్పుడు చతుర్వేద పారాయణులై, చతుర్దశ విధ్యాపారంగతులై, ఇంకా ఉభయవేదాంత ప్రవర్తకులై అని ప్రారంభించుదుము.)

ఏతావాతా. ఈ దివ్యప్రబంధములు వేదసామ్యం అని మొదట నిర్ణయించిరి మనపూర్వులు.

ఇక మన శ్రీగోదాదేవి (ఆండాళ్) సాయించిన తిరుప్పావై, నాచ్చియార్ తిరుమొழி, మధుర కవి సాయించిన కణ్ణినుణ్ శిరుత్తాంబు, ఈ 3 ప్రబంధము లలోను ఆచార్యులే, శ్రియఃపతి కంటే గొప్ప అని సాయించివున్నారు. అందుచే ఇవి పైవాటిలో కలపక ప్రత్యేకముగా వ్రాసితిమి.

వేదసామ్యం అనుటకు ఇంకొక ఆధారము.

(వేదమునకు అధ్యయన కాలం, అనధ్యయన కాలం అని వున్నవి. అలాగే దివ్యప్రబంధమునకు అధ్యయన కాలం, తై హస్తనుండి కార్తికై కృత్తిక/ రోహిణివరకు. అనధ్యయన కాలం కార్తికై పౌర్ణమి నుండి తై హస్త వరకు అని స్వామి ఎంబెరుమానారులు నియమించిరి.)

నంబెరుమాళ్ రాపత్తు వుత్సవమున విరజప్రాకారంలో విరజ మండపంలో వేదవిణ్ణప్పము విన్న వెంటనే వైకుణ్ఠ ద్వారం ప్రవేశించి తిరుమామణి మంటపమున దివ్యప్రబంధము అరయర్ గానం విందురు.

వేదాంతము, ఉపనిషత్తులు ఇవి వేదములకంటే గొప్పది. కావున, వేదాన్త సారమైన ఉపనిషత్తుల స్థానమున శ్రీరామానుజ నూత్తందాదిని శ్రీ కూరత్తాళ్వానులు చేర్చిరి. దీనితో నాలాయిరం పూర్తి అగును. ఇపుడు గమనించండి. వేదములు, అంగములు, ఉపాంగములు, వేదాన్త ఉపనిషత్తులు అని వున్నవి కదా దీనికి

| | |
|---|---|
| నమ్మాళ్వారు ప్రబంధములు | 4 వేదములు. |
| తిరుమంగై ఆళ్వారులు ప్రబంధములు | 6 అంగములు |
| మిగతా 8 మంది ఆళ్వారులు ప్రబంధములు | 11 ఉపాంగములు |
| శ్రీ ఆణ్డాళ్, మధురకవి ప్రబంధములు | 3 వేదాంతములు |
| తిరువరంగత్తముదనారు ప్రబంధము | ఉపనిషత్తు |

గాయత్రి మన్త్రము శ్రీరామానుజ నూత్తందాది ఈ క్రమముగా ఇది వేదసామ్యం.

శ్రీమతే రామానుజాయ నమః

# నాలాయిర దివ్యప్రబంధం చతుర్ వేదముల కంటే శ్రేష్ఠమైనది

నాలాయిర దివ్యప్రబంధము అన్ని వేదములతో సామ్యమైనది. అనిముందు వ్యాసములో మీరు చదివివున్నారు. అన్నివేదముల కంటే దివ్యప్రబంధము. గొప్పది శ్రేష్ఠమైనది, విశేషమైనది. విలక్షణమైనది విశిష్ఠమైనది. దీని ఘనత అని మనపూర్వాచార్యుల నిర్వహణమును విన్నవించుచున్నాము.

1. నాలుగు వేదముల కంటే ఎలాగొప్పదంటే, వేదమునేర్చుకోవాలి పఠించాలి, పారాయణం చెయ్యాలి. ఘనపాఠి అనిపేరు పొందాలంటే మొదటగా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, జాతులలో పుట్టాలి. పుట్టేచాలునా అంటే అదిచాలదు. మగవాడుగా పుట్టాలి. అదిచాలునా అంటే అంతమాత్రం చాలదు. సంస్కృతం, వ్యాకరణం, వ్యుత్పత్తులు, సమాసాలు అన్ని నేర్చుకోవాలి. అదీచాలదు. ఉపనయనం చేసుకోవాలి. అదీచాలదు. వేదం నేర్చుకోవాలి అనే ఆసక్తి కావాలి. అదీ చాలదు. ఉదయాత్పూర్వం పూట లేయాలి. మంచి వేదవిత్పన్నులై శ్రీవైష్ణవస్వాముల వద్ద గురు శుశ్రూష చేసి 10 సం॥లు అయినా బ్రహ్మచర్య వ్రతం చేసి వేరేవ్యాపకాలు లేకుండా వేదం అధ్యయనం చేసి నేర్చుకోవాలి. ఇన్నీ చేసినా అధ్యేత అనే పేరుమాత్రం లభిస్తుంది. కాని దివ్యప్రబంధము నేర్చుకునేదానికి ఇంత శ్రమ అక్కర లేదు. ఏ మనిషిగా పుట్టినా ఏజాతిగా వున్న పరవాలేదు. 3వ క్లాసు చదువుకొని తెలుగుకాని, ఏ భాషకాని నేర్చుకుంటే చాలు శ్రద్ధభక్తి, ప్రీతివుంటేచాలు, దివ్యప్రబంధము చాల సులభముగా నేర్చుకొని సేవించవచ్చును. అధ్యాపకులు అనేపేరు పొందవచ్చును. ఇదియే దీని గొప్పతనం.

2. ఇక ఏ ఒక్కరూ నాలుగు వేదములు పూర్తిగా నేర్చుకోలేరు. చదువలేరు. ఏదైనా ఒక వేదములో కొంతభాగమే అధ్యయనం చేయగలుగుతారు. వారికి ఆశాఖపేరువస్తుంది.

(ఋగ్వేద అధికారి; యజుశ్శాఖాధ్యాయి; అధర్వణశాఖావారు; సామగానులు; అందురు. ఇంకా జైమినీశాఖ, కృష్ణయుజుర్వేదంతెగవారు; శుక్లయజుర్వేదశాఖవారు, అని వివిద పేర్లు వుండును.)

ఒకవేళ 4 వేదములలో ఎక్కువ భాగాలు బాగుగా అధ్యయనము చేసినా

వారికి అధ్యేత (Student) అందురు. విద్యార్థి అని అర్థం. కాని ఏనాటికి ఉపాధ్యాయుడు (Teacher) అనే పేరు గౌరవంరాదు. దివ్యప్రబంధము 4 వేలుమాత్రం. ఇది మొత్తం నేర్చినవారు అన్నివూళ్ళలో కలిపి లక్షల కొలదివుందురు అందులో చూడకుండా కంఠస్థముగా చెప్పగలిగిన వారు ఒకవెయ్యిమంది వుండవచ్చేమో. ఇక కొన్నిమందికి తిరుప్పల్లాండు తిరుప్పావైమాత్రం వచ్చి వుండవచ్చును. ఇక కొంతమందికి అది కూడా చూసిగాని చదువలేరు. అయినా ప్రబంధము చదువువారికి అధ్యాపకులు (Teacher) అని పేరువచ్చును. అదే ఇద్దరు వున్నా అధ్యాపక గోష్ఠి అందురు. ఈ పేరు మీరు వినేవుంటారు. 4 వేదములు 16 ఏళ్ళు రాత్రిం బవళ్ళు, కష్టపడి చదివినా, అధ్యేత అని వస్తుందే తప్ప అధ్యాపకులు (lecturer) అనిరాదు. దివ్యప్రబంధములో తిరుప్పావై మాత్రం, చదివినా అధ్యాపకులు అనిపేరు వస్తుంది. కాబట్టి వేదంకంటే దివ్యప్రబంధం విశేషం అని నిర్ధారణ అయినది.

3. అన్ని వేదములలోనూ శ్రీ మహావిష్ణువును ఈ మాంసపుకనులతో చూడను వీలుకాదు అని ఘోషిస్తున్నది. ఇంకా వాని గుణములు ఆనందమును, చూచుటకో ఇంత అని ఉపమానముతో వర్ణించను వీలుకాదు అనియూ స్పష్టముగా పలికినది. మరి ఆళ్వారుల ప్రబంధములలో తిరుక్కణ్డేన్ అనియూ పొన్మేనికణ్డేన్ అని సాయించిరి. అనగా శ్రీ మహాలక్ష్మిని సేవించితిని. బంగారు తిరుమేని గల శ్రీ మన్నారాయణుని సేవించితిని. అంతేనా భాస్కరకోటితుల్యమైన మహాజ్వాలా చక్రరాజాన్ని శెరుక్కిళరుం పొన్నాళికణ్డేన్ అని, శుద్ధ సత్వజ్ఞాన ప్రతీకమైన శ్వేత పాఞ్చజన్య దక్షిణావర్తశఙ్కమును పురిశఙ్గం కైక్కణ్డేన్ (చూచితిని) అని సాయించిరి. (ఉందిమేల్ తోన్ఱియుం కాణ్గిలాన్ అయన్) విష్ణు నాభిలో జన్మించిన చతుర్ముఖ బ్రహ్మ ఇంతవరకు ఆశ్రియఃపతిని చూడలేదు. అని ఆళ్వారు పాడిరి. చతుర్వేద పారాయణుడు బ్రహ్మ అతనే ఇంకా చూడలేదంటే, మేము చూచాము అనే ఆళ్వార్లు గొప్పకదా. అందుచే వారు సాయించిన దివ్యప్రబంధములు గొప్ప అనుటలో అతిశయోక్తి లేదు. ఆ ప్రబంధములు రాగయుక్తముగా పాడేవారిని అధ్యాపకగోష్ఠిని సేవించాలి. ప్రబంధము శ్రద్ధగా వినాలి అని తిరువీధి వుత్సవములలో శ్రియఃపతి పరువులెత్తుచూ, ముందుకు వత్తురు. వేదములు ఇంకా ఆవిష్ణువును చూడలేదు. అని ఘోషించుట వలన ఇప్పటికీ అన్ని దివ్యదేశములలోనూ పొరప్పాడులో

వెనుకగా స్వాములు వేంచేయుదురు. అందుచే నాలాయిర దివ్యప్రబంధమే శ్రేష్ఠం.

4. సంస్కృతాన్ని మొరట్టు సంస్కృతం అనికూడా అందురు. ద్రవిడ ఆళ్వారులప్రబంధాలకు ఈరచ్చొల్ అనిపేరు కలదు. అనగా లేత పదములు అని అర్థం. అన్ని పదములు పలుకుటలో ఎంతో కష్టపడకుండా సులభంగా పలుకవచ్చు. కావుననే *నోఱ్ఱుచ్చువర్గమ్* అను దానిని సాధారణ ద్రవిడ బాష చదివినవారు నోట్రుచ్చువర్గం అని అణచి పలుకుదురు. స్వామి ఎంబెరుమానారు. ఇది ఈరచ్చొల్ అనగా వీనులు, విందుగా, శ్రావ్యముగా, ఇంపుగా (Smooth) పలుకవలెనని నోత్తుశువర్గం, అని పలకాలి. అదే విధంగా శెఱ్ఱార్ శెట్రార్ అని పలుకక శెత్తార్ అని పలకాలి. అనియూ అలాగే అన్రుఇవ్వులగం అళందాయ్ అడిపోట్రి అని కర్ణకఠోరముగా పఠించక, అన్ను ఇవ్వులగం అళందాయ్ అడిపోత్తి అని, మృదువుగా సుస్వరముగా, కోకిల కంఠధ్వని వలే, సేవించాలి. పాడాలి అని నియమించిరి. (వేదమును అలాకాదు. అందరూ ఒకే స్వరంలో సేవించాలి. వేదముల ఉచ్ఛరింపులలో ఒక స్వరం తగ్గినా, హెచ్చిన ఘోరపాతకుడగును అని వున్నది) (కాని దివ్యప్రబంధములలో ఎంగనేశొల్లిలుం ఇన్బం పయక్కుమే, అని నమ్మాళ్వార్. తిరువాయ్మొళి 7-9-11. పా. కడపటి పంక్తిలో సాయించి వున్నారు. దీని భావన ఏమంటే ద్రవిడము రాలేదని కష్టపడవద్దు బాధపడవలదు పల్లాణ్డుకు పలాండు అని పలికిన ఆశ్రియః పతి కోపగింపడు ధండింపడు. ఆహా ఆళ్వారు ప్రబంధాన్ని పాడుతున్నాడు కదా అదిచాలు అని సంతోషిస్తాడు.) (అక్షర తప్పులు మనం బుద్ధి పూర్వకముగా వుచ్ఛరించకూడదు. కాని మనకు పలుకరానిదై తప్పులుగా వస్తే దానిని పెరియపెరుమాళ్ లెక్కింపడు అని అర్థం. చెప్పేవిషయం గొప్పదైనప్పుడు ఇలాంటి చిన్న చిన్న విషయాలు పట్టించుకోడు. దీనికి తగుమైనది ఒక సామెత తెలుగులో వున్నది. చెఱకు వంకపోతేనేమి చెడున తీపు. అని వందాన్ అని పలకాలి పాశురంలో అలా వుంది. కాని మనం సరిగ్గా చదవలేక వాందాన్ అని చదివినా తప్పులు పెట్టరు పెరుమాళ్.)

5. ఓంకారం స్త్రీలు పలుకరాదని, ఇతరులు పలకురాదని వుందికదా, ఓంకారాన్ని అందలి పదాల్ని వరుసగా చెప్తే అయ్యో భక్తులు సేవించరేమో అని నమ్మాళ్వార్లు అకారం మొదటగా చెప్పక ఉయర్వుర అని మొదటి పంక్తి, మకారం రెండవ వాక్యం. అయర్వ్వర అని మూడవ చరణముగా

పాడిరి. ఇంకొక కారణం. ఉకార వాచ్యం లక్ష్మికాబట్టి ఉయర్వ్ర అని ప్రారంభించారు. అని మరొక నిర్వహణ.

(సామవేదమే తిరువాయ్‌మొ౳ఴి అని ముందుగనే మీరు చదివివున్నారు. అది ఎలాగు అని వివరిస్తాము. సామవేదం. ఉ అనే అక్షరంతో ప్రారంభమై త్ అనే అక్షరంతో పూర్తి అగును. కావున శ్రీ మన్నారాయణునికి ఉత్ అనిపేరు కలిగినది. తిరువాయ్‌మొ౳ఴిలో ఉ యర్వ్ర అని అక్షరంతో ప్రారంభమై ఉయర్‌ంతే అని ముగిస్తారు. ఆళ్వారు. ఇంకొక గొప్ప రహస్యం. ఉ అనే అక్షర వివరమే ఉయర్వ్. ఉయర్వ్ అనే పద వివరణమే మొదటి వాక్యం. మొదటి వాక్య వివరణమే 4-1-1-1. పా. 4-1-1-1 వివరణమే 4-1-1 పదిగం. ఈ పదిగ వివరణమే 4-1 పత్తు. దీని వివరణం తిరువాయ్‌మొ౳ఴి మిగతా 9 పత్తులు. అని ఆచార్య హృదయ నిర్ణయం అని పెద్దలు అందురు.)

(ఇక వేదం, మాదుఃఖమును పోగొట్టు అని ప్రార్థించినది. నమ్మాళ్వారులు హే ఆరావముదా మాదుఃఖమును పోగొట్టుము, పోగొట్టకున్నా సరే. మాకేమి చింతలేదు. నీ ఇష్టం, నేను మాత్రం ఇంకెవరినీ ఆశ్రయించను అన్నారు. ఇదే ఆళ్వారు అమ్మానా౳ఴిప్పిరాన్ అని పాడినంతనే, శ్రియః పతి అయ్యో ఆళ్వారు నైచ్యానుసందానం చేసి దూరమవుతారే అని బాధపడుతుండగా పిడిత్తేన్‌గొల్ శిక్కనవే. ఓ స్వామీ! నీవు భయపడక నిన్ను వదలిపెట్టను. అని పలికిరి. ఈ పాశుర వ్యాఖ్యానములో మాశుచ నుక్కు మాశుచః అళిత్తవర్ ఆళ్వార్లు అని సాయించిరి. అనగా శ్రీకృష్ణ పరమాత్మ శ్రీమద్భగవద్గీతలో అర్జునినికి 18-66 శ్లో. మా శుచ అనిరి. అలా పలికిన సర్వేశ్వరునికై, ఆళ్వార్ తమనివదలి దూరంగా తొలగి పోతారని భయపడగా, హే సర్వేశ్వరా! నిన్ను గట్టిగా పట్టుకొనివున్నాను. (మాశుచః) అని అన్నారు అని వ్యాఖ్యానం.)

6. వేదం ఉప్పుచ్చారు. (ఉప్పని రసం) దివ్యప్రబంధం కరుమ్బుచ్చారు. చెరుకురసం. అని మనపూర్వాచార్యులు నిర్ధారించిరి.

(సముద్రపునీరు, అందరికి త్రాగుటకు, నిత్యకర్మానుష్టాన, ఆరాధన, తళిగెలకు, దాహమునకు పనికిరాదు. అదే సముద్రపునీటిని మేఘములు పీల్చి వర్షించగా అది మనకు అన్నిటికీ పనికివచ్చుచున్నదికదా. అలాగే వేదములు అందరికీ సులభముగా చదువుటకో, పారాయణము

చేయుటకో, అర్థములు తెలుసుకొనుటకో, ఆచరించుటకో, వీలుకాలేదు. కాని అందలి సారార్థాన్ని గ్రహించి ఆళ్వారు దివ్యప్రబంధములు అనే వర్షం కురిపింప అందరికీ సేవింప, ఆచరింప యోగ్యమై వున్నది. దీనికి ఆధారం ఈ క్రింది శ్లోకం.

(లక్ష్మీనాథాఖ్య సిన్ధోః శఠరిపు జలదః ప్రాప్యకారుణ్యనీరం
నాథాద్రావభ్యషించత్తదను, రఘువరామ్భోజ, చక్షుర్ఘరాభ్యాం
గత్వాతాం యామునాఖ్యాం, సరితమథ, యతీంద్రాఖ్య పద్మాకరేన్ద్రం
సంపూర్య ప్రాణి సస్యేప్రవహతి, సతతం, దేశికేంద్ర భ్రమౌఘైః ..

సకలవేద ప్రతిపాద్యుడైన శ్రీ లక్ష్మీనారాయణులు అనే కరుణా సముద్రమున నమ్మాళ్వారులు అనే కాళమేఘం కృప అనే నీటిని స్వీకరించి శ్రీ మన్నాథ మునులు అనే కొండపై ద్రవిడమున నాలాయిరం అనే దివ్యప్రబంధములు వర్షించగా ఉయ్యకొణ్డార్ మణక్కాల్‌నంబి అను జలపాతములు (Falls) గా ప్రవహించి ఆళవందారు అనునదిలోపడి ఆరుపాయలుగా చీలి ప్రవహించి ఆ రామానుజులు, అనే ఏఱుకు చేరి 74 ఆచార్య పురుషులు అనే పిల్లకాలువలుగా వచ్చిపొంగి, ఈ బద్ధచేతనులు అనే ఆత్మలను సశ్యశ్యామలముగా స్వరూప సిద్ధముగా, పరిపక్వం గావించి కాలక్షేపం, సమాశ్రయణం, రహస్య కాలక్షేపాలు, దివ్యప్రబంధ ప్రబోధనలు చేసి శ్రీ మన్నారాయణునికి, ఇంపైన కైంకర్యములు చేయించి, ధన్యులగునట్లు చేసిరి. అని దీని సారార్థం కావుననే ఈ దివ్యప్రబంధం విలక్షణమైనది అనిరి.)

7. వేదములో గురువే దైవం. అని పలికినది కాని. అది ఎవరూ అని చెప్పలేదు అలాకాక దివ్యప్రబంధములో మధురకవి ఆళ్వారు కణ్ణినుణ్ శిరుత్తాంబులో నమ్మాళ్వారులుదా సాక్షాత్‌గురు, ప్రపన్న జనకూటస్థులు అని నిర్ణయించిరి. ఇలాగే శ్రీ ఆణ్డాళ్ తిరుప్పావైలో పట్టర్‌పిరాన్‌కోదై అని పెరియాళ్వారుల శిష్యురాలు అనియూ, నాచ్చియార్ తిరుమొழிలో 10లో –10పా. విల్లిపుదువై నగర్ నంబి విట్టుశిత్తర్ తఙ్గళ్ దేవరై వల్ల పరిశు వరువిప్పరేల్ అదు కాణ్డుమే, అనగా మా ఆచార్యులైన శ్రీ విల్లిపుత్తూరు నగరమున శ్రేష్ఠమైన పరిపూర్ణులైన విష్ణు చిత్తులైన పెరియాళ్వారులు మాకు తగిన విధముగా శ్రియఃపతిని పిలిపించిన, ఆచార్య నియమనముగా నంబెరుమాళ్ళని సేవింతుము అనిపాడిరి. ఇక తిరువరంగత్తముదనారులు (శ్రీ రంగ అమృతకవి) శ్రీ రామానుజ నూత్తందాదిలో 104 పా. కైయిల్ కనియెన్న కణ్ణనైకాట్టి తరిలుం, ఉన్‌తన్ మెయ్యిల్ పిఱజ్గియ శీర్

అన్ని వేణ్డిలన్ యాన్ అనగా అరచేతిలో ఉసిరికాయవలె శ్రీ కృష్ణుని చూపించిననూ, హే రామానుజ! మీ తిరుమేనియందు మీ ఆత్మయందు ప్రకాశించు గుణములందు లయించిన దాసుని మనస్సు, వేరే దేనిని (శ్రీ కృష్ణుని) ఆశించదు. అని సాయించిరి. కావున గురువే దైవం అది రామానుజులే అని నిర్ధారించిరి. వారికి ఇష్టమైనది దివ్యప్రబంధములు. కావున దివ్య ప్రబంధములందు ప్రీతి శ్రద్ధ, భక్తి కలవారు రామానుజ దాసులగుదురు.

8. ఇక పెరుమాళ్ళనిపాడిన నమ్మాళ్వారులను వణ్ కవి అన్నారు. నమ్మాళ్వార్లులును పాడిన వారికి మధురకవి అనిపేరు కలిగినది. అంతకంటే గొప్పగా స్వామి ఎంబెరుమానారులను స్తుతించిన వారికి అమృతకవి (తిరువరంగత్తముదనార్) అనిపేరు కలిగినది. ఇదిదా విలక్షణం.

9. వేదం శ్రియఃపతి నుండి ఫలం కావాలి; మాకు దుఃఖాన్ని పోగొట్టాలి సుఖం కావాలి; రక్షణ కావాలి; మాకు ఆయుష్ ఇవ్వు, ధనదాన్య కనక, వస్తు వాహన, పొలం, ఇవ్వమని ప్రార్థించినది. దివ్య ప్రబంధములు నీకు పల్లాణ్డు నీ భుజాలకు పల్లాణ్డు, తిరువడికి శెవ్వితిరుక్కాప్పు (రక్ష) అనియూ, నీకు పల్లాణ్డు నిన్ను మఙ్గళా శాసనము చేయుటకై దాసులము క్షేమంగా వుండాలి. నీకుడి వక్షస్థలమున వున్న శ్రీ మహాలక్ష్మి పెరియపిరాట్టికి రక్ష, అందముగా ప్రకాశించు చక్రమునకు పల్లాణ్డు, శఙ్ఖనాథం పూరించు పాఞ్చజన్యమునకు సర్వవిద రక్ష అనిపాడిరి. ఆండాళ్ పోత్తి అన్నారు. నమ్మాళ్వార్లు, రామానుజదాసులు పొలిగ; పొలిగ; వర్ధిల్లాలి బాగుగా తిరుమణ్క్కాప్పు పళపళమని ప్రకాశించాలి. అనిపాడిరి. దివ్యప్రబంధములు ఆ శ్రియఃపతి క్షేమమే ప్రధానమని (తలంచుట) సాయించుటచే ఇదియే ఉత్కృష్ఠత చెందినదిగా అయినది. ఇందుచే ఉన్నతము. వేదములకన్నా, మిన్న అన్నారు.

10. దివ్యప్రబంధములు మొత్తం 25. 25వ సంఖ్య మకారం కావున జీవాత్మ అని అందురు. 25 ప్రబంధములు మకార వాచ్యులు సాయించినది. జీవాత్మకులోగా వున్నవాడు పరమాత్మ. 25 ప్రబంధములలోనూ సాయించిన సారం. పరమాత్మ శ్రీ మన్నారాయణుని గురించియే; ఆచార్యులను స్తుతించినా అది శ్రియఃపతికే చేరును. ఇందుచే ఇవి ఇంకా విశిష్ఠమైనది.

శ్రీ మతే శఠకోపాయ నమః

# నాలాయిర దివ్య ప్రబంధముల వివరము

| | | | |
|---|---|---|---|
| 1. | శ్రీ పొయ్‌గై ఆళ్వార్లు | – మొదల్ తిరువందాది | 100 |
| 2. | శ్రీ పూదత్తాళ్వార్లు | – రెండవ తిరువందాది | 100 |
| 3. | శ్రీ పేయాళ్వారులు | – మూడవ తిరువందాది | 100 |
| 4. | శ్రీ తిరుమళ్లిశై ఆళ్వార్లు | – నాన్ముగన్ తిరువందాది | 96 |
| | (తిరుమళ్లిశైపిరాన్) | – తిరుచ్చందవిరుత్తం | 120 |
| 5. | శ్రీ నమ్మాళ్వార్లు | – తిరువిరుత్తం | 100 |
| | శ్రీ శఠకోపులు | – తిరువాశిరియం | 7 |
| | శ్రీ కారిమాఱన్ | – పెరియతిరువందాది | 87 |
| | శ్రీ కురుగూరునంబి | – తిరువాయ్ మొళ్లి | 1,102 |
| 6. | శ్రీ కులశేఖర (ప్పెరుమాళ్) ఆళ్వారు | – పెరుమాళ్ తిరుమొళ్లి | 105 |
| 7. | శ్రీ పెరియాళ్వారు | – తిరుప్పల్లాణ్డు | 12 |
| | పట్టర్‌పిరాన్ (విష్ణుచిత్తులు) | – పెరియాళ్వార్ తిరుమొళ్లి | 461 |
| 8. | శ్రీ గోదాదేవి | – తిరుప్పావై | 30 |
| | శ్రీ ఆణ్డాళ్ | – నాచ్చియార్ తిరుమొళ్లి | 143 |
| 9. | శ్రీ తొండరడిప్పొడి ఆళ్వార్ | – తిరుమాలై | 45 |
| | శ్రీ (విప్రనారాయణులు) భక్తాఙ్ఘ్రిరేణువు | – తిరుప్పళ్ళి యెళ్లుచ్చి | 10 |
| 10. | తిరుప్పాణి ఆళ్వార్ | – అమలనాధిపిరాన్ | 10 |
| 11. | శ్రీ తిరుమంగై ఆళ్వార్ | – పెరియ తిరుమొళ్లి | 1,084 |
| | ఆలినాడన్ | – తిరుక్కురున్దాణ్డకం | 20 |
| | అరుళ్‌మారి | – తిరువెళ్లు కూత్తిరుక్కై | 1 |
| | అరట్టముక్కి | – శిరియ తిరుమడల్ | 77½ |
| | అడైయార్ శియ్యం | – పెరియ తిరుమడల్ | 148½ |
| | లోకధివాకరం | – తిరునెడుం దాణ్డకం | 30 |
| 12. | శ్రీ మధురకవి | – కణ్ణినుణ్ శిరుత్తాంబు | 11 |
| 13. | శ్రీ తిరువరంగత్తముదనార్ | – శ్రీ రామానుజనూత్తందాది | 108 |

శ్రీమన్నాథమునయే నమః

# నాలాయిర గ్రంథములో దివ్యప్రబంధములు ప్రస్తుతము వుండు వరుస క్రమమునకు కారణం

మణవాళ మహామునులు ఉపదేశ రత్నమాలెలో 18వ పాశురము

కోదిలమాం ఆళ్వార్గళ్, కూఱుకలైక్కెల్లాం,
ఆది తిరుప్పల్లాణ్డు, ఆనదువుం, – వేదత్తుక్కు –
– ఓం ఎన్నుమదు పోల్, ఉళ్ళదు కెల్లాం శురుక్కాయ్,
తాన్, మఙ్గళం ఆదలాల్.

తాత్పర్యం, అనన్య గతిత్వ అనన్య శరణ్యాత్వ అనన్యభోగ్యత్వపరులై, స్వప్రయోజనం లేనివారైన ఆళ్వార్లు (దివ్యసూరులు) సాయించిన గ్రంథముల కంతటికీ, వేదము ప్రారంభించాలంటే ఓం ఎలాగైతే మొదటగా చెప్పాలో అలాగే నాలాయిర దివ్య ప్రబంధములకు తిరుప్పల్లాణ్డు, మిగతా అన్ని ప్రబంధములకు సంగ్రహమై, గొప్పదై, శ్రేష్ఠమై, ప్రధానమై, అర్థపుష్టి కలదై శ్రియఃపతికి మనకర్తవ్యం మఙ్గళములు కలుగవలెనని ప్రార్థించుటయే. కనుక దీనిని మఙ్గళకరముగానూ, మొదలు ప్రబంధముగాను నిర్ణయించిరి.

విష్ణుచిత్తుల ప్రబంధమే మరొకటివున్నది కావున దానిని దీనికి తదుపరి (పెరియాళ్వారు తిరుమొళ్ళి)ని చేర్చిరి. వీరి కుమార్తె శ్రీ ఆండాళ్ గనుక వారి ప్రబంధమైన తిరుప్పావైని చేర్చిరి ఆమెదే మరొకటి వున్నందున నాచ్చియార్ తిరుమొళ్ళిని చేర్చిరి. పెరియాళ్వారులది కాగానే ఆయన ముద్దుల గారాబపట్టి గోదాదేవి గ్రంథమును చేర్చిరి. ఇక పెరియాళ్వారుల ముందువారు కులశేఖరులు. వీరిని మన సాంప్రదాయమున కులశేఖరప్పెరుమాళ్ అందురు. వారు సాయించిన దానిని పెరుమాళ్ తిరుమొళ్ళి అందురు. దీనిని చేర్చిరి. వీరికి ముందు మధురకవి ఆళ్వారు అవతరించి వున్ననూ, వీరు ఆచార్యులే (నమ్మాళ్వారు) గొప్ప, వారిని తప్ప, దాసుడు వేరే ఎవరినీ పాడను అని వక్కాణించుటచే అది చరమ పర్వము కావున వారుపాడిన దానిని కడపటగా వుంచుటకై ప్రస్తుతము వదిలిరి. వీరికి ముందు నమ్మాళ్వార్లు. వీరి మొదటి 3 గ్రంథములు వేరుగా అందాదిగా వున్నందున అది చేర్చలేదు. కడపటి గ్రంథము చాల పెద్దది కావున అదీ చేర్చుటకు వీలుకాదు. అందుచే దానిని వదలి వీరి ముందుగా అవతరించిన వారు భక్తిసారులు వీరిమొదటి గ్రంథము తిరుచ్ఛన్దవిరుత్తంను చేర్చిరి. తదుపరి ముందుగా వున్న ముగ్గురి ప్రబంధములు వేరు కలితుఱైగా వుండుటచే దానిని

వదలి. ఇక పెరియాళ్వారుల తదుపరి వారైన విప్రనారాయణుల గ్రంథము తిరుమాలైను చేర్చిరి. వీరే తొండరడిప్పొడి ఆళ్వారు కదా, ఆ వృత్తములోనే వుండుటచే తిరుప్పళ్ళియెళ్లుచ్చిని చేర్చిరి. తదుపరి అవతరించిన తిరుప్పాణి ఆళ్వారులు, వీరికి మునివాహన భోగి అని బిరుదు కలదు. వీరు సాయించిన అమలనాధిపిరాన్ ప్రబంధమును చేర్చిరి. చివరగా మధురకవి ఆళ్వారు సాయించిన కణ్ణినుణ్శిరుత్తాంబును చేర్చి ఈ మొత్తాన్ని ముదలాయిరం అని వాకృచ్చిరి. ఈ మొదలాయిరంలో వుండు ప్రబంధముల కూర్పుకు ఇంకొక నిర్వాహకంగా నాథమునుల అభిప్రాయమని, అరయర్ల పరంపర వారికి మాత్రమే తంపిరాన్‌పడి వున్నదని నాథముని అరయరులు సాయించినారని వానమామలై ఆస్థాన విద్వాన్ శఠకోపచార్యస్వామి సాయించియున్నారు. ఈ నిర్వాహకమే చాలబాగున్నది. మొదటి క్రమం కంటే ఇది విలక్షణంగా వున్నది. చదవండి. ఓంలోవున్నవి 3 అక్షరములు కలయిక, అకారం ఉ కారం మ కారం అకారం పల్లాండు, పెరియాళ్వార్ తిరుమొళ్లి; ఉకారం. తిరుప్పావై; నాచ్చియార్ తిరుమొళ్లి; మకారం పెరుమాళ్ తిరుమొళ్లి మొదలు అమలనాధిపిరాన్, వరకు వున్నవి అ+ఉ+మ = ఓం. యొక్క సారార్థమే. ఇంతవరకు ప్రబంధముల రూపములో వున్నవి. ఇంతవరకు మన్త్రం అంటారు. తదుపరి ఉన్న 7 అక్షరములు కలిపి మన్త్రశేషం అందురు. అందులో నమః పదము యొక్క సారాంశం ఆచార్య దేవోభవ అని. ఆచార్యులకు మించిన దైవం వేరే ఎవరూ లేరని. అది విశధీకరించేది కణ్ణినుణ్శిరుత్తాంబు కావున దానిని ఇందులో కలిపిరి. ఇక నారాయణ శబ్దం అవివరణమే తిరుమంగై ఆళ్వారు సాయించిన పెరియ తిరుమొళ్లిలో 1-1-1 పా. వాడినేన్.. నాన్ కణ్డుకొణ్డేన్ నారాయణా ఎన్నుం నామం అని సాయించి యున్నారు. ఇక మిగిలినది ఆయ, ఈపదవివరణమే మిగతా ప్రబంధంపూరా. ద్వయంమన్త్రసారం తిరువాయ్‌మొళ్లి. చరమశ్లోకం. ఇయఱ్పా. ఎలాగంటే సర్వ ధర్మాన్ పరిత్యజ్య అన్నట్లు అన్ని పెరుమాళ్ళను వదలి పెట్టి ఆచార్యులే దిక్కని నమ్మిన మధురకవుల వలే శ్రీరామానుజులవారినే నమ్మియుంటే వారిని పొందుటకు ఉపకరించి చక్రాంకనము చేసిన కూరత్తాళ్వాన్‌ను శరణు పొందిన పిదప ఓమనసా ఇక నీకు దుఃఖము కలుగదు వరుత్తమన్డ్రే అన్నారు. మాశుచః అర్థం అని ఇలా నిర్వహించుట గొప్పదైన శ్రేష్ఠమైన పంథా అని అరయర్ స్వామి సాయించిరట. దీనికి ఆధారం నంబెరుమాళ్, సన్నిధిలో పగల్‌పత్తు 5 రోజులు అరయరులు గానంచేసి అమల నాధిపిరాన్‌తో ముగించుదురు. అకార వాచ్యుడు అరంగన్ కాబట్టి, ఉకారం ఉయర్‌ంద దివ్య ప్రబంధంగళ్; మకారం మయర్వఱమదినలంపెత్త ఆళ్వార్‌గళ్ అనగా అకారం నంబెరుమాళ్ళు; ఉకారం

శ్రేష్ఠమైన నాలాయిరం దివ్య ప్రబంధములు; మకారం నమ్మాళ్వారులు మిగతా 11 మంది ఆళ్వార్లు. నమః పదార్థమైన కణ్ణినుణ్ శిరుత్తాంబును 6వ రోజు ప్రారంభించి వెంటనే పెరియ తిరుమొ్ళిని సేవింతురు. ఇది పగలు పత్తు 10వ రోజు తిరునెడుందాణ్డకముతో ముగియును. మన్త్రరత్నమైన ద్వయార్థప్రతి పాధ్యమైన తిరువాయ్‌మొ్ళిని రాపత్తు 10 రోజులు 10 పత్తులు సేవింతురు. చరమశ్లోకార్థమైన ఇయఱ్పా గ్రంథాన్ని నమ్మాళ్వారుల పరమ పద వుత్సవంనాటి మరునాడు రాత్రి పెరియపెరుమాళ్ సన్నిధి గర్భగృహము వద్దసేవించి శ్రీ రామానుజనూత్తందాది సేవించి శాత్తుమర గావింతురు. అని ఇది ఒక క్రమము.

మొదటి నిర్వహణ ప్రకారం పరకాలుని గ్రంథమైన పెరియ తిరుమొ్ళిని రెండవ ఆయిరం (2వ వెయ్యి)గా గణించిరి. ఇదేప్రాస చందస్సుతో కలిగిన తిరుక్కురుందాణ్డకం; తిరునెడుందాణ్డకం. ఇందులో చేర్చిరి.

తిరుమంగై ఆళ్వారుల గ్రంథకవనం. 1. పెరియతిరుమొ్ళి 2. తిరుక్కురుందాణ్డకం; 3. తిరువెళ్లుకూత్తిరుక్కై; 4. శిరియతిరుమడల్; 5. పెరియ తిరుమడల్ 6. తిరునెడుందాణ్డకం. అయినా చందస్సులను బట్టి; పెరియ తిరుమొ్ళి, తిరుక్కురుందాణ్డకం + తిరునెడుందాణ్డకంను కూడా చేర్చిరి. ఇంతటితో రెండవ ఆయిరం పూర్తి. ఇక ఆలినాడన్‌ది తిరువెళ్లుకూత్తిరుక్కై 3వది అయినా ఆళ్వారుల వరుస క్రమములో, మూడవ ఆయిరంలో మొదటివారైన పొయిగై ఆళ్వార్ల ప్రబంధము. ముదల్ తిరువందాదిని; వరుసగా రెండవ ఆళ్వారైన పూదత్తాళ్వార్లది. ఇరణ్డాం తిరువందాది; మూడవ ఆళ్వారు పేయాళ్వారులది మూన్ఱాం తిరువందాదిని; నాల్గవ ఆళ్వారు తిరుమళ్ళి శైపిరాన్‌వారిది నాన్ముగన్ తిరువందాదిని చేర్చిరి. నమ్మాళ్వారుల మొదటి గ్రంథం తిరువిరుత్తం; తదుపరి తిరువాశిరియం; వెనుక పెరియ తిరువందాదిని చేర్చిరి; ఇక తిరుమంగై ఆళ్వార్లు సాయించిన మిగతా 3 వరుస గ్రంథాలు తిరువెళ్లుకూత్తిరుక్కై; శిరియ తిరుమడల్; పెరియతిరుమడల్‌ను చేర్చిరి. ఇంతవరకు నాథమునులకూర్పు. నాల్గవ ఆయిరంగా తిరువాయ్‌మొ్ళి అని నిర్ణయించిరి. 4 వేల సం॥ తరువాత పింగళవర్ష చైత్రశుద్ధ పంచమి ఆరుద్రా శుభదినమున అవతరించిన శ్రీరామానుజ స్వామి గురించి 1100 సం॥న తిరువరంగత్తముదనారులు శ్రీ రామానుజ, నూత్తందాదిని 108 పాశురములుగా సాయించిరి. ఇది చాల అద్భుతముగా విశేషంగా, విలక్షణముగా, పెరుమాళ్ళకన్నా ఆచార్యులే గొప్ప అని సాయించిన ఈ 108 పాశురములను పెరియపెరుమాళ్ నంబెరుమాళ్ విని ఆనందించి ఈ ప్రబంధము అప్పుడప్పుడు వినుచుండాలి అని తలచి. పంగుని బ్రహ్మోత్సవమున

సప్త ఆవరణ రోజున ఉడయవరులను పిలిపించి నీవు ఈ రోజు గోష్ఠికి రావలదు అని నియమించిరి. అడియేన్ అని స్వామి తమ మంఠంనకు వేంచేసిరి. పెరుమాళ్ అర్చకులను మణియకారును ఉత్తమనంబిని పిలిపించి ఈ రోజు సప్తావరణ తిరువీధి వుత్సవమునకు, మేళ తాళములు, బాజాభజంత్రీలు బాండు సన్నాయి, నృత్యగీతములు, ఏమి వలదని నియమించిరి. అధ్యాపక గోష్ఠి తెన్నాచార్య శ్రీ వైష్ణవస్వాములకు అరుళప్పాడు సాయించి మనయతిరాజజియ్యారుపై అముద నారు సాయించిన శ్రీ రామానుజ నూత్తందాది ఇయల్ రాగంలో సేవించండి అని నియమించిరి. ధన్మోస్మి అని స్వాములు తిరువీధి వుత్సవములో సేవించుతూ వేంచేయఁగా, మోడికి కట్టుబడిన సర్పంవలే నంబెరుమాళ్ వెనుకగా వేంచేసి వింటూ ఆనందించిరి. ఈ సేవమిగతా 24 ప్రబంధాలకన్నా చాల దివ్యంగా శ్రావ్యంగా వుందని ఇలాగే ప్రతి వుత్సవంలో కడపటి రోజు తిరువీధిలో సేవించాలని నియమించిరి. అలాగే ఇప్పటికీ శ్రీరంగంలో జరుగుచున్నది. నంబెరుమాళ్నియమనానుసారం ఈ ప్రబంధాన్ని ఇయఱ్పాలో చివరిదిగా చేర్చిరి. ఇదే క్రమంలో అన్ని దివ్యదేశముల వుత్సవ చివరి రోజుసేవింతురు. ఆళ్వార్ల ఆచార్యుల శాత్తుమరలో సేవింతురు. ప్రపన్నులకు ఈ గ్రంథమే అన్నిటికన్నా ముఖ్యమని తమకు యుక్తమని ప్రీతిగా, శ్రద్ధగా భక్తిగా సేవించమని కూరత్తాళ్వాన్ నియమించిరి. ఈ ప్రబంధాన్ని ప్రపన్న గాయత్రి అని ఈ గ్రన్థతనియనులోనూ వున్నది. ఈ ప్రబంధం ప్రతిరోజు సేవించాలి ఇది రంగ రాజ ఆజ్ఞ. కావున శ్రీ రంగంలో ఉడయ వరుల సన్నిధిలో ప్రతిరోజు సేవించుదురు. ఇండ్లలోకూడా మిగతా ఏవివున్నా లేకున్నా తిరుప్పల్లాణ్డు తిరుప్పావై, కణ్ణినుణ్శిరుత్తాంబు, శ్రీరామానుజ నూత్తందాది సేవించాలి అని పూర్వాచార్యులు నియమించిరి. ఈ ప్రబంధములు ఈ వరుసలో వుండుటకు ఇది కారణం అని అழగియమణవాళ మహామునుల శిష్యులలో అష్టదిగ్గజములలో ఒకరైన అప్పిళ్ళైగారు సాయించిరి.

శ్రీ విష్ణు కంచిలో ఉపదేశరత్నమాల కూడా నాలాయిర దివ్య ప్రబంధములో చేర్చి సేవింతురు.

అనధ్యయనకాలం కార్తిక పౌర్ణమి నుండి ప్రారంభం. ఈ సమయంలో నాలాయిరం సేవించకూడదు. అయితే నాలాయిరతనియన్లు, ఉపదేశ రత్నమాలై సేవింతురు. మరల నాలాయిరం సేవ తై హస్త కూరత్తాళ్వాన్ శాత్తుమరకు ప్రారంభింతురు. సన్నిధిలలో నాలాయిరం సేవ ఆయా దివ్యదేశాల వుత్సవాదులను బట్టి ప్రారంభింతురు. ద్రవిడ ప్రబంధం శాత్తుమర ప్రతిరోజు జరగాలి కనుక ఉపదేశ రత్నమాలై సేవించి శాత్తుమర చేయుదురు.

శ్రీ మద్వరవరమునయే నమః

# దివ్యదేశం అనేపేరు వచ్చిన కారణ వివరం

చతుర్ముఖ బ్రహ్మ శ్రీ వేదవ్యాసమహర్షిని పిలిచి హేమహర్షి! నాకు ఉదయం పూట సత్వగుణం అధికంగా వుంటుంది. అపుడు శ్రీమన్నారాయణుని గురించి యదార్థమైన సత్యమైన విషయములు జరిగినవి. ఉన్నదున్నట్లు చెప్తూ వుంటాను అది వ్రాయుము. ఇదియే సాత్విక పురాణములు సత్యమైనవి. ఇకనాగురించి మధ్యాహ్నం పూట భోజనము చేసిన పిదప నాకు రజోగుణం ఎక్కువగును. అపుడు నాగురించియే కల్లబొల్లి కథలు, కొంత యదార్థంగా జరిగింది. మిగతా జరుగనిది కలిపిచెప్తాను. అవన్ని సత్యాసత్యములు మిశ్రమై వుండును. ఇవి 6 రాజసపురాణములు. ఇకరాత్రి పూట సురాపానం చేసి ఆ తాగినమైకం ఏదోనోటికి వచ్చింది పేలుతాను (వాగుతాను). అవన్ని బూటకములే. అందులో ఏదో నూటిలో ఒకటోవంతు నిజంవుండవచ్చు. కొన్ని కథలలో అసలు నిజం వుండదు. అవి మొత్తం 6 పురాణములు. దీనిని తామస పురాణాలు అంటారు. ఇవన్ని నీవు నేను వచించినట్లు వ్రాయుము. అని పలికెను. అందులకు వేదవ్యాసుడు జరిగినది వ్రాయవచ్చును. జరగనిది అబద్దాలు బూటకాలు కల్లబొల్లి కబుర్లు అనిచెప్పినన్ను వ్రాయమంటావే. ఇలా ఎందుకు వ్రాయాలి అని ప్రశ్నించెను. అందులకు చతుర్ముఖ బ్రహ్మ హేవ్యాసా! నిజంగా జరిగినది చెప్తే ప్రజలు అందరికి రుచించదు. కల్పిత కథలకు వుండే వ్యామోహం. ఇంతా అంతాకాదు. ఇదిలోకపుతీరు. అందరూ సత్వగుణం కలవారు కాదుకదా, ఏదోకొద్ది మంది శ్రీ వైష్ణవులుంటే హెచ్చు. మిగతా వారికి ప్రొద్దు పోవడానికి మిగతా రాజస తామసపురాణాలు పనికివచ్చును. అని పలికెను. అయితే రాజస తామసపురాణా లను అందలి కథలు, సాత్వికులు ఆదరించరు నమ్మరు. అవి ప్రమాణములుగా స్వీకరించరు. అని చతుర్ముఖ బ్రహ్మనుడివెను. ఆప్రకారముగా చెప్పిన సాత్విక పురాణములలో, వరాహపురాణం; గరుడ పురాణం; బ్రహ్మాండ పురాణం; పద్మపురాణం, భవిష్యత్ పురాణం మొదలగు పురాణములలో అనేక పుణ్య క్షేత్రములు గురించి ఆక్షేత్రముల మహాత్మ్యమునూ, చరిత్రలనూ, చాలవివరంగా అనేక వేల శ్లోకముల రూపములో వర్ణించి వున్నవి. అందులో కొన్ని క్షేత్రాలను మాత్రం పొయ్గై ఆళ్వార్ మొదలు తిరుమంగై ఆళ్వారుల పర్యంతము వున్న 10 మంది నాలాయిర దివ్య ప్రబంధములలో మఙ్గళా శాసనముచేసిపాడిరి. మధురకవి ఆళ్వార్లు నమ్మాళ్వారులను తప్ప, మిగతా ఎవరినీ, (ఏ దివ్యదేశ

ముని) పాడలేదు. ఇక ఆండాళ్, బృందావనమునూ, భక్త విలోచనం అనిపాడినా, ఆమె స్త్రీ అగుట చేతనూ, నంబెరుమాళ్ళ దివ్యపత్ని అగుటచేతనూ, వాటిని దివ్యదేశములలో చేర్చలేదు శ్రీమన్నాథమునులగు మన పూర్వాచార్యులు.

(108 క్షేత్ర పెరుమాళ్ళందరూ ఆళ్వారు తిరునగరికి వచ్చి (శ్రీచింతచెట్టు) తిరుప్పుళియాళ్వారు క్రింద చెట్లకొమ్మలు ఆసరగా చేసుకొని నిలబడి ఆళ్వార్! నన్ను పాడండి; ఆళ్వార్ నన్ను పాడండి అని ప్రార్థించిరి. కాని ఆళ్వారు 35 క్షేత్రాలను మాత్రం పాడిరి. మిగతావారు మిక్కిలి చింతతో వెళ్ళిరి. తిరుమంగై ఆళ్వారు అవతరించి సుమారు 85 క్షేత్రాలను మఙ్గళాశాసనము చేసి 108 దివ్యదేశములుగా పూర్తి చేసిరి.)

మిగతాక్షేత్రాలు ఎంత గొప్పదైనా ఆళ్వారుల మఙ్గళాశాసనములేనిది. దివ్యదేశములు కావు

ఇక అభిమాన స్థలములు అని కొన్ని వున్నవి. అవి ఆళ్వార్ల ఆచార్యుల అవతార స్థలములగనో, పూర్వాచార్యులు అభిమానించిన క్షేత్రాలను అభిమాన క్షేత్రాలు అంటారు.

మిగతావాటిని పుణ్యక్షేత్రాలు అంటారు. కాని ప్రపన్నులుకు అంతముఖ్యం గాదు. వారు ఆదరించరు.

(ఇక మిగతా శ్రీ వైష్ణవ సన్నిధిలు, తెన్నాచార్య సాంప్రదాయము గల ఆశ్రమములు, మందిరములు, భవనములు, తిరుమాళిగెలు ఇవన్నింటిలో ఆళ్వార్లు అన్ని మంది లేకున్ననూ, నమ్మాళ్వారు, శ్రీ ఆణ్డాళ్, స్వామి ఎంబెరుమానార్లు (రామానుజులవారు) విగ్రహముల రూపములోనైనా, కనీసం చిత్రం రూపములోనైనా వుంటే ఆ చోటులను దివ్యస్థలములు అందురు.)

10 మంది ఆళ్వారులు పాడిన వూర్లు మాత్రమే దివ్యదేశాలు అందురు. అభిమాన క్షేత్రాలు – మణవాళ మహామునులకు ముందున్న పూర్వాచార్యులు అభిమానించిన దానిని మాత్రమే అభిమాన క్షేత్రాలు అందురు. మిగతా పైగా తెలిపినట్లుంటే అవి దివ్య స్థలములు అంటారు. దివ్యదేశాలలో ఒకవేళ ఆళ్వార్లు ఆచార్యుల దివ్యమంగళ విగ్రహములు లేకున్నా తీర్థం శఠారి స్వీకరించవచ్చును. అలాగే అభిమాన క్షేత్రాలలోనూ స్వీకరించవచ్చును.

మిగతా చోటులలో ఆళ్వార్లు ఆచార్యుల దివ్యమంగళ విగ్రహములు చిత్రములు లేకుంటే. తీర్థం శఠారి తీసుకొనగూడదు.

ఈ క్రింద దివ్యదేశాల సాంప్రదాయకపేర్లు వ్రాస్తున్నాము. అవన్ని అనుక్షణం పారాయణం చేస్తూ వుండవలెను. లేక స్మరిస్తూ వుండవలెను. లేక గంటకు ఒకసారి పారాయణం చేసేది. లేక ఒకపూటకు ఒకసారి. లేకుంటే కనీసం ఒకరోజుకు ఒకసారైనా పారాయణచేయాలి. ఇదివరుసగా చదివితే 2 నిమిషములు అగును. అంతే త్వరితముగా (speed) చదివితే 1 నిమిషంలో ముగించును. ఇదిమాఅనుభవము. ఈ గ్రంథము మీరు పొందినందులకు ప్రయోజనము ఒక పర్యాయమైనా పారాయణము చేయుటయే. ఇచట మీకు ఒక సందేహం గావచ్చును. మనకు పెరుమాళ్ కావాలి, తాయార్లు కావాలి కాని వూరెందుకు? అని శ్రీ రంగనాథా అని పలికినా / స్మరించినా పెరుమాళ్ళకు మాత్రమే చేరును, శ్రీ రంగనాయకి అనిపారాయణం చేస్తే తాయార్లకు (అమ్మవారికి) మాత్రమే చేరును, ఇలా కాక శ్రీరంగం అని పలికతే ఆదివ్యదేశములో వున్న పెరుమాళ్ళందరూ 80 మంది వున్నారు. తాయార్లు 12 మంది. ఆళ్వార్లు 12; ఆచార్యులు 18 ఇంకా జియ్యరు స్వాములు, ఆచార్య పురుషులు, అర్చక పరిచారకులు భాగవతోత్తములు ప్రపన్నులు అందరిని స్మరించినట్లు అగును. ఇలా ఒక పదం పలికితే మనకు ఇంకా సమయం కలిసి వస్తుందికదా.

ముఖ్యమైన కారణం – పెరుమాళ్ తాయార్ ఇష్టపడి శ్రీ రంగంలో వున్నారేకాని, తిరుచ్చిలో వుండలేదు కదా. కావున దివ్యదేశం పేరు పలికితే ఆవూరి పెరుమాళ్‌తాయర్, ఆళ్వార్ ఆచార్యులందరికి చాల ప్రీతి కలుగును. కావున ఇలా చెప్పాలి అని పూర్వాచార్యుల నియమనం. ఈ నియమనాన్ని ఇదివరకే చాలమంది పఠిస్తున్నారు. మీరు పారాయణం చెయ్యండి. బ్రాకెట్సు ( ) ఇలా వున్నదానిలోనివి చదువనక్కరలేదు. మరిఎందుకు, రాసి వున్నామంటే ప్రస్తుతము. ఆదివ్యదేశ మును బ్రాకెట్‌లో వున్న పదముతో పలుకుచున్నారు. పారాయణ చేయవలసినవి దివ్యదేశములు, అభిమాన స్థలములు, దివ్యస్థలములు

108 తిరుప్పతిగళ్. చోళనాడు – 40

1. తిరువరంగం (శ్రీరంగం)
2. ఉఱైయూర్
3. తంజైమామణిక్కోయిల్ (తంజావూర్)
3A. తంజై ఆళినగర్
4. అన్బిల్
5. తిరుక్కరంబనూర్ (ఉత్తమర్‌కోయిల్)
6. తిరువెళ్ళఱై

7. తిరుపుళ్ళంపూతంగుడి
8. తిరుపేర్‌నగర్ (అప్పకుడత్తాన్ సన్నిధి)
9. తిరుఆదనూర్ (నాదన్‌కోయిల్)
10. తేర్ అఝుందూర్ (తేరళందూర్)
11. శిరుపులియూర్
12. తిరుచ్చేఱై
13. తిరుత్తలై శెంగనాణ్‌మదియం
14. తిరుక్కుడందై (కుంభకోణం)
15. తిరుక్కణ్డియూర్ (కండియూర్)
16. తిరువిణ్ణగర్ (ఉప్పిలి అప్పన్ సన్నిధి)
17. తిరుక్కణ్ణపురం
18. తిరువాలి
18A తిరునగరి (తిరువాలి తిరునగరి)
19. తిరునాగై (నాగపట్నం)
20. తిరునఱైయూర్ (నాచ్చియార్ కోయిల్)
21. తిరునందిపుర విణ్ణగరం
22. తిరుఇందళూర్ (మయిలాడుదురై)
23. తిల్లైతిరుచిత్తిరకూడం (చిదంబరం)
24. కాఝిచ్చీరామవిణ్ణగరం (శీర్‌గాళి)
25. కూడలూరు
26. తిరుక్కణ్ణఙ్గుడి
27. తిరుక్కణ్ణమంగై
28. కపిస్థలం
29. తిరువెళ్ళియంగుడి
30. తిరుమణిమాడక్కోయిల్
31. తిరువైకుందవిణ్ణగరం
32. తిరుఅరిమేయవిణ్ణగరం
33. తిరుత్తేవనార్‌తొగై (కీళ్‌శాలై)
34. తిరువణ్ పురుషోత్తమం
35. తిరుశెంపొన్‌శెయ్‌కోయిల్
36. తిరుతెత్తియంబలం
37. తిరుమణిక్కూడం

38. తిరుక్కావళంపాడి
39. తిరువెళ్ళుక్కుళం ( అణ్ణన్‌కోయిల్)
40. తిరుపార్థన్‌పళ్ళి

పాణ్డియనాడు – 18

41. తిరుమాలిరుంశోలై ( అఴగర్ కోయిల్)
42. తిరుక్కోట్టియూర్
43. తిరుమెయ్యం
44. తిరుప్పుల్లాణి
45. తిరుత్తంగాల్
46. తిరుమోగూరు (చక్రపెరుమాళ్ కోయిల్)
47. తిరుక్కూడల్ (మధురై)
48. శ్రీవిల్లిపుత్తూర్
49. తిరుక్కురుగూర్ (ఆళ్వార్‌తిరునగరి)
50. తిరుతులైవిల్లి మంగలం (రెట్టత్తిరుపతి)
51. వానమామలై (నాంగునేరి)
52. తెన్‌త్తిరుప్పేరై
53. శ్రీవైకుంఠం
54. తిరుప్పుళింగుడి
55. తిరువరగుణమంగై (నత్తం)
56. తిరుక్కుళందై (పెరుంకొళం)
57. తిరుక్కురుంగుడి
58. తిరుక్కోళూర్ (తిరుక్కళూర్)

మలైనాడు–13

59. తిరువనంతపురం (ట్రివేండ్రం)
60. తిరువణ్‌పరిశారం (వణ్‌పరిశారం)
61. తిరుక్కాట్‌కరై
62. తిరుమూఴిక్కళం (మూళిక్కళం)
63. తిరుప్పులియూర్
64. తిరుచిత్తార్ (తిరుచ్చెంగణూర్)
65. తిరునావాయ్ (నావాయ్)
66. తిరువల్లవాఴ్ (తిరువల్ల)
67. తిరువణ్ వండూర్

68. తిరువాట్టారు
69. తిరువిత్తువక్కోడు (విత్తుక్కోడు)
70. తిరుక్కడిత్తానం (కుడిత్తనం)
71. తిరువారన్విళై (ఆరన్మొుళ)

మధ్యనాడు 2

72. తిరువహీంద్రపురం (కడలూరు O.T.)
73. తిరుక్కోవలూరు

తొండైనాడు 22

74. శ్రీ విష్ణుకంచి (కాంచీపురం)
75. అష్టభుజం
76. తిరుత్తణ్కా (దీపప్రకాశకుల సన్నిధి)
77. తిరువేళుక్కై
78. తిరుప్పాడగం (పాండవదూతన్)
79. తిరునీరగం
80. తిరునిలాత్తింగళ్తుణ్ణం (ఏకాంబరేశ్వర గుడిలో వున్నది)
81. తిరువూరగం
82. తిరువెఃకా (యథోత్కారి సన్నిధి)
83. తిరుక్కారగం (వుళగళంద పెరుమాళ్ సన్నిధి)
84. తిరుక్కార్వానం
85. తిరుక్కళ్వనూర్ (కామాక్షమ్మగుడిలో వున్నది)
86. తిరుప్పవళవణ్ణం
87. తిరుపరమేశ్వరవిణ్ణగరం (వైకుణ్ఠ పెరుమాళ్ కోయిల్)
88. తిరుప్పుట్కుళ్లి (బాలుశెట్టి సత్రం)
89. తిరునిన్తవూర్ (తిన్ననూర్)
90. తిరుఎవ్వుళ్ (తిరువళ్ళూరు)
91. తిరునీర్మలై
92. తిరువిడవెందై (నిత్యకల్యాణ వరాహ పెరుమాళ్ కోయిల్)
93. తిరుక్కడల్మల్లై (మహాబలిపురం)
94. తిరువల్లిక్కేణి (చెన్నై)
95. తిరుఘటికై (షోళింగర్)

వడనాడు 12

96. తిరువేంగడం (తిరుమల తిరుపతి)

97. శిఙ్గవేళ్‌కున్ఱం (అహోభిలం)
98. తిరు అయోధ్య (ఫైజాబాద్)
99. నైమిశారణ్యం
100. సాలగ్రామం (ముక్తినాథ్)
101. బదరీకాశ్రమం (బద్రీనాథ్)
102. కణ్డమెన్నుంకడినగర్ (దేవప్రయాగ)
103. తిరుప్పిరిది (జ్యోతిమఠం)
104. గోమతిద్వారకై (ద్వారాకాసిటి)
105. వడమధురై (మధురా / మట్రా)
106. తిరువాయ్‌ప్పాడి (రేపల్లె)
107. తిరుపాఱ్కడల్ (క్షీరాబ్ధి)

తిరునాడు 1

108. పరమపదం (నిత్యావిభూతి)

ఆచార్య అభిమాన క్షేత్రములు

1. శ్రీ ముష్ణం
2. తిరునారాయణపురం (మేల్కోట)
3. రాజమన్నార్ కోయిల్ (మన్నారుగుడి)
4. కాట్టుమన్నారు కోయిల్
5. మఙ్గళగిరి
6. సింహాచలం
7. శ్రీకూర్మం
8. జగన్నాథం (పూరి)
9. గయ
10. పుష్కరం
11. తిరుమైయిలై (మైలాపూర్)
12. తిరుమల్లిశై
13. తిరువంజిక్కళం (భగవతిపురం)
14. తిరుమణ్ణంగుడి
15. తిరుక్కుఱైయలూర్
16. తిరుమణంకొల్లై
17. పూవిరుందవల్లి (పూనమల్లి)
18. శ్రీ పెరుంబూదూర్ (పెరుమందూర్)

19. మధురాంతకం
20. మిధున సాలగ్రామం
21. శ్రీకూరం
22. పేట్టై (నజరత్‌పేట్టై)
23. మధురమంగలం
24. శేంగణూర్
25. గోకులం
26. గోవర్ధనం
27. బృందావనం
28. శిరంగూర్
29. ప్రయాగ
30. భక్తవిలోచనం

దివ్యస్థలములు

1. భద్రాచలం
2. తిరుచానూరు
3. తిరుపతి
4. వడువూర్
5. వాసుదాసాశ్రమం (నడిగడ్డపాలయం)
6. సీతానగరం (విజయవాడ)
7. వారిజ (వైజాగ్ దగ్గఱ)
8. లక్ష్మీనారాయణకోయిల్ (సికిందరాబాద్)
9. శ్రీ రంగనాథస్వామి కోవిల (సికిందరాబాద్)
10. శ్రీ వేఙ్కటేశ్వరమందిరం (చెన్నై)
11. తెన్నాచార్య సన్నిధులు
12. గీతా మందిరములు
13. ఆచార్యుల తిరుమాళిగెలు
14. భాగవతుల తిరుమాళిగెలు
15. అర్చకుల తిరుమాళిగెలు
16. శ్రీ వైష్ణవుల తిరుమాళిగెలు
17. అరయర్ స్వాముల తిరుమాళిగెలు
18. ప్రపన్నుల తిరుమాళిగెలు

అస్మద్ గురుభ్యో నమః

# దివ్యదేశయాత్ర చేయవలసిన పద్ధతి

శ్రియఃపతి సంకల్పముచేత స్వామి ఎంబెరుమానరుల అనుగ్రహముచేత పిళ్ళైలోకాచార్యులు ముముక్షుపడిలో ఇరుక్కుం నాళ్ ఉగందు అరుళిన నిలంగళిల్ ప్రవణరాయ్ పోరుగైయుం, అని సాయించిరి. అనగా చక్రాంకితులైన మొదలుకొని మనం జీవించి వున్నంతకాలం శ్రియఃపతి పరమ ప్రీతితో వేంచేసి ఆళ్వార్లచే మఙ్గళా శాసనము చేయబడిన దివ్యదేశముల యందు అత్యంత ప్రావణ్యము కలిగి శ్రద్ధా భక్తితో భాగవతులతో కలసి దివ్యదేశయాత్ర చేయుచూ ద్రప యాత్ర చేయవలెనని సాయించిరి. అంతేకాదు. అన్ని దివ్యదేశాలలో అన్ని వుత్సవాదులు సేవించాలి. ప్రతి సం॥ సేవించాలి. ఇలా మనం కాలం గడపాలి అని పై ద్రవిడ వాక్యమునకు అర్థం సారాంశం. (ఒకసారి సేవించాము కదా అని తృప్తి పడకూడదు. నిన్న భుజించితిమి కదా ఈ రోజు ఎందుకు తినేది అని మానుతున్నామా. అలాగే ఇదికూడా మరల మరల సేవించుతూ వుండాలి అని ఆతురత కలిగి వుండాలి.) ఏదైనా దివ్యదేశ వుత్సవం సేవించుటకు వెళ్ళుదా మనుకుంటే 6 మాసముల ముందుగనే ఆదివ్యదేశ చరిత్ర, వైభవం, చదివి ఎపుడు వెళ్తామా అని ఉవ్విళ్ళులూరు చుండాలి. అచట సుప్రభాతం, విశ్వరూపం దివ్య ప్రబంధసేవ శాత్తుమర, ఉచ్చికాలం, తిరుమాలడ, ఏకాంతం అన్ని సేవించాలి. ఉదాహరణకు, శ్రీ రంగంవెళ్తే ఇవన్ని సేవించవచ్చు. ఇంకా ఈ గ్రంథములో ప్రణయకలహం ముందుగా చదివివున్నారు కావున పంగుని వుత్తరసేర్తి వుత్సవం ఎపుడు వస్తుందా అనే ఉత్సుకత ఉత్సాహముగా వుంది కదా అన్ని మన ఇంటి పెరుమాళ్ళలో సేవించవచ్చును కదా అని మీరు చెప్పవచ్చు. అన్ని కల్యాణగుణములు వారి వారి తిరువారాధన పెరుమాళ్ళులో వారు వారు చూసిసేవించవచ్చు. అయితే వుత్సవాదులు సేవించలేముకదా. పోనీ మన వూరిలో సన్నిధిలో చూడవచ్చుకదా, అదీ వీలుకాదు, మామూలు వుత్సవాదులు జరుగును కాని ఈ క్రింది విశేషములు చూడ లేము కదా. అన్ని వివరించకపోయిననూ ముఖ్యమైన కొన్ని విలక్షణ సేవలు వివరించుచున్నాము.

1. శ్రీరంగంన పగల్పత్తు వైకుణ్ఠద్వార ధర్శనం, రాపత్తు, అరయరుల అభినయనం, వ్యాఖ్యానం, దేవగానం, మరెచటను చూడను వీలుకాదు కదా, అలాగే ఇంకా అనేకం వయ్యార నడకలు పవిత్రోత్సవంలో ఏకాదశికి 366 తిరువారాధనలు, ద్వాదశికి పెరియపెరుమాళ్ళకు పూచ్చాత్తుసేవ, కైశిక ద్వాదశికి 366 పోర్వ్యలు, కైశికపురాణ పఠనం, పచ్చకర్పూర పడియేత్తం, బ్రహ్మరథం, అవ్వచద్ది, శేర్తి, మొదటిపై అట్టపైగా వున్నది. బంగారు పాత్రల తిరువారాధన జాలి అలంకారం, పన్నీరాయిరప్పడి

ప్రసాదం, ఎడుత్త కైనాయనార్, కైత్తలంసేవ, పట్టోలైవాసిప్పదు. మొదలగునవి ఇంకా ఎన్నో అద్వితీయ, వుత్సవాదులు కలవు. స్వామి తానాన తిరుమేని, తిరుక్కచ్చినంబి సన్నిధిలో ఒకే స్తంభములో నవనారసింహులున్నారు. ఇదిచాల ముఖ్యం.

2. తిరుక్కరంబనూర్‌లో శివునికి తిరుమణ్‌కాపు. శ్రీ చూర్ణంతోసేవ

3. తేర్అఱ్ఱుందూర్‌లో చక్రాలు సగం భూమిలో కృంగినట్లుండుట

4. తిరుక్కుడంద్దైలో ఉత్థానసాయి; సూర్యరథ గర్భగృహం; లక్ష్మీనారాయణస్వామి, ఉత్తర దక్షిణ ద్వారములు; మామాంగం; తిరుమంగై ఆళ్వారుకు మోక్షవుత్సవం

5. తిరువిణ్ణగర్ – ఉప్పులేని ప్రసాదం.

6. తిరుక్కణ్ణపురం – శౌరి అలంకారం – మునియోధర పొంగలి

7. తిరునగరి – తిరుమంగై ఆళ్వారుల జన్మదిన మహోత్సవం, వేడుపరి మూలవరుల పీఠంలో పంచాచార్యులు, స్వామి

8. తిరునఱైయూర్ – రాతి గరుడసేవ; తాయర్, పెరుమాళ్ళకు – ఎదురుగా మధ్యలో ద్వజస్తంభం

9. తిరుమణిమాడక్కోయిల్ – తిరునాంగూరు 11. గరుడసేవలు – తై అమావాస్య మరుదినం.

10. తిరుమాలిరుం శోలై – పఞ్చాయుదములతో సేవ, చిత్తిరతిరువిழா తొట్టి తిరుమంజనం; స్వర్ణవిగ్రహం, వెండి విగ్రహం; నూపురగంగ

11. తిరుక్కోట్టియూర్ – స్వామి తిరుమన్త్రం వెదజల్లిన స్థలం తిరుక్కోట్టియూర్ నంబి తిరుమాళిగై

12. శ్రీవిల్లిపుత్తూరు 3 ద్వజస్తంభములు, అకార, ఉకార, మకారములకు. మకార ద్వజస్తంభములో శ్రీరామానుజస్వామి వుండుట, నీరాట్టం, ముత్తుకురి. సవరంతో తిరుమంజనం; తిరుప్పావాడై; హిందూదేశ చిహ్నరాజగోపురం; ఎత్తైన రథం. అకార, ఉకార, మకార సేర్తి మొదటి అట్టపై క్రింది భాగములో వున్నది. ఎల్లప్పుడు వుండుట. 5 గరుడ సేవలు; ఒకతాయార్ ఇద్దరు పెరుమాళ్ళతో ఆళ్వారు పరమపద వుత్సవం రెండు పర్యాయములు ఒకేరోజు జరుగుట.

13. తిరుక్కురుగూరు – చింతచెట్టు, 9 గరుడసేవలు; 24 పోర్వలు తత్వాలు విడదీయుట. ప్రతి నెల నాలాయిరం శాత్తుమర.

14. వానమామలై ఏకశిలలో 9 విగ్రహములు మూల విరాట్‌లు చెక్కియుండుట 180 కె.జి. నువ్వుల నూనె, తై అమావాస్యకు అభిషేకం. బంగారు రథం; శఠారిలో నమ్మాళ్వారు విగ్రహం వుండుట. వానమామలై తైలంబావి.

15. తిరుక్కురుంగుడిలో స్వామికి రాతి సింహాసనం. నంబాడువాన్ చరిత్ర నాటకం

16. తిరుక్కోళూరు మధురకవి అవతారస్థలం వైత్తమానిధి క్రింద నవరత్నరాసులుండుట.

17. తిరువనంతపురం 3 వాకిళ్ళసేవ; తై అమావాస్యరాత్రి లక్ష దీపాల వుత్సవం

18. తిరువహీంద్రపురం – ఆదిశేషభావి. పెరుమాళ్ళకు మూడవ నేత్రం.

19. తిరుక్కోవలూరు మతంగ మహర్షి ఆశ్రమం

20. శ్రీ విష్ణుకంచి గరుడసేవ, శేర్తి; దశమిమాలె; పగల్‌పత్తు ఆళ్వారుల, ఆచార్యుల 18 మంది శేర్తి, నమ్మాళ్వారు మనస్సుకు ఉపదేశముద్ర; తిరుమంగై ఆళ్వారు చేతిలో నిధి; కొరత్తి వేషం. 16 చేతుల చక్రత్తాళ్వాన్; షట్‌కోణం దాని మధ్యలలో ద్వాదశ పెరుమాళ్ళతో అష్టభుజ సుదర్శన మూర్తి; జగడాల బావి; సాలక్కిణరు; 200 తెంగల శ్రీ వైష్ణవ స్వాములతో దివ్యప్రబందగోష్టి. పూదత్తాళ్వార్ మనస్సుకు జ్ఞానముద్ర

21. తిరువిడవెందై – నిత్యకల్యాణ పెరుమాళ్ళకు బుగ్గ చుక్క.

22. తిరువల్లిక్కేణి – శ్రీ వేఙ్కటకృష్ణుని మీసం; శ్రీ పార్థసారథికి బాణముల గుర్తుతో తిరుముఖమండలం సేవ. కుటుంబముతో సేవ. 40 చత్రములతో మణవాళ మామునులశాత్తుమర. గరుడ, ఏనుగు, గుఱ్ఱపు వాహనములతో ఏచ్చుల్ సేవ; 37 దివ్యమంగళ విగ్రహములకు ఒకే చోట ఒకే సమయములో శేర్తి. తిరువారాధన గోష్టి.

23. తిరుఘటికై – చోళ సింహపురం గిరిప్రదక్షిణం; చిన్నకొండలో శఙ్ఖచక్రధర యోగాఞ్జనేయ స్వామి.

24. తిరుమల – గరుడసేవ, (మూలవరుల ఆభరణములతో, ఆండాళ్‌మాలతో నవచత్రములతో జగజ్యోతివలే సేవ;) ఆనివరై ఆస్థానం; వెండి రథం, బంగారు రథం; అప్రదక్షిణం; మామిడిచెట్టు; లడ్డు వడ.

25. శింగవేళ్‌కున్రం – ఉక్కు స్తంభం; 10 హస్తములతో వుత్సవర్లు. నవనారసింహులు

26. అయోధ్య – శ్రీరామ జన్మభూమి.

27. సాలగ్రామం – పెద్దసుదర్శనరేఖల సాలగ్రామం. 108 గోముఖధార

28. బదరీకాశ్రమము – ఆచార్య శిష్యలక్షణసేవ; జ్యోతి దర్శనం; ఉష్ణగుండం

29. గోమతి ద్వారక – ఎడమ ప్రక్క శఙ్ఖ చక్రములుండుట

30. వడమధురై – శ్రీ కృష్ణజన్మ స్థానం జైలు (కారాగారం)

## అభిమానక్షేత్రముల విశేషములు

1. శ్రీ ముష్ణము– స్వయం వ్యక్తవరాహస్వామి

2. తిరునారాయణపురం – వైరముడి; తాయార్ల పుష్పవతి వుత్సవం; శెల్వపిళ్ళై తిరువడి మద్యబీబినాంచారు; శ్రీ రామానుజులవారికి రెండు చేతులలో పవిత్రం; రామానుజ జయంతికి దశావతారసేవ; అకార, ఉకార, మకారములతో రథోత్సవం. అష్టాక్షరీ మణ్డపం;

3. రాజమన్నారు కోవిల వెణ్ణెత్తాళికోలం; పఞ్చముఖ ఆంజనేయ -స్వామి వాహనం; గండబేరుండ వాహనం; ఋష్యమూక పర్వతవాహనం; గోవర్ధన గిరి వాహనం; 16 చక్రముల రథం; తెప్పవుత్సవం; కోమటిశెట్టి అలంకారం; శ్రీ ఆండాళ్ అలంకారం; కార్తిక స్తంభం 54 అడుగుల ఎత్తు; నమ్మాళ్వారులకు 3 సార్లు మోక్షం; ఒక చెవిలో కమ్మలు; ఒక చెవిలో తాటాకు; ఏక వస్త్రం; సంతాన గోపాలకృష్ణుడు.

4. మంగళగిరి:– పానకం త్రాగుట

5. సింహాచలం:– ఒలుపులు సేవ

6. జగన్నాథం:– 3 మూలవిరాట్‌లకు 3 రథముల యాత్ర

7. శ్రీ పెరుంబూదూరు:– తానుగందతిరుమేని, సర్పగతి; వయ్యాళి; 74 సింహాసనాధిపతులున్న అవతార స్థలం; స్వామి జన్మదినశాత్తుమర; రామానుజ క్రతు స్తంభం. 108 స్వామి చరిత్ర చిత్రములు; గాయత్రి మణ్డపము;

8. గోవర్ధనం:– పర్వతశిఖరసేవ. గోవర్ధనగిరిధారి శ్రీహస్తం.

9. మిథునసాలగ్రామం:– స్వామితిరువడి; శ్రీపాదతీర్థం; వడుగనంబిసేవ

10. భద్రాచలం:- శ్రీరాములవారికి చతుర్భుజం శఙ్ఖచక్రములతో సేవ సీతారామకల్యాణం, రామకోటి స్తంభం; రామకోటిగది.

11. మధురాంతకం:- శ్రీరామానుజలువారికి చక్రాంకనము అయిన ఏఋ. ఇలా అన్ని సేవించాలి. కనుల పండుగగా, ఈ మాంసపుకన్నులకు పట్టిన తీటవదలిపోయేటట్లుగా చూడాలి. చెవులకు పట్టినబూజు వదలి పోయేటట్లు దివ్యప్రబంధగానం వినాలి. నోటిలో నాలుక పవిత్రమగునట్లు రంగా, అழగియమణవాళా, గోవిందా, వరదా, శెల్వా, పార్థసారథి; ఆండాళే, ఆళ్వార్, రామానుజ అని గట్టిగా పలికి, సన్నిధిలో పెరుమాళ్ తాయార్ ఆళ్వార్లు ఆచార్యులు ఆరగించిన ప్రసాదం స్వీకరించాలి. భాగవతుల ఉచ్ఛిష్టం. మహా ప్రసాదమని తినాలి. అన్ని దివ్యదేశములలో సర్వవిద కైంకర్యం చేస్తూవుండాలి.

దివ్యదేశయాత్ర చేయువారు పాటించవలసిన ముఖ్య నియమములు.

1. ఆ దివ్యదేశచరిత్ర ముందు చదవాలి. ఆ దివ్యదేశపాశురాలు ఏవి అని తెలుసుకొని అర్థం తాత్పర్యం చదివి ఆనందించాలి. ఆహా ఆ పెరుమాళ్ళను ఆళ్వారు ఎలా అనుభవించారు. అవన్ని మనం అనుభవించాలి అని ఉవ్విళ్ళులూరుచుండాలి.

2. సన్నిధికి మనవల్ల అయిన కించిత్కారం, వత్తులు, నెయ్యి, ముగ్గుపిండి అముదుపడి, (బియ్యం) పప్పులు, చందనం, తులసి, పసుపు, కుంకుమ, డ్రైప్రూట్సు, తిరుమణ్‌కోపులు, శ్రీ చూర్ణం, సంభావనకు చిల్లరలు, అన్ని ఎత్తుకుపోవాలి. అన్నివీలుకాకపోయినా వీలయినంత ఎక్కువ ఎత్తుకు పోవచ్చును.

3. బాగా శ్రీవైష్ణవసాంప్రదాయకం తెలిసిన వారిని కూడా పిలుచుకు పోవడం విశేషం. ఒకదివ్య దేశానికి పోవాలి అని శ్రియఃపతి మీకు సంకల్పం కలిగించినంతనే మీ మీద అభిమానం వున్నవారికి చెప్పి, అనుమతి ఆశీర్వచనం పొందాలి. మీ ఆచార్యులకు తెలిపించి నియమనం పొందాలి వారు మీవూరిలో లేకున్నా, తెలిపించను వీలు కాకున్నా, మనస్సులోనే విన్నవించి నియమనం పొందినట్లు భావించాలి.

4. ఆకాలంలో సాలగ్రామాలు విగ్రహాలు కూడ తిరువారాధనకు ఎత్తుకు వెళ్ళేవారు కాని ఇపుడు అందుకు తగ్గ సౌఖర్యంలేదు కాబట్టి మీ గృహ

తిరువారాధన పెరుమాళ్ళును కలరుఫోటో తీయించి 4"x6" సైజుది లామినేషన్ చేయించి, కూడా తీసుకువెళ్ళండి. వెళ్ళేముందురోజు, మీర్రు మీవూరి ప్రతిరోజు గోష్టితో అన్వయించే సన్నిధియో/మందిరమో/తిరుమాళిగెయో వెళ్ళి అచటి పెరుమాళ్ళకు గోష్టికి చెప్పినియమనం తీసుకోవాలి; బయలుదేరేటప్పుడు మీ తిరువారాధన పెరుమాళ్ళతో స్వామి అన్ని చోట్లలో వుండేది నీవే, అయినా నీ వుత్సవాదులు సేవించాలి అన్ని. నీవు పొమ్మంటే దాసు వెళుతున్నాను నీవు దాసుణ్ణి తీసుకొనిపో. అన్ని సేవించపెట్టు అని విన్నవించాలి. లగేజు ఎక్కువ అగునని విసుగు చెందక నాలాయిర గ్రంథాల్ని కూడా ఎత్తుకు పోవాలి. ఆ క్షేత్రవుత్సవాదులు 13/ 18/24 రోజులలో ఒక పర్యాయం నాలాయిరం సేవించాలి.

5. ఏ వుత్సవానికి అయినా అంకురార్పణం మొదలు విడాయితి (శ్రమపరిహార) వుత్సవం వరకు వుండాలి. వీలయినంత ఎక్కువ సమయం సన్నిధిలో గడపాలి. ఇంకేమి జరుగును అని ఆవూరిలో బాగా సాంప్రదాయం తెలిసిన వాళ్ళని అడిగి అడిగి అన్ని గమనించి సేవించాలి. చూచినదన్ని టైంతో సహా వివరంగా దినచర్య (Dairy) వ్రాయలి. కడపటి కాలంలో నెమరువేయుటకు/ఇంక ఎవరైనా వెళ్ళాలన్నా వారు అన్ని సేవించుటకు వుపయోగపడును. సన్నిధి ప్రసాదాలు తినే, కాలం వెళ్ళబుచ్చాలి. బాట్రిలైటు మన వద్దనే వుంచుకొని వుండాలి.

6. ఉల్లిపాయలు, తెల్లపాయలు, కామోద్రేక పదార్థలు మునగకాడలు, గోంగూర ఇలాంటివి తినకూడదు. హోటళ్ళు, సినిమాలు, మార్కెట్లు, పేకాట, దాయాలు, జగడములు పనికిరావు. కడుపుకు సగం ఆహారమే తినాలి. అపుడే రోగములు, నిద్ర, కామం, రాదు. అన్ని సేవించ గలుగుతాము. సన్నిధిలో ప్రసాదములు తినిగోడలకు పూయరాదు. చేతిరుమాలు కాని పాతబట్టకాని పెట్టుకొని దానికి తుడుచుకోవాలి. (గట్టిగామాట్లాడకూడదు. నవ్వకూడదు సన్నిధిలో అర్చక పరిచారకులను ద్వేషించుట, తప్పులు పెట్టుట, తిట్టుట, కూడదు ఎక్కువగా మౌనవ్రతం పాటించాలి. ఇవన్ని చాల ముఖ్యంగా పాటించాలి.)

ఒకవేళ ద్రవ్యం లేకనో, ద్రేహ అసక్తత చేతనో, యాత్రవెళ్ళుటకు వీలుకాని సంసార బంధనముచేతనో చివరి కాలములో ఎచటికి వెళ్ళుటకు

వీలుకానప్పుడు ఇరుప్పిడం వైకున్ఠం, వేజ్ఞడం అని ఇదివరకు మీరు సేవించిన దివ్యదేశాలు, ఆ వుత్సవాదులు, దివ్యప్రబంధాలు స్మరిస్తూ, అయ్యో ఇపుడు పోలేకపోతిమే, అని చింతించుచూ, జరిగినవి చూచినవి విన్నవి సద్విషయములను నెమరువేస్తూ, కూవికొళ్ళుంకాలం ఇన్నుం కురుగాదో (పరమపదంచేరే సమయం ఇంకా ఆసన్నం కాలేదా) అని తలుస్తూ ద్వయం అర్థముతో అనుసంధానం చేస్తూ, దివ్యప్రబంధ వ్యాఖ్యానాలు చదువుతూ వీలయితే తెన్నాచార్యస్వాముల కాలక్షేప శ్రీసూక్తులు వింటూ భగవద్ భాగవత ఆచార్య గుణగణములను కీర్తించుతూ గడపాలి. అయితే ఈ పద్ధతి ఎచటికి వెళ్ళను వీలుకాని వారికి మాత్రమే సుమా. వీలయినంతవరకు దివ్యదేశయాత్రవెళ్ళాలి.

ఈ ప్రధాన వూరులో వుండి ఈ చుట్టు ప్రక్కన సన్నిధిలు సేవించవచ్చు

1. చెన్నై తిరువల్లిక్కేణి నుండి మైలాపూరు, తిరునీర్మలై, మహాబలిపురం, తిరువిడవెందై, తిరునిన్రవూరు, తిరువళ్ళూరు, పూనమల్లి, తిరుమళిశై, నజరత్‌పేట, శ్రీ పెరుంబూదూరు, మధుర మంగలం, శ్రీ వేఙ్కటేశమందిరం గీతామందిరం, గోవర్ధనమందిరం, అష్టలక్ష్మికోవిల.

2. కంచి నుండి అష్టభుజం యథోక్తారి, తిరువేళుక్కై, తిరుత్తణ్కా పాడగం నీరగం కారగం కార్వానం, మొత్తం 13 దివ్యదేశాలు సేవించాలి.

3. చెంగల్పట్టు – సింగపెరుమాళ్ కోయిల్, ఉత్తరమేరూరు, మలయావూర్ మధురాంతకం

4. విళ్ళుపురం – తిరువహీంద్రపురం తిరుక్కోవలూరు

5. చిదంబరం – శ్రీ ముష్ణం, కాట్టుమన్నారు కోవిల, కురుగై కావలప్పన్ సన్నిధి.

6. శీర్‌గాళి – తిరునగరి తిరువాలి, మణిమాడకోయిల్, తిరువైకున్ద విణ్ణగరం, అరిమేయ విణ్ణగరం, తిరుత్తేవనార్ తొగై, తిరువణ్ పురుషోత్తమం, శెంపొన్ శెయ్‌కోయిల్, తిరతెత్తియంబలం, తిరుమణిక్కూడం, కావళంబాడి, తిరువెళ్ళక్కుళం, తిరుపార్తన్ పళ్ళి. తిరుక్కృత్తైయలూరు మంగమటం, అణ్ణన్‌కోయిల్, వేడుపరిస్థలం తిరుత్తలైచెంగణాణ్మదియం

7. మాయవరం – ఇందళూరు, తేరళ్ళుందూర్,

8. కుంభకోణం – నాథన్‌కోయిల్ (నందిపురవిణ్ణగరం) గూడలూరు తిరువెళ్ళియంగుడి, తిరుక్కణ్ణమంగై, తిరుక్కణ్ణంగుడి, రాజమన్నారు కోవిల వడువూరు, తిరుక్కణ్ణపురం, శేంగణూరు, తిరుమణ్ణంగుడి, చక్రపాణి, కపిస్థలం, తిరునత్తైయూర్ (నాచ్చియార్ కోవిల) తిరుచ్చేఱై (సారక్షేత్రం) (ఉప్పిలి అప్పన్) తిరువిణ్ణగరం (నాగపట్నం) తిరునాగై, తిరుప్పుళ్ళంపూతంగుడి, తిరుఆదనూర్ శిరుపులియూర్, తిరుమళిశై ఆళ్వార్ తిరువరిశు (సమాధి) పెరియనంబి తిరువరిశు – కళ్ళర్ పశుపతికోయిలు వూరిలో

9. తంజావూరు – తిరుక్కండియూర్, తంజైమామణికోయిల్, తంజైఆళ్గినగర్

10. తిరుచ్చి – శ్రీరంగం, తిరువెళ్ళరై (పుండరీకాక్షులసన్నిధి) ఉఱైయూర్ ఉత్తమర్‌కోయిల్, (పురుషోత్తమర్ సన్నిధి, అఖండకావేరి, గుణశీలం, అన్బిల్, అప్పక్కుడత్తాన్.

10. ముసిరి – తొట్టియం వద్ద తిరునారాయణపురం.

11. పుదుక్కోట్టై – తిరుక్కోట్టియూర్ – తిరుమెయ్యం.

12. మధురై – కూడలళ్గర్ అళగర్‌కోయిల్ (తిరుమాలిరుం శోలైమలై) పెరియాళ్వార్ తిరువరిశు యానమలై, తిరుమోగూరు.

13. శ్రీ విల్లిపూత్తూరు – తిరుత్తంగాల్, కాట్టళ్గర్, తిరుఅణ్ణామలై

14. తిరునల్వేలి – ఆళ్వారు తిరునగరి తులైవిల్లిమంగలం, శ్రీ వైకుణ్ఠం వరగుణమంగై, తిరుప్పుళింగుడి, పెరుంకుళం (తిరుక్కుళందై) తెన్‌త్తిరుప్పేరై తిరుక్కోళూరు (వానమామలై) నాంగునేరి, తిరుక్కురుంగుడి, పంచనంబులు రెట్టత్తిరుప్పతి. కారిమారన్‌కోయిల్ (అప్పన్ కోయిల్)

15. రామనాధపురం – దగ్గఱ తిరుప్పుల్లాణి.

16. కన్యాకుమారికి పోయేదారిలో వానమామలై, తిరుక్కురుంగుడి వున్నది.

17. నాగర్ కోయిల్ – దగ్గిఱ తిరువణ్ పరిశారం కొంచెం దూరం తిరువాట్టారు.

18. తిరుఅనంతపురం (త్రివేంద్రం)

19. తిరుచ్చెంగన్నూర్ – (తిరుచిత్తార్) చిత్తార్ తిరువణ్‌వణ్డూర్ తిరువళ్లుందూర్, (తిరువల్లవాయ్) తిరువల్ల, (తిరుఆరణ్‌విళై) ఆరన్‌ముళ (తిరుక్కడిత్తానం) కుడిత్తనం (తిరుపులియూర్) పులియూర్.

20. ఎరణాకుళం – (తిరుమూళ్గిక్కళం) మూళిక్కళం, (తిరుక్కాట్కరై) కాట్కరై, గురువాయూర్.

21. పట్టాంబి స్టేషన్ – తిరువిత్తుక్కోడు, తిరువంజిక్కళం. (కొడుంగలూరు భగవతి)

22. ఎడకుళం – తిరునావాయ్

23. అరక్కోణం (మదరాసు దగ్గఱ) చోళసింహపురం (షోళింగర్)

24. తిరుమల – తిరుపతి, తిరుచ్చానూర్, మంగాపురం, నారాయణవనం

25. అహోబిలం – కడప ఆర్లగడ్డ దగ్గఱ నవనారసింహులు

26. ద్వారక – కాంక్రోలి ద్వారక మూల ద్వారక జయపూర్, ఉజ్జయినీ

27. ఢిల్లీ – మధుర, గోకులం, గోవర్ధనం, బృందావనం. హరిద్వారం దేవప్రయాగ (కండ మెన్నుంకడినగర్) జ్యోతిమఠం, (తిరుప్పిరిది) బదరీకాశ్రమం.

28. లక్నో – వద్ద అయోద్య నైమిశారణ్యం, పుష్కరం

29. నేపాలు – పోక్రా, జోంసోంవద్ద ముక్తినాధ్ సాలగ్రామం జనక్‌పూర్.

30. తిరునారాయణపురం – మిధున సాలగ్రామం, తొండనూరు శ్రీ రంగపట్నం; శ్రావణ బెళగొళ చుంచులకట్ట; శిరంగూర్ ఇంకా వివరం కావలసిన వారు మాకురాస్తే వారికి వివరంగా రాస్తాం.

అస్మద్ గురుభ్యో నమః
శ్రీమతే లక్ష్మీనారాయణాయనమః

# నిత్య తిరువారాధన క్రమము

శ్రీ వైష్ణవ వాగ్రేసరులైన ప్రపన్నులు శ్రీ శ్రియఃపతిని నిత్యసూరులను, ఆళ్వార్, ఆచార్యులకును, తిరువారాధనచేయువిధానము. భక్తులకు సూచన:- ఈ క్రింద వివరించు పాశురములు శ్లోకములు అన్నియూ ఇదివరకు అందరూ ఆచరించుచునే యున్నారు. ఇంకా ఎక్కువమంది ఈ విధానం అర్థం తెలుసుకొని ఆచరించాలి. అని ఈ క్రమమును కంచి ప్రతివాధి భయంకర అణ్ణజ్గరాచారస్వామి, వేళుక్కుడి K.వరదాచార్యస్వామి, వానమామలై ఆస్థానవిద్వాన్. శఠకోపాచార్య స్వామి, కొంజేటి. శేషాచలం జియ్యరుస్వామివారు సాయించిన పాశురములు ఆక్రమము ప్రకారముగా వ్రాయుచున్నాము.

ముఖ్యగమనిక:- తిరువాధన చేయుటకు వీలులేకుంటే, లేదా బయట వూర్లకువెళ్ళినపుడు మన తిరువారాధనపటం ఎదురుగా పెట్టి మానసిక తిరువారాధనం సమర్పయామి అని చేయవచ్చును 1-1-04. అశ్వని. దశమి. గురువారం. ఉ 9.30గం॥ పైగా ఈక్రమం ప్రారంభించండి. అంతవరకు ఈ క్రమాలను పాశురములను కంఠస్థం చేయండి. మనస్సుదా కారణం. మనస్సులో ప్రీతి వుంటే వస్తువులు ఏది లేకున్న పరవాలేదు. ఏమి లేకున్నా మనస్ఫూర్తిగా భక్తిగా ఈ తిరువారాధనక్రమ ఈ శ్లోకాలు పాశురములు సేవించినా చాలు. అని విన్నవించుకుంటున్నాము.

తిరువారాధన చేసేటప్పుడు ఆయాపనులకు తగ్గ శ్లోకాలు పాశురములు సేవిస్తూ చేయాలి. అర్థములు చదువనక్కరలేదు. కాని ప్రొద్దుపోవాడానికి చదివేట ప్పుడు అర్థం చేర్చి చదువవచ్చును. అన్ని పాశురములు కంఠస్థం చేసితే శ్రీఘ్ర ముగా పూజ చేయవచ్చును.

శ్రీ ఆచార్య శ్రీహస్తేన తిరువారాధనం సమర్పయామి, శ్రీ ఆచార్యనియ మనేన తిరువారాధనం సమర్పయామి. మన తిరువారాధన కోయిలాళ్వారు (పెట్టె, లేక అలమర, కిటికి) ముందు మొదటగా దణ్ణం సమర్పించునపుడు (సాష్టాంగ నమస్కారము) స్మరించవలసిన శ్లోకం.

భారతంలో ద్రౌపది చేసిన శరణాగతి శ్లోకం

1. శఙ్కుచక్రగధాపాణి, ద్వారకా నిలయ అచ్చుత ।
గోవింద పుణ్డరీకాక్ష, రక్షమాం శరణా గతిః ॥

4-5-7-6

2. ఏనమాయ్ నిలంకీణ్డ ఎన్నప్పనే కణ్ణా, ఎన్ఱుం ఎన్నై యాళుడై,
వాన నాయగనే, మణిమాణిక్కచ్చుడరే ।
తేనమాంపొళ్లిల్ తణ్శిరీవరమఙ్గలత్తవర్, కైతొళ్లవుఱై,
వానమామలైయే! అడియేన్ తొళ్లవందరుళే..

తా.. శఙ్కమును, చక్రమును, గధను ధరించిన ద్వారకాధీశుడైన అచ్చుతుడు నీవే గోవిందుడు, తామరవంటి నేత్రములు గలవాడా! దాసుడు, దాసురాలు (ద్రౌపతి) నిన్ను శరణుకోరుతున్నాను. నన్ను ఈ ఆపదల (వస్త్రాప హారము) నుండి రక్షించి కాపాడుము.

పా.తా. వరాహమై భూమిని ఎత్తిన, ఓ నాస్వామి కృష్ణా! ఎల్లప్పుడు నన్ను రక్షించి పరిపాలించే వైకుణ్ఠనాయకా! మణిమాణిక్యరత్నముల వంటి నిర్మల జ్యోతీ ! తేనె ! మామిడితోటలు గల చల్లని శిరీవరమంగల నగరమున నివసించువారు సేవింపవేంచేసి వున్న శ్రేష్ఠమైన వానమామలైయే తోతాద్రినాథా! దాసుడు (నమ్మాళ్వారు) నమస్కరింప వేంచేసి కృపజేయుమా.

3. మీ తిరువారాధన పెరుమాళ్ళకు, మీ హృదయమందలి ఆత్మని చూపించునట్లు కుడిచేతిని వుంచి ఈ క్రింది పాశురం విన్నవించాలి.

4-7-2-9

3. ఎన్తిరుమగళ్శేర్,మార్బనే ఎన్ఱుం, ఎన్నుడైయ, ఆవియే ఎన్ఱుం,
నిన్తిరువెయిత్తాల్, ఇడందునీకొణ్డ, నిలమగళ్, కేళ్వనే ఎన్ఱుం,
అన్ఱువురువేళ్లుమ్, తళ్లువి నీకొణ్డ, ఆయ్ మగళ న్బనే ఎన్ఱుం,
తెన్ తిరువరంగం, కోయిల్ కొణ్డానే, తెళిగిలేన్ ముడివు, ఇవళ్ తనక్కే.

తా.. నా లక్ష్మీ చేరిన వక్ష స్థలము గలవాడా అనును, నా ప్రాణమా అనును, నీ పవిత్ర కోరదన్తములతో, ఎత్తిన భూమికి భర్తా అనును, ఆనాడు ఏడు ఎద్దుల మదమణచి నీ స్వాధీనం చేసుకొని నప్పిన్న పిరాట్టికి ప్రీతి అయినవాడా అనును అందమైన దక్షిణ శ్రీ రంగమున శయనించిన ఓ శ్రీ రంగనాథా! ఈ (ఆత్మకు) ముగింపు ఏమి? (అంటే ఎపుడు అంగీకరించెదవు)

తిరువారాధన ప్రారంభించుటకు మొదటగా, పెరుమాళ్ళకు ఎడమ

ప్రక్కగా వున్న దీపాన్ని వెలిగించాలి (ఒక దీపమే చాలు. లేదా మాకు రెండు దీపాలు వెలిగించుట అలవాటు అని కొందరు అందురు. ఆ రెండు దీపాలు వెలిగించుట అలవాటు కలవారు ఆ పెరుమాళ్ళకు కుడిప్రక్కవున్న దీపం లక్ష్మీతో సమానము. ఆ దీపం వెలిగించి దానికి కుంకుమబొట్టు పెట్టాలి అంతే. అందు నుండి కర్పూరం గాని, చేతి దీపంగాని, అగరువత్తులు గాని వెలిగించరాదు. అలా చేస్తే లక్ష్మీనోటిలో కర్పూరం అగరువత్తులు పెట్టినట్లు అగును. పెరుమాళ్ళకు ఎడమప్రక్కన వున్న దీపములోనే అన్ని వెలిగించవలెను. సూచన – సన్నిధిలలో గమనించితే అన్నిచోట్ల పెరుమాళ్ళకు ఎడమప్రక్కనే దీపములు వుండును.)

ఈ క్రింది పాశురము అనుసందానం చేస్తూ దీపం వెలిగించాలి.

3-1-1

4. **వైయ్యంతగళియా, వార్కడలే నెయ్యాగ,**
**వెయ్యకదిరోన్, విళక్కాగ,–శెయ్య –**
**శుడరాళియాన్ అడిక్కే శూట్టినేన్, శొల్మాలై,**
**ఇడరాళినీఙ్గగవే, ఎన్ఱు.**

తా.. భూమిని ప్రమిదగను, సముద్రమును నెయ్యిగను, ఉష్ణం కలిగించు సూర్యుడు దీపముగను, ఎఱ్ఱని కాంతిగల చక్రమును ధరించినవారి పాదములకే పాశురశబ్దమాలెను సమర్పించితిని. అందుచే అందరూ దుఃఖసముద్రమును సులభముగా దాటవచ్చును.

ఈ పాశురమందు దీపప్రకాశకుని వర్ణించిరని చమత్కారముగా అందురు. సౌఖర్యమును బట్టి శ్రీ రామానుజ, శ్రీ గోదాదేవి, శ్రీ రంగనాథ; శ్రీ వేఙ్కటేశ్వర; శ్రీ వరదరాజ; శ్రీ సంపత్కుమార; సుప్రభాతములు సేవించవచ్చును. అన్నీ అంతా వీలు కాకున్నా మొదటి శ్లోకాలైన చెప్పవచ్చు. సమయాన్ని బట్టి వీలును బట్టి సేవించవచ్చును. తదుపరి తిరుప్పళ్ళియెళ్లుచ్చి, వెనుక కోయిల్ ఆళ్వారు (పెరుమాళ్ళను వేంచేపు చేసి వున్న అలమర, లేక గూడు) వద్ద నిలుచుని ఈ క్రింది పాశురమును సేవించవలెను.

**1 తిరుప్పావై – 16**

5. **నాయగనాయ్ నిన్ఱ, నందగోపనుడయ –**
**– కోయిల్ కాప్పానే ! కొడితోన్ఱుం తోరణ –**
**– వాశల్ కాప్పానే ! మణిక్కదవం, తాళ్తిఱవాయ్,**

ఆయర్ శిఱుమియరో, మిక్కు, అత్తైపత్తై –
–మాయన్ మణివణ్ణన్, నెన్నలే వాయ్‌నేరందాన్
తూయో మాయ్ వందోం, తుయిల్ ఎళప్పాడువాన్,
వాయాల్ మున్నం మున్నం, మాత్తాదే అమ్మా!, నీ–
–నేయ నిలక్కదవం నీక్కు

(ఇది సేవించి 3 సార్లు చప్పట్లు చరిచి తలుపు తెరతీయవలెను)

పా. గొల్లకులమునకు నాయకుడుగా వున్న నందగోపాలుని తిరుమాళిగైకు (శ్రీరంగం) కాపలాగా వున్నవారా (స్వామీ) గరుడద్వజం, మామిడిఆకుల తోరణము గల తిరువారాధన గదికి. కాపలాగా వున్న ద్వారపాలకులారా మణిమాణిక్యములు నవరత్నములుచే పొదగబడిన స్వర్ణద్వారములు (మా హృదయపలకము అనే తలుపులు) తెరువుమా! గొల్లలలోను అజ్ఞానమే వున్న చిన్న (భక్తిలో) మిక్కిలి బాలికలము మేము. (కాలక్షేపముల, వుత్సవముల శబ్దం వినుటకై వచ్చి వున్నాము.) మహా ఆశ్చర్యగుణచేష్టితములు గలవాడైన శ్రీకృష్ణుడు మణులవంటి కాంతి గలవాడు నీలమేఘశ్యాముడు మాకు ముందుగనే ( చరమశ్లోకములో మాశుచః) వ్రాకృచ్చాడు. మేము, వాని నామము సంకీర్తనము చేయుటచే పవిత్రమై వచ్చితిమి. అతనికి మేలు కొలుపులు పాడవలెను. హేద్వారపాలకులారా! ఇపుడు వద్దుపోండి అని మొట్టమొదటగా నీవు వారింపకుము. (ఆ కృష్ణునిపై వున్న ప్రేమచే తలుపులు కూడా ఒక అంచుపై మరొక అంచు వుండి కనీసం చీమ కూడాలోనికి ప్రవేశింప వీలుకాకుండా వున్న) ఆ తలుపులను నీవే తెరువుమా! (అని పార్థించాలి).

గమనిక:– తిరుప్పావై 30పాశురములు సేవించునపుడు మాత్రం ఏలోరెంపావాయ్ చెప్పాలి. ప్రత్యేకముగా తనీ తనీ పాశురములు సేవించునపుడు ఏలోరెంపావాయ్ చెప్పకూడదు. ఉదాహరణకు నీ నేశనిలైకదవం నీక్కు నీజ్ఞాదశెల్వం నిత్తైందు, ఇన్ఱుయాంవందోం ఇరంగు ఇలా పలాకాలిఅని మన పూర్వుల అనుష్టానం.

ద్వారము తీసిన వెంటనే మన తిరువారాధన పెరుమాళ్ళను ఈ మాంసపు కన్నులతో చూచి ఈ క్రింది పా.. 2 సేవించాలి.

శిత్తుంశిఱుకాలే వన్దున్నైసేవిత్తు.

1-1-1

6. **పల్లాణ్డు పల్లాణ్డు పల్లాయిరత్తాణ్డు, పలకోటి నూఱాయిరం,**
**మల్లాణ్డ తిణ్తోళ్ మణివణ్ణా, వున్ శేవడి శెవ్వితిరుక్కాప్పు.**

1-1-2

7. **అడియోమోడుం, నిన్నోడుం, పిఱివిన్ఱి అయిరం పల్లాణ్డు,**
**వడివాయ్ నిన్ వలమార్బినిల్, వాళ్గిన్ఱమఙ్గైయుం పల్లాణ్డు.**
**వడివార్ శోది వలత్తుఱైయుం, శుడరాళ్గియుం పల్లాణ్డు**
**పడైపోర్ పుక్కు ముళ్గంగుం, అప్పాఞ్చశన్నియముం పల్లాణ్డే.**

అని మఙ్గళా శాసనము చేయాలి.

పా.తా.. మానవజీవితకాలం హేలక్ష్మీనారాయణా! నీవు క్షేమముగా పల్లాణ్డు వుండాలి. అదీ చాలదు సుమా! దేవతల జీవితకాలం బాగుండాలి; అదీచాలదు సుమా! అనేక బ్రహ్మల జీవితము కాలం సుఖంగా వుండాలి; అనేక కోట్ల అండముల జీవితకాలం స్థిరముగా వుండాలి. చాణూర ముష్టికులతో మల్లయుద్ధం చేసిన భుజబలపరాక్రముగల మణివర్ణుడా, నీఅందమైన శ్రేష్టమైన, దివ్యమైన ఏర్రని తామరేకుల వంటి రంగుగల రెండు పాదములుకు, దాని చేరికకు సదాకాలం శ్రీ రామరక్ష.

అడియోం పా. తా. నీకు మఙ్గళాశాసనము చేయుటకై ప్రపన్నులైన మేము, మాతో పాటు నీవు ఎడబాడులేకుండేటట్లుగాసంకల్పించు, దానికిరక్ష, నీ అందమైన కుడివక్షస్థలమున నిత్యవాసిగా వెలసి వున్న శ్రీ మహాలక్ష్మికి సదాకాలం రక్ష ; అందమై అత్యంతకోటి సూర్యప్రకాశమై కుడిచేతిలో వున్న షట్ కోణ సుదర్శన చక్రత్తాళ్వానుకు సర్వవిదరక్ష ; యుద్ధకాలంలో నీ అధరామృతము గ్రోలుశ్వేత సత్వ శుద్ధ దక్షిణావర్తశఙ్కంనకు ఎల్లకాలం రక్ష (అని మఙ్గళా శాసనము చెయ్యాలి).

(తిరువారాధన చేయుటకు దాసునికి యోగ్యతలేదని, మా ఆచార్యనియ మనం చేత చేస్తున్నామని, ఇందులో ఏదైనా తప్పులున్నా క్షమించమని, ప్రార్థిం చుటకు ఈ క్రింది శ్లోకములు, పాశురములు. అజ్ఞాన విజ్ఞాపనము).

ఆళవందార్ స్తోత్రం – 22. శ్లో

8. న ధర్మ నిష్ఠోస్మినచాత్మవేది, నభక్తిమాం, త్వచ్చరణారవిందే.
అకిఞ్చనః అనన్యగతిః శ్శరణ్యా, త్వత్పాదమూలం శరణ, మహంప్రపద్యే..

ఆళవందార్ స్తోత్రం –62శ్లో

9. అ మర్యాదః, క్షుద్రః, చలమతి, అసూయ ప్రసవభూః,
కృతఘ్నో, దుఃర్మాని, స్మరపరవశో, వఞ్చనపరః
నృశంసః, పాపిష్ఠః, కథ మహమితో, ధుఃఖజలధే,
అపార దుత్తీర్ణ, స్తవ, పరిచరేయం, చరణయోః.

4-5-1-7

10. అమ్మాన్ ఆழிప్పిరాన్, అవన్ ఎవ్విడత్తాన్, యాన్ఆర్,
ఎమ్మా పావియర్క్కుం, విధివాయ్‌కిన్ఱు వాయ్‌క్కుం కణ్డీర్,
కైమ్మా తున్బం ఒழிత్తాయ్, ఎన్ఱు కైతలై పూశలిట్టేన్
మెయ్‌మ్మాల్ ఒழிందేన్, ఎంపిరానుం ఎన్‌మేలానే..

1అ1

11. అమలన్, ఆదిపిరాన్, అడియార్క్కెన్నై, ఆళ్‌పడుత్త, –
–విమలన్, విణ్ణవర్‌కోన్, విరైయార్ పొழிల్ వేఙ్కడవన్
నిమలన్, నిన్‌మలన్, నీదివానవన్ నీళ్‌మదిళ్ అరఙ్గత్తమ్మాన్, త్తిరు –
–క్కమల పాదం వన్దు, ఎన్ కణ్ణినుళ్ళన ఒక్కిన్ఱదే..

2-1-1-2

12 ఆవియే! అముదే! ఎననినైన్దురుగి, అవరవర్ పణైములై తుణైయా,
పావియేన్ ఉణరాదు, ఎత్తనై పగలుం, పழுదు పోయ్ ఒழிందన నాళ్‌గళ్.
తూవిశేరన్నం, తుణైయొడు పుణరుం, శూழ்పునల్‌కుడందైయై తొழுదు,
ఎన్‌నావినాల్ వుయ్య నాన్ కణ్డుకొణ్డేన్, నారాయణా ఎన్ఱుం నామం..

శ్రీ రంగనాథ స్తోత్రం కడపటి శ్లోకం

13. శ్రీరఙ్గం, కరిశైలం, అఞ్జనగిరిం, తార్‌క్షాద్రి, సింహాచలౌ
శ్రీ కూర్మం, పురుషోత్తమంచ, బదరీనారాయణం, నైమిశం
శ్రీ మద్వారవతి, ప్రయాగ, మథురా, అయోధ్యా గయ, పుష్కరం.
సాలగ్రామ గిరిం నిషేవ్యరమతే, రామానుజోయం మునిః...

నధర్మ – శ్లో..తా. ధర్మనిష్టలేనివాడిని, ఆత్మజ్ఞానము లేనివాడిని, భక్తిలేనివాడిని, ఆకిఞ్చన్యత్వము, అనన్యగతిత్వం, గలవాడిని, హేశ్రియఃపతి నీ అరవిందవంటి పాదములందు శరణాగతిచేయుచున్నాను.

అమర్యాదః – శ్లో. తా.. పెద్దలందు మర్యాదగా మసలు కొనుటకు

చేతకానివాడు; క్షుద్రమైన అలవాట్లు గలవాడు; స్థిరమైన బుద్ధిలేనివాడు; ఎవరినీ చూసిన అసూయచే కుపితుడయ్యేవాడు ; భగవంతుడు, ఆచార్యులవారు, భాగవతులు చేసిన మేలును మరచినవాడు, ధురభిమాని, సరియైన విషయం స్మరించలేనివాడు, కామపరవశుడను భాగవతులను వంచించుటయే స్వభావము కలవాడు, పరులను హింసించుట అనుగుణము కలవాడు, మహాఘోరపాపిని, దుఃఖసముద్రములో మునిగి కొట్టుమిట్టులాడుచుండువాడు, ఇన్ని అవలక్షణము గల ఈ జీవాత్మ నీ పాధములందు నమ్మిక భక్తి కలిగి ఈ సంసారము నుండి ఉత్తీర్ణుడు కావాలని ఆలోచన చింతన కలిగేది ఎన్నటికో తెలియలేదు కదా

అమ్మాన్ – పా.. తా. భక్త రక్షణార్థం వుపకారము చేయుటయే స్వభావము కల హే చక్రధారి ! నీవెక్కడ, ఇక పాపములే కల ఈ అల్పజీవాత్మ ఎక్కడ, చీమనది దాటలేనట్లు వున్న దాసుని, నీకృపా అనే తెడ్డునిచ్చి రక్షించదలచితివి నీ నిర్హేతుకకు అడ్డుపడువారు ఎవరూ లేరు కదా! ఆపదకాలంలో ఆధిమూలమే అని కరి ప్రార్థించినంతనే పరమపదం నుండి సిరికిం జెప్పక అనునట్లు అత్యంత శీఘ్రముగా వచ్చి మఖరిని జంపి కరినిగాచినావు. ఇది తలచి దాసుని చేతులను తలపై వుంచుకొని ఆహా ఏమి కరుణా!, అని పులకాంకితుడనై నీపై నిజమైన ప్రేమ కలిగిన వాడినైతిని. శ్రియః పతియూ అలాగే నాయందు కృప కలిగి కటాక్షించెను కదా!

అమలన్ – పా.తా.. (ఆ శ్రియఃపతి అయిన పెరియ పెరుమాళ్ శ్రీ రంగనాథునికి అనంత కల్యాణగుణములు కలిగిననూ, అందులో ముఖ్యమైన 16 కల్యాణగుణములును తిరుప్పాణి ఆళ్వారు సాయించి వున్నారు. ఆ వివరం) మోక్షప్రధత్వం, జగద్ కారణత్వం; సర్వ ప్రకారోపకారత్వం; సారతమ ఉపకారత్వం; నిత్యనిర్ధోషత్వం, నిత్యసూరులకు నిర్వాహకత్వం; నిత్యవిగ్రహత్వం, శ్రీ వేఙ్కటేశ్వరస్వామిగా దర్శన మొసగే సులభత్వం, సౌశీల్యము; వాత్సల్యత్వము; కైంకర్య ఉద్ధేశ్యత్వం; కైంకర్య సారవత్వం; సర్వవ్యామోహత్వం; పావనత్వం; భోగ్యత్వం, అవ్యాజ ఉధారబావం గల పాదములు నా కన్నులందు హత్తుకొనుచున్నది.

ఆవియే – పా. తా.. స్త్రీలే సర్వసుఖములు కలిగించేవారని తలచి ఇంత కాలం నా జీవితము వ్యర్థపరచుకున్నాను. రెక్కలు గల ఆడహంసలుతో కలిసెడి కావేరినీటిచే చుట్టబడిన తిరుక్కుడందై (కుంభకోణం) ఇపుడు సేవించి, నా నాలుకతో ఉజ్జీవింప నారాయణ అను నామమును ఉచ్చరింప కనుగొంటిని.

(ఈ శ్లోకం పరాశర భట్టరు సాయించినది).

శ్రీ రంగం – శ్లో.తా.. శ్రీ రామానుజులవారు, శ్రీ రంగం, శ్రీ విష్ణుకంచి, తిరుమల, తిరునారాయణపురం, సింహాచలం, శ్రీకూర్మం, శ్రీ జగన్నాథం, బదరీ నారాయణుని, నైమిశారణ్యం, శ్రీ మద్వారక, ప్రయాగ, మధురా, అయోధ్య, గయ, పుష్కరం, సాలగ్రామము అను – 16 దివ్యదేశములలో దిగ్విజయం చేసి వున్నారు.

ఇక పరమ పదంలో వున్న శ్రియఃపతి సపరివారముతోనూ, అన్నిదివ్యదేశ పెరుమాళ్ళతాయార్ల ఆళ్వార్లు ఆచార్యులను ఇచట తిరువారాధనకు వేంచేయ వలసినదిగా ప్రార్థించుట.

14. కూర్మాధి దివ్యలోకాన్, తదనుపణిమయ మణ్డపం, తత్రశేషిన్, తస్మిన్
ధర్మాధిపీఠం, తదుపరి కమలం, చామరం గ్రాహిణిశ్య.
విష్ణుదేవిం విభూషాయుదగణం, ఉఅగం, పాధుకం, వైనతేయం,
సేనేశం, ధ్వారపాలాన్ కుముధ ముఖగణాన్ విష్ణుభక్త్యాన్ ప్రపధ్యే..

15. సవ్యం పాదం ప్రసార్య, శ్రితధురిత హరం, దక్షిణం కుంచయిత్వా,
జానున్యాథాయ సవ్యేతరం ఇతర భుజే నాగభోగే నిథాయ.
పశ్చాత్ భాహుద్వయ ప్రతి భటశమనే ధారయన్ శఙ్కచక్రే,
దేవి భూషాది జుష్టో జనతాం శర్మవైకుణ్ఠనాథః..

1-2-9-2

16. వరుగ వరుగ వరుగ విఙ్గే, వామన నంబీ! వరుగవిఙ్గే,
కరియకుళ్ళల్ శెయ్యవాయ్ ముగత్తు, కాకుత్తనంబి ! వరుగవిఙ్గే,
అరియనివన్ ఎనక్కు ఇన్ఱు నఙ్గాయ్, అఙ్జనవణ్ణా అశలగత్తార్,
పరిభవం పేశ ధరిక్క గిల్లేన్, పావియేనుక్కు ఇఙ్గేపోదరాయే..

కూర్మాది –శ్లో. తా.. శ్రీ వైకుణ్ఠమున కూర్మము (తాబేలు) పై నవరత్న ముల మణ్డపం అందులో ఆదిశేషన్ ధర్మాధిపీఠం, తామరపద్మాసనం ఇరుప్రక్కల చామర కన్యలు వీచుచుండ, శ్రీ మహావిష్ణు, శ్రీదేవి, భూదేవి, నీళాదేవి, సమేతుడై, అనంత, గరుడ, విష్వక్సేనులతో, ద్వారపాలకులతో, (కుముద గణములు) వున్న శ్రియః పతిని శరణు కోరుతున్నాను.

సవ్యం – శ్లో..తా.. శ్రీ మన్నారాయణుడు ఆదిశేషునిపై కూర్చొని కుడిపాద మును కొంచెం పైకి ఎత్తి కుడి హస్తమును మోకాలుపై వుంచుకొని వీరాసనముగా

వేంచేసి యుండ, మరొక కుడి హస్తమున చక్రమును, ఇంకొక ఎడమహస్తమున శఙ్కమును, శ్రీదేవి, భూదేవి, నీళాదేవిల సమేతుడై మరొక కుడిహస్తంను ఆదిశేషు నిపై వయ్యారముగా అలవోకగా వూని చిరునవ్వు మందహాసముతో నిత్యసూరులతో, అష్టద్వారపాలకులతో వున్న హేశ్రియః పతి ! మాపై దయ వుంచి ఆళ్వార్లు ఆచార్యుల సమేతులై వేంచేయవలసినదిగా ప్రార్థించుచున్నాను.

వరుగ – పా..తా.. హే వామనపూర్ణుడా ! ఇటు రమ్ము ; మా కాకుస్థతిలకా రామా! ఇచటికి దయ చేసిరండి. అందమైన నల్లజుట్టు, నీలమేఘశ్యాముడై, ఎర్రని దొండపండు వంటి అధరములు చిరునవ్వు మోము కలవాడై, ఆకర్షనీయుడై సాక్షాత్ మన్మధ మన్మదుడైన శ్రీ కృష్ణా ! ఈ పాపిని మన్నించి ఇటువేంచేయండి. మరెచటికి వెళ్ళవద్దు. ఆ ప్రక్కింటివారు, ఈ ప్రక్కింటివారు. నిన్ను కించ పరుచుటయో! హేళన మాటలు మాటలాడుటయో విని మేము ధరించలేము. హే కృష్ణా వయ్యారనడకలతో ఇటురమ్ము (అని ప్రార్థించండి).

సర్వ మఙ్గళ విగ్రహాయ, సమస్త పరివారాయ శ్రీమతే నారాయణాయ నమః ఇదం ఆవాహయామి. వచ్చిన శ్రీ శ్రియఃపతులను ఆళ్వారు ఆచార్యులందరికి వేంచేయమని ప్రార్థించుట

సర్వమంగళ నిగ్రహాయ సమస్త పరివారాయ శ్రీమతే నారాయణాయ నమః, దివ్య హేమ నవరత్న ఖచిత సింహాసనం సమర్పయామి.

దీనికి పాశురం :– 1– తిరుప్పావై – 23పా.

17. మారిమలైముఱ్ఱంజిల్, మన్నికిడందురంగుం,
శీరియ శిఙ్గం అఱివుత్తు, తీవిழిత్తు,
వేరిమయిర్ పొఙ్గ, ఎప్పాడుం పేర్‌ందుదఱి,
మూరి నిమిర్‌ందు, ముழఙ్గి పురప్పట్టు,
పోదరు మాపోలే, నీ పూవై పూవణ్ణా,
వున్ కోయిల్ నిన్ఱు, ఇంగనే పోందరుళి,
కోప్పుడైయ శీరియ, శిఙ్గాసనిత్తిల్ ఇరుందు,
యాంవంద కారియం, ఆరాయ్‌ందు అరుళ్..

పా॥తా॥ వర్షాకాలము (శ్రావణ, భాద్రపద, ఆశ్వీజ, కార్తిక)న పర్వత గుహలందు, చలికి ముడుచుకొని ధృడముగా శయనించి వుండే శౌర్యము గల సింహము, హేమంత ఋతుముగియగానే, నిద్రమేలుకొని తీక్షణ చూపులు

నలువైపుల చూచి పరిమళము గల జూలును విదిలించి, (దేహమును విఱ్ఱవీగి బద్ధకమును వదలుటకు (వళ్ళు విరిచి) సింహగర్జన చేసి బయలుదేరినట్లు, హే శ్రీ రంగనాథా ! అతసీ పుష్ప వర్ణము వాడా, నీవు అరంగం నుండి సింహగతితో, గజగతి, వృషభగతి, శార్దూలగతులతో మా ఆచార్యుల తిరుమాళిగెకు వేంచేసి, అందమైన, శ్రేష్టమైన, ఉన్నతమైన జయం కలిగించే ఈ సింహాసనమున వేంచేసి మా ఆచార్య నియమనముచే చేయు తిరువారాధన స్వీకరించవలెనని ప్రార్థించుచున్నాను. వేంచేసిన శ్రియఃపతికి (మన ఇంటిలో తిరువారాధనములో వున్నవారే) మంగళహారతి సమర్పించాలి.

దీనికి పా :- 1- తిరుప్పావై -24

18. **అన్ఱు ఇవ్వులగం అళందాయ్, అడిపోత్తి,**
**శెన్ఱు అంగు తెన్ ఇలంగైశెత్తాయ్, తిఱల్‌పోత్తి,**
**పొన్ఱచ్చకటం ఉదైత్తాయె, పుగఴ్పోత్తి,**
**కన్ఱు కుణిలా ఎరిందాయ్, కఴల్‌పోత్తి,**
**కున్ఱు కుడైయాయ్ ఎడుత్తాయ్, గుణంపోత్తి,**
**వెన్ఱు పగైకెడుక్కుం, నిన్ కైయిల్ వేల్‌పోత్తి,**
**ఎన్ఱెన్ఱున్ శేవగమే ఏత్తి, పఱైకొళ్వాన్**
**ఇన్ఱుయాం వన్దోం, ఇరంగు.**

పా.తా.. ఆకాలం (కృతయుగము)న ఈ భూలోకమును కొలిచిన హే వామనా నీ దివ్యపాదములుకు మంగళము (బాగుగా వర్ధిల్లుగాక) ; దక్షిణలంకా రాజ్యమునకు అయోధ్య నుండి నడచి వెళ్ళిన ఓ శ్రీ రామచంద్రా! నీ పిక్కల బలమునకు మంగళం; శకటాసురుని రూపు నశింప జేసిన హే బాలకృష్ణా ! నీ కీర్తికి మంగళం ! కపిద్థాసురు (వెలగపండు) నీపై లేగదూడ రూపములో వున్న వత్సాసురుని నాలుగుకాళ్ళు ఒడిసి పట్టుకొని, గొంతి కూర్చొని పైకి విసిరి వేసిన ఆమడిమలకు మంగళము; గోవర్ధన పర్వతమును గొడుగుగా పట్టి, గోపకులను వర్షభాదలేకుండా కాపాడి, దేవేంద్రునిచే గోవిందా అని బిరుదును పట్టము కట్టుకున్న హే గోవర్ధన గిరిధారి ! గోవిందా ! నీ క్షమాగుణమునకూ, మంగళము. శత్రువులను సమూలముగా నాశనం ఒనరింప, నీ చేతిలోవున్న ఆ బల్లెమునకునూ మంగళము. ఇలా మీకు మీపరివారమునకు సదాకాలం క్షేమం కోరుటయే మాకు పురుషార్థముగా కావలెనని మిమ్ములను ప్రార్థించుచున్నాము, మాపై దయ కలిగి ఇపుడు కరుణింపుమా.

ఇక తిరువారాధనమునకై అర్ఘ్యం, పాద్యం, ఆచమనం, సమర్పించాలి. నిన్న సమర్పించి యున్న పుష్పమును తీసి ఒకవారగా చేర్చవలెను. నిన్నటి పుష్పము ఈ పాశురం అను సందానం చేయుచూ తీయవలెను.

1-1-1-9పా

**19. ఉడుత్తు కళైంద నిన్ పీదగవాడైయుడుత్తు, కలత్తదుణ్డు,**
**తొడుత్త తుళాయ్ మలర్ శూడిక్కళైందన, శూడుం ఇత్తొణ్డర్‌గళోం,**
**విడుత్తదిశై కరుమం తిరుత్తి, తిరువోణ త్తిరువిళావిల్,**
**పడుత్తపైన్నాగణై పళ్ళికొణ్డానుక్కు, పల్లాణ్డు కూఱుదుమే.**

పా॥తా॥ హే క్షీరాబ్ధిశయనా! నీవు ధరించి విడిచిన పట్టుపీతాంబరములను ఈ దాసులము ధరించియూ, నిన్న ధరించిన పుష్పము తులసి ధరించియూ, నీవు ఆరగించిన ప్రసాదమును భుజించి, నీవు ఆజ్ఞపించిన విధముగా నడచుకొను దాసులము, శ్రవణ నక్షత్రమున అవతరించిన ఓ శ్రీ కృష్ణా ! నీకు పల్లాణ్డు పాడుదుము.

విగ్రహములు కాని, సాలగ్రామములు కాని, వర్ణ చిత్రములు కాని, పుష్పము తీసిన తదుపరి తడి బట్టతో తుడిచి శుద్ధము చేయుచూ అనుసందించవలసిన పాశురము. (మనము వాడిన బట్టలు పనికి రాదు. కొత్తరుమాలుగా వుండవలెను. మరునాటికి దానిని వాడవచ్చును).

4-10-2-6

**20. అమరరాయ్ తిరిగిన్నార్ గట్కు, ఆదిశేర్ అనంతపురత్తు,**
**అమరర్ కోన్ అర్చికెన్ఱు, అజ్గు అగం పణిశెయ్‌వర్ విణ్ణోర్,**
**నమర్‌గళో శొల్లక్కేణ్మిన్, నాముంపోయ్ అణుగవేణ్డుం,**
**కుమరనార్ తాదై తున్బం తుడైత్త, గోవిన్దనారే ..**

పా॥తా॥ కుమారస్వామి తండ్రియైన రుద్రుని అన్ని ఆపద సమయముల లోనూ కాపాడిన హే గోవిందా ! నీవు ప్రీతిగా చేరి ఈ తిరువనంతపురమున వేంచేసి వున్నావు. ఇటువంటి గొప్ప దివ్యదేశమున, నీకు అంతరంగ కైంకర్యము చేయుటకు నిత్యసూరులు, వారికి నాయకుడైన విష్వక్సేనులు వేంచేయుచున్నారు. కావున ఓ ఆత్మబంధువులారా! దాసుడు విన్నవించు విన్నపమును ఆలకింపుడు మన మునూ వెళ్ళి ఆ అంతరంగ కైంకర్యంలో పాలు పంచుకొందుము.

ఈ విధంగా మీరు పాశురములు చదువుట వలన ముఖ్యమైన అన్ని

దివ్యదేశములు మీ వంట గదిలో వున్న అలమరకు వచ్చినట్లు అగును. మీరు ఆ దివ్యదేశమునకు పోయి కైంకర్యము చేయకున్ననూ ఈ పాశురములు (చదువుట) సేవించుటచే ఆ యా దివ్యదేశములకు మీరు పోయి కైంకర్యం చేసినట్లు అగును. రెండు విధాలు, అన్ని దివ్యదేశములకు మీరు పోయి కైంకర్యం చేసినట్లు అగును. అన్ని దివ్యదేశాలు మీ పూజగదియే అగును. మీరు అన్ని దివ్యదేశములకు వెళ్ళినట్లు భావనకలుగును. 10 పైసా కర్చు చేయకుండానే అన్ని దివ్యదేశములు సేవించినంత ఫలం కలుగును. కావుననే ఇలాంటి పాశురములు సేవించుతూ తిరువారాధన చేయవలెనని మన పూర్వాచార్యులు నియమించిరి.

మీ తిరువారాధన గది/ వంటగదికాని, వూడ్చుటకు/ చిమ్ముటకు/ తుడుచుటకు సేవించవలసిన పాశురము :– 4-10-2-7.

21. తుడైత్త గోవిందనారే, ఉలగువుయిర్తేవుమత్తుం,
పడైత్త ఎం పరమమూర్తి, పామ్బణై పళ్ళికొళ్వాన్.
మడైత్తలై వాళైపాయుం, వయల్ అణి అనంతపురం,
కడైత్తలై శీయ్క్క పెత్తాల్, కడువినై కళైయలామే..

పా..తా.. నీటి సమృద్ధిచేత చేపలు తిరుగులాడుచున్న పొలములు గల తిరువనంతపురమున ఈ లోకములో వున్న అన్ని ప్రాణుల దుఃఖమునూ, మిగతాలోకములలో వున్న అన్ని దేవతల దుఃఖమును పోగొట్టి, అన్ని లోకములను ప్రళయమునుండి కాపాడి, సృజించిన, పరమశేషి అయి ఆదిశేషపాన్పుపై అలవోకగా యోగచింతన చేయుచూ శయనించిన అనంత పద్మనాభుని ఆ గోవిందుని కోవిల, ఆ ప్రాకారములు చిమ్మకలిగిన వూడవ గలిగినచో, మన పూర్వ జన్మ కృత క్రూర పాపములన్ని క్షణములో తొలగిపోవును గదా.

నీళ్ళు చల్లి అలికి శుద్ధి చేయుచూ ఈ క్రింది పాశురం చెప్పవలెను.
4-7-10-2

22. ఆగుంగొల్ ? అయ్యం ఒన్ఱుఇన్ఱి, అగలిడం ముత్తవుం, ఈ రడియే –
– ఆగుం పరిశు నిమిర్ంద తిరుక్కురుళప్పన్, అమర్ందుఱైయుం,
మాగం తిగழ్కొడిమాడంగళ్ నీడు, తిరువాఱన్విళై,
మాగన్ద నీర్ కొణ్డు తూవి వలంశెయ్దు, కై తొழ్కూడుంగొలో ?

పా.తా.. పెద్ద గొప్ప ఆకాసమును మిన్నునంటు వెలుగు గలకొడి, ఎత్తైన మేడలు దీర్ఘప్రహరీలు (గోడలు) గల తిరువాఱన్విళై దివ్యదేశమున, ఈ లోకము

లంతటిని రెండడుగులచే కొలచి, ఈ లోకములు వేరే దేవతలకు ఎవరికైన సొంతమేమో అని ఎవరూ శంకించకుండా పూర్తిగా కుడిపాదముచే అధోలోకాలను, ఎడమపాదముచే ఊర్ధ్వలోకాలను కొలచి అన్ని లోకములునుతనవే ఇది మొత్తంనావే, అండపిండ బ్రహ్మాండములంతా నావే. ఇందలి అన్ని దేవుళ్ళు అన్ని దేవతలు, చర, అచరములు అన్నియూ నాకే సొంతము అని నిరూపించిన ఓ త్రివిక్రమా! ఆనందముగా అమరికగా నిత్యవాసము చేయుచూ వున్న నీ దివ్యదేశమున ఈ దాసులు, మంచి సువాసన గల నిజమైన గంధపుచెక్కచాది (రుద్ది) తీసిన చందనముతో పరిమళతీర్థం వట్టివేరుతో కలిపి నీ సన్నిధి ప్రాకారమ్మాప్పు చల్లి అలికి శుద్ధి చేసి ప్రదక్షిణం చేసి సాష్టాఙ్గముగా నమస్కరించు భాగ్యం మాకు కూడునా ఇది జరుగునా? ఇలా మమ్ములపై అనుగ్రహించి కృపాకటాక్షము చేసి, నీ దివ్యదేశమును సేవించే భాగ్యము అగునా? (కలిగించుము).

అలికిన వెంటనే బియ్యపు పిండితో ముగ్గు పెట్టాలి. (రంగోలి). పెరుమాళ్ళ పీఠం క్రింద తామరపద్మంగానీ, ఆదిశేషుడుగాని, షట్కోణంగాని .......ఇలా పెట్టుట విశేషం. చేతకాని వాళ్ళు మామూలు ముగ్గులు పెట్టుచూ ఈ క్రింది పాశురం సేవించాలి. 1–నా. తి –1–1.పా.

23. తైయొరు తిఙ్గళుం తరైవిళక్కి, తణ్ మణ్డలమిట్టు మాశిమున్నాళ్,
అయ్యనుణ్ మణల్ కొణ్డు తెరువణిందు, అழగినుక్కు అలంకరిత్త అనఙ్గదేవా,
ఉయ్యువు మాం గొలో వెన్ఱుశొల్లి, ఉన్నైయుం, ఉమ్బియైయుంతొழుదేన్,
వెయ్యదుఓర్తழల్ ఉమిழ్శక్కరక్కై, వేఙ్కడవర్కు ఎన్నై విదికిత్తియే.

పా॥తా॥ హే మన్మదా! పుష్యమాసము పూరానూ మాఘమాసం శుక్లపక్షమం తయునూ (44. రోజులు ఒక మండలం). (మా శ్రీ విల్లిపుత్తూరున) మా ఆచార్యుల తిరుమాళిగై అయిన నాచ్చియార్ తిరుమాళిగైలో నీళ్ళు చల్లి సన్నటి మెత్తని ఇసుకను (బియ్యపుపిండి) తెచ్చి మండలాకారముగా చిత్రవిచిత్ర రంగురంగుల ముగ్గులు పెట్టి, ఊగ్రమగు సాటిలేని అగ్నిజ్వాలలు ప్రసరింప జేయు చక్రరాజమును, సునాయాసముగా కుడిచేతిలో ధరించిన చక్రధారి అయిన శ్రీ కృష్ణుడే ఈ కలియుగమున శ్రీ వేఙ్కటాచలమున దివ్యముగా స్థిరముగా నెల కొన్నాడు. ఆ వేఙ్కటేశుని చేరుటకై, నిన్ను, నీతమ్ముడైన అనంగుని, కూడా నమస్కరించుచున్నాను. మీరు ఆ శ్రియఃపతికి నాపై ప్రేమ పుట్టించి కటాక్షించేటట్లు చేయుడు అని ప్రార్థించుచున్నాను.

శ్రియఃపతికి దన్తదావనము (పళ్ళుతోముటకు) పాశురం 1-1-1-6

24. కైయ్యుం కాలుంనిమిర్తు, కడారనీర్,
పైయ్యవాట్టి, పశుంశిఱుమంజళాల్,
ఐయ్యనావళ్ళిత్తాళుక్కు, అంగాందిడ
వైయ్యుం ఏళ్లుం కణ్డాళ్, పిళ్ళైవాయుళే.

పా॥తా॥ యశోదాదేవి, తన చిన్నముద్దుల చంటిబిడ్డ శ్రీ కృష్ణునికి, నిద్ర లేచిన వెంటనే కాళ్ళు చేతులు బాగా రుద్ది నిమిరి (మొద్దుబారి పోయి వున్నదని) వెచ్చని నీటితో చిన్న పసుపుకొమ్ములచే అందమైన నాలుకపై గీచి పన్నులను శుభ్రము చేయుచుండగా, ఆ తల్లికి శ్రీ కృష్ణుడు నోటిలో సప్తలోకములను చూపెను. కంచిస్వామి సాయింతురు. మీరు కూడా ఈ పాశురమును స్మరిస్తూ ఆర్తిగా ధంతదావనము చేస్తే, మీకునూ సప్తలోకములును చూపించును.

(నాలుక గీచుటకు) జిహ్వా నిర్లేకనం. 1-1-2-15.పా.

25. నోక్కియశోదై, నుణుక్కియ మఞ్జళాల్
నాక్కువళ్ళిత్తు, నీరాట్టుం ఇన్నమ్బిక్కు,
వాక్కుం నయనముం, వాయుం ముఱువలుం,
మూక్కుం ఇరుందవా కాణీరే, మొయ్కుళ్ళలీర్ వందుకాణీరే..

పా॥తా॥ యశోద శ్రీ కృష్ణుని చూచి సేవించి, పసుపుపొడితో నాలుక గీచి, స్నానం చేయించినది. ఓ ఒత్తైన జుట్టు గల స్త్రీ లారా! మా వాని పై నాలుక, పద్మనేత్రములు, నోరు, దొండపండు వంటి అధరములుపై మందహాసమైన చిరునవ్వు, దీర్ఘకూర్మనాశిక, (ముక్కు) వున్న రీతిని సేవింపుడు మీ జన్మ ధన్యమగును.

పెరుమాళ్ళకు తిరుమఞ్జనము చేయుటకు పురుషసూక్తం. శీక్షావల్లి సేవించవచ్చును. (మగవారైతే సంత చెప్పించుకొని వుంటే) లేకుంటే ఈ క్రింది పాశురం ఒకటి గాని వీలుంటే 10 పాశురములు సేవించవచ్చును 1-2-4-1.

26. వెణ్ణై యళైంద కుణుంగుం, విళైయాడు పుళ్ళుదియుంకొణ్డు,
తిణ్ణెన వవ్విరావున్నై, తేయ్త్తు కిడక్క నాన్ ఒట్టేన్
ఎణ్ణెయ్ పుళిప్పళ్ళమ్కొణ్డు, ఇంగు ఎత్తనైపోదుం ఇరుందేన్
నణ్ణలరియపిరానే! నారణా! నీరాడవారాయ్

పా॥తా॥ హే నారాయణా! శ్రీ కృష్ణా! నీవు శ్రీ హస్తములుతో వెన్నతిని దానిని తిరుమేని పూరా అలముకొని వుండుటచే, ఘమ ఘమ అని వాసన వచ్చుచున్నది. నీవు చిన్న పిల్లవాడుగా ఆడుకున్నావు గనుక వీధిలోని మట్టి అంతా ద్రేహం అలది కంపుకొట్టుచున్నది. ఇలాగే వుండి రాత్రిపడుకున్నావంటే దురదపుట్టి గీరుకొను చుందువు. అలా నీవు శ్రమపడకుండా వుండుటకు నువ్వుల నూనెను పులిక్కాపును తెచ్చి వేచివున్నాను. నన్ను ఏడిపించక వెంటనే స్నానం చేయుటకు రమ్ము

నూతన పట్టు పీతాంబరములు సమర్పించుటకు
(తులసి సమర్పించినా చాలు) పా. 4-4-3-2

27. పూశుంశాన్దు ఎన్ నెఞ్జమే, పునైయుం కణ్ణి ఎనదుడైయ,
వాశగం శెయ్ మాలైయే, వాన్ పట్టాడైయుం అగుదే
తేశమాన అణికలనుం, ఎన్కై కూప్పు శెయ్గైయే
ఈశన్ ఞ్జాలం ఉణ్డు ఉమిళ్దంద, ఎన్దై ఏకమూర్త్తిక్కే

పా॥తా॥ ఓ శ్రీ మన్నారాయణా! నీ తిరుమేనికి అలము చందనము నా హృదయమే! నీకు మాలె సమర్పించుట అనునది నా వాక్కుతో వచ్చు పాశురములే దణ్డగా సమర్పింతును. నీకు సమర్పించు నూతన ఉజ్వలపట్టు పీతాంబరము లునూ నా మనస్సే. నీకు నవరత్నముల సకల ఆభరణములు నా చేతులు జోడించి నమస్కరించుటయే ఈ భూమిని ప్రళయకాలమున మ్రింగి, సృష్టి కాలమున ఉమ్మిన నా స్వామి అద్వితీయ గొప్ప అందమైన రూపము గలవాడు, అందరికి నియామకుడు

పైరుమాళ్ళకు స్వరూపం (తిరుమణ్కాపు) సమర్పించుటకు 4-2-7-1

28. కేశవన్ తమర్ కీళ్మేల్, ఎమర్ ఏళ్ఎళ్పిఱప్పుం,
మాశరిదు పెత్తు, నమ్ముడై వాళ్వువాయ్ కిన్దవా
ఈశన్ ఎన్కరుమాణిక్కం, ఎన్శెంకోల కణ్ణన్ విణ్ణోర్ నాయకన్
ఎంపిరాన్ ఎమ్మాన్ నారాయణనాలే..

పా॥తా॥ (తెన్నాచార్య సాంప్రదాయం వారు ద్వాదశ (12) ఊర్ధ్వ పుండ్రములు మాత్రం ధరింతురు. ఈ 12 నామములు ధరించునపుడు ఈ పదిగం 13 పాశురములు అనుసంధానం చేయుట అలవాటు) (పెరుమాళ్ళ విగ్రహాలుకు గాని పటాలకుగాని, సాలగ్రామములకుగాని ఈ పాశురము చెప్పుచూ తిరమణ్క్కాప్పు ధరింపజేయాలి. మీకు ఎక్కువ సమయం అగునట్లు అయితే 13 పా. చెప్పవచ్చును.)

పా॥తా॥ శ్రీమన్నారాయణుని నిర్హేతుక కృపచే, మా (నమ్మాళ్వారు) ఏడేడు జన్మల పరంపర బంధువులు కేశవుని భక్తులెరి. శాసించే వాడు, నీల రత్నంవంటి వాడు, అందమైన తామరరేకులవంటి నేత్రములవాడు, నిత్యసూరులకు నాయకుడు, మా ఉపకారకుడు, నాకుస్వామి, గొప్ప ఆదిక్యం గలవాడు, వానివలన మా కైంకర్య సంపద వర్థిల్లుచున్నది. మా జీవితం ధన్యత చెందినది. మాకు ప్రపన్న స్వరూపం సిద్ధించినది.

శ్రీ చూర్ణం సమర్పించుటకు పా.. 4-6-10-1

29. ఉలగం ఉణ్డపెరువాయా, ఉలప్పిల్ కీర్తి అమ్మానే,
నిలవుం శుడర్ శూழ் ఒళిమూర్తి, నెడియాయ్ అడియేన్ ఆరుయిరే
తిలదం ఉలగుక్కాయ్ నిన్ఱ, తిరువేఙ్గడత్తు ఎంబెరుమానే,
కులతొల్ అడియేన్ ఉనపాదం, కూడుమాఱు కూఱాయే..

పా॥తా॥ వేఙ్కటాద్రిన వేంచేసివున్న ఓ నా స్వామి! అన్నిలోకములను మ్రింగిన పెద్దనోరు గలవాడా, అవధి లేని కీర్తి గలస్వామి, నిత్యమై వ్యాపించినకీర్తి కాంతితేజోరూపుడా, అందరికంటే గొప్పవాడా, దాసుని పూర్ణప్రాణమా, లోకములకంతటికి తిలకముగా వెలసినవాడా, మా అనాదికాల కులదైవమా, నీపాదారవిందములను, దాసుడు పొందు మార్గము నుడువుమా.
చందనము (గంధము) సమర్పించుటకు పా.1-1-9-4

30. నాఱియశాన్దం, నమక్కిఱైనల్గెన్న,
తేఱి అవళుం, తిరువుడమ్బిల్ పూశ,
ఊఱియ కూనినై, ఉళ్ళేఒడుఙ్గ,
అన్దేఱ వురువినాయ్ అచ్చోవచ్చో, ఎమ్బెరుమాన్ వారా వచ్చోఅచ్చో

పా.తా. హే మాకులస్వామి! పెద్దదై ముసలిది అయిన కుబ్జని పరిమళ ప్రచురమై సువాసనలు వెదజల్లు కోయిల్ శాందు అనునట్లు నీకు (శ్రీకృష్ణునికి) పూయమని కోరగా, ఆమె తెలివిగా ఆమెనే నీ శరీరమంతా అలది, సంతోషింప, ఆమె హృదయమున కలిగిన ఆశను తెలుసుకొని ఆ గూని పోవునట్లు ఆమె గడ్డమును పట్టుకొని పైకిఎత్తి వీపు నిమిర ఆమె గూనిపోయి అత్యంత సుందరవతి అయినది ఆహా ఏమి ఆశ్చర్యము అచ్చచ్చో. (అని అచ్చెరు వొందుచున్నారు.)

స్వర్ణ ఆభరణములు, సమర్పించుటకు (తులసి సమర్పించినా చాలు) పా. 1-1-6-10

31. శెఙ్కమల కృలిల్, శిత్తిదఴ్పోల్ విరలిల్
శేర్తిగఴ్ ఆఴిగళుం. కిఙ్గిణియుం, అరైయిల్ –
– తఙ్గియ పొన్ వడముం, తాళనల్ మాదుళయిన్
పూవొడుపొన్ మణియుం, మోదిరముం కిఱియుం
మఙ్గల ఐమ్బడైయుం, తోళ్వళైయుంకుఴైయుం,
మఖరముం వాళిగళుం, శుట్టియుం ఒత్తిలగ,
ఎఙ్గళ్ కుడి క్కరశే, ఆడుగ శెఙ్గీరై,
ఏఴులగం వుడైయాయ్, ఆడుగవాడుగవే..

పా॥ తా॥ హే కృష్ణా! లేత గులాబిరంగు పద్మముల వంటి పాదముల చిగుళ్ళవంటి వేళ్ళల్లో ప్రకాశించు మెట్టెలును, కాళ్ళకు చిఱుగజ్జలను, నడుమ కట్టిన బంగారు మొలత్రాడును, కాడగల దానిమ్మ పువ్వులవంటి బంగారు నవరత్న ఖచిత హారములను అడ్డిగెలను, పదివేళ్ళకు ఉంగరములును, పగడముల హారమును నడుమకు వడ్డాణము, మంగళకరమైన పఞ్చాయుదము లునూ, భుజకీర్తులును, కర్ణాభరణములునూ, మఖర కుణ్డలములునూ, చెవినపైగా ధరించు బావిలీలు అను చంపసరాలును, నుదుట పాపిట బొట్టును తల సామాన్లు సూర్యుడు చంద్రుడు, అను ఆభరణములునూ, పొందికగా, నెమిలిపించము అమరివున్నవాడా, మా ప్రపన్న కులమునకు రాజా, శంగీరం అనే ఆటను, సకల లోకములకు స్వామి అయిన వాడా నీవు ఆడుము. హే, సర్వేశ్వరా! నీవు ఆభరణములు ధరించుటచే దానికి అందము, గౌరవము, గొప్పతనము, పవిత్రము, శ్రేష్ఠం కలిగి అవి నీకు కైంకర్యం చేయుభాగ్యం పొందినది. కదా.

పుష్పము సమర్పించుటకు మాలై, దండ, తులసి మొదలగునవి, కి పా.

1–2–7–1

32. ఆనిరైమేయ్క్కనీపోది, అరుమరుంతావదఱియాయ్,
కానగం ఎల్లాంతిరిందు, ఉన్కరియ తిరుమేనివాడ,
పానైయిల్ పాలైప్పరుగి, పత్తాదార్ ఎల్లాంసిరిప్ప,
తేనిల్ ఇనియపిరానే, శెణ్బగ పూచ్చూట్టవారాయ్.

(మీకు సమయం తీరిక వుంటే 10 పా॥ సేవించవచ్చును.)

ఓ కృష్ణా! ఆవులను మేపుటకు నీవు పోవుచుంటివి, నిన్ను పొందుటకు ఏది మందు (ఔషదము) మరుందుం, మరుత్తవనుం తానే అన్నారు. కదా, దీనినే భీష్ముడు శ్రీ విష్ణు సహస్రనామంలో, భేషజం, భిషక్ అన్నారు. సాధారణంగా వైద్యుడు. ఔషదము కాలేడు, ఔషదము వైద్యుడుగా అవ్వడు. కాని శ్రీ

మన్నారాయణుడు వాడే డాక్టరు వాడే మందు. అనునది శాస్త్రము అలాంటి నీవు అడవులంతా తిరిగి నీ నీలమేనిని ఎండ తీక్షణతకు నల్లగావాడి పోయినది. కుండలోనిపాలు త్రాగితివి అని, నీద్వేషులు నిన్ను పరిహసింప, చేయతగునా, తేనెకంటే భోగ్యమైనవాడ, చంపకపుష్పమును, ధరింపచేతును. ఇదివాడిపోక మునుపే వచ్చి ధరించుమా

గమనిక:– ప్రసాదములు పదివేల రూపాయలకు చేసినా, వాడు ఒక క్షణం కటాక్షిస్తాడు. అంతే పుష్పములు అలాకాదు. ఈ రోజు ఉదయం ధరించితే సాధారణంగా ఇండ్లలో మరునాటి ఉదయం వరకు ఆ దివ్యమఙ్గళ విగ్రహములు ధరించి యుండును. అన్ని పుష్పములు ఒకసారి సమర్పించినవి, తీసిమరల దానిని సమర్పించతగదు. తులసి అలాకాదు. మొదట సమర్పించి, మరల దానినే తీసి అర్పించవచ్చు. ఒకసారి అర్చన చేసిన పూలు మరల అర్చనకు పనికిరాదు. కాని తులసి ఎన్నిసార్లైనా వాడవచ్చును. తులసి కుళ్ళిపోతేపనికిరాదు. కాని ఎండిపోయినా మరల వాడుకోవచ్చును. కావుననే సన్నిధిలలో అర్పించిన తులసిని ఎత్తుకొని, మరల అర్పింతురు. దానికి దోషంలేదు. కొత్త తులసి వుంటే వాడవలసినది. అది లేనిపక్షంలో వాడిన తులసి మరలవాడుకోవచ్చును. తులసికు మాత్రం ఎన్ని పర్యాయములు ఉపయోగించిన పవిత్రతపోదు. తులసి లేనిదే తిరువారాధన చేయకూడదు అని ధర్మశాస్త్రములు నియమించివున్నది. అసలు తులసియే, దొరకనివారు ఈ ~~బాన్ని అనుసరించి వెండిలో చేయించి దానితో తీర్థసుద్ధి, ప్రసాదశుద్ధి చేసుకుంటారు. వీలుకాని పక్షంలోనే ఇలా చేయాలి సుమా. పెరుమాళ్ళకు మొదట తులసి సమర్పించి తదుపరి మిగతా పుష్పమాలెలు, దండలు, సరాలు చెండ్లు సమర్పించవలెను. ఇదీ నియమం.

ఈ క్రింది 20 రకముల ముద్రలు చూపించవచ్చును.

| | | | |
|---|---|---|---|
| 1. ఓమ్ కిరీటాయ | నమః | 11. ఓమ్ పీతాంబరాయ | నమః |
| 2. ఓమ్ మకుటాయ | నమః | 12. ఓమ్ పట్టబంధవే | నమః |
| 3. ఓమ్ చూడావతంసాయ | నమః | 13. ఓమ్ వనమాలినే | నమః |
| 4. ఓమ్ మఖర కుణ్డలాయ | నమః | 14. ఓమ్ శ్రీదేవ్యై | నమః |
| 5. ఓమ్ పుష్ప కుణ్డలాయ | నమః | 15. ఓమ్ లాంపుష్టై | నమః |
| 6. ఓమ్ చక్రాయ | నమః | 16. ఓమ్ శ్రీవత్సాయ | నమః |
| 7. ఓమ్ శజ్ఖాయ | నమః | 17. ఓమ్ కౌస్తుభాయ | నమః |
| 8. ఓమ్ గథాయ | నమః | 18. ఓమ్ కమలాయ | నమః |
| 9. ఓమ్ ఖడ్గాయ | నమః | 19. ఓమ్ తిరువడిద్వయాయ | నమః |
| 10. ఓమ్ శార్జ్గాయ | నమః | 20. ఓమ్ వైనతేయాయ | నమః |

గమనిక:– ఇవన్ని కొన్ని సన్నిధిలలో అనుష్టానంలో వుంది. మనం దగ్గిఅగా బాగా సేవించాలంటే తిరునారాయణపురం శ్రీరామానుజులవారి సన్నిధిలో ఉదయం 8 గంటలకు విశ్వరూపానికి వుంటే 8.30 గం.. వరకు అగును. అన్ని సేవించవచ్చు. ఇదేకాదు ఇంకా ద్రేహశుద్ధి ముద్రలు, తీర్థశుద్ధిముద్రలు, స్థలశుద్ధిముద్రలు కూడా సేవించవచ్చును.

దర్పణ. (అద్దం) చూపించుటకు. పా. 1-3-7-8

33. కాత్తైపూణుం కణ్ణాడికాణుం, తన్కైయిల్ వళై కులుక్కుం,
కూత్తైఉడుక్కుం అయర్కుం, తన్కోవై శెవ్వాయ్ తిరుత్తుం,
తేఱితేఱి నిన్ఱు ఆయిరంపేర్, దేవన్తిఱం పిదత్తుం,
మాఱిల్ మా మణి వణ్ణన్మేల్, ఇవళ్మాల్ ఉఱుగిన్దాళే.

పా॥తా॥ శ్యామల వర్ణునిపై అత్యంత వ్యామోహితురాలై, వానికి నేను తగుదునా, అని కంఠాభరణము ధరించును. అద్దమున చూచుకొనును. తనచేతి గాజులు ఆడించి శబ్దము విని మురిసిపోవును. వస్త్రములు మార్చి మార్చి ధరించి సొగసును చూచును అయ్యో తగనేమో అని మోహించి మూర్చించును. నిట్టూర్పులు విడుచును. తన దొండపండువంటి పెదవులకు ఇంకా రంగు పూసి, అలంకరించుకొనును. కొంతతడవుకు తెప్పరిల్లి వేయిపేర్లు (శ్రీ విష్ణుసహస్రనామ ములను) ఆ శ్రీకృష్ణ! దైవమే అని వదరును. సాటిలేని శ్రీ కృష్ణునిపై ఈమె పిచ్చెత్తి నట్లు మసలు కొనుచున్నది.

ధూపం సమర్పించుటకు (అగర్వత్తులు/కంప్యూటర్ది/ నిప్పు సాంబ్రాణి) పా. 3 తిరువిరుత్తం – 21 పా.

34 శూట్టునల్ మాలైగళ్, తూయనవేన్ది, విణ్ణోర్గళ్ నన్నీరాట్టి;
అందూపం తఱానిఱ్కవే, అజ్గు,
ఓర్మాయైనాల్ ఈట్టియవెణ్ణై తొడు వుణ్ణపోన్దు, ఇమిల్ ఏత్తువన్కూన్
కోట్టిడైయాడినైకూత్తు, అడలాయర్ తంకొమ్బినుక్కే.

పా॥తా॥ పరమపదమున, నిత్యసూరులు మంచి పరిమళద్రవ్యములచే శ్రీ భూ, నీళా సమేతనారాయణులకు మంగళ స్నానములు సమర్పించి శ్రేష్ఠమైన పీతాంబరములు ఆభరణములు సమర్పించి పవిత్రమైన వాసన పారిజాత, మల్లి, ఎర్రజాజులచే కట్టిన దండలు మాలెలు సమర్పించి, మంచి సుగన్ధ దశాంగ ధూపం ఎక్కువగా సమర్పింప ఆపొగ పరమపదం అంతా కమ్ముకుని వుండ

(ఎదుట ఏమున్నది అనునది కూడా తెలియకున్నంత) అద్వితీయ కృపారస ఆశ్చర్య గుణచేష్టితముగా, మధురలో అవతరించి రేపల్లెకు జని, అప్పుడే పెరుగు నుండి, చిలికిన వెన్నను దొంగలించి తిని, నప్పిన్న పిరాట్టిని పొందుటకై ఏడు మదించిన వృషభముల (ఆంబోతులు) కొమ్ములను పట్టి అదిమి ఆడించిన ఆటలు. అన్ని మాకు సంతసమును కలుగజేసెను. (మరల పరమపదమున దీపం సమర్పించు సమయమునకు) అచట హాజరైరి అని స్వారస్యముగా కంచిస్వామి సాయింతురు.)

ఏక హారతి/ ద్విహారతి/ గండబేరుండహారతి/ అష్టాక్షరీ హారతి/ నక్షత్రహారతి ఇలా ఇంకా ఎన్నో రకములుగలవు ఏదైనాసరే దీపహారతి సమర్పించుటకు పా.

3-2-1

35 **అన్బేదగళియా, ఆర్వమే నెయ్యాగ,**
**ఇన్బురుగుశిన్దై, ఇడుతిరియా,**
**నన్బురుగి జ్ఞానచ్చుడర్విళక్కేత్తినేన్, నారణర్కు**
**జ్ఞానతమిళ్ పురింద, నాన్,**

పా॥తా॥ భక్తిని ప్రమిదగను, శ్రియఃపతిని సేవించాలి అనే ఆతృతను నెయ్యిగాను, ప్రీతిచే కరిగిన మనస్సును వంచివత్తిగాను, ఆత్మను పరిపక్వము పరమభక్తిచేయించి, భాగుగా ఉజ్వలముగా ప్రకాశించు దీపమును, శ్రీమన్నారాయణులకు, జ్ఞానమేద్రవిడమైనది గాన సమర్పించితిని.
కర్పూరహారతి (పచ్చకర్పూరంతో హారతి ఇచ్చుట చాల విశేషం) కి. పా.

3–3–1

36 **తిరుక్కణ్డేన్, పొన్మేని కణ్డేన్**
**తిగళుం అరుక్క నణి, నిరముం కణ్డేన్,**
**శెరుక్కిళరుం పొన్నాళి కణ్డేన్, పురిశఙ్గం కైక్కణ్డేన్**
**ఎన్నాళి వణ్ణన్పాల్ ఇన్రు.**

పా॥తా॥ శ్రీమహాలక్ష్మిని ఈ మాంసపుకన్నులతో చూచితిని. ఈలోకపులన్నిటికి స్వామి అయిన మా సముద్రపు వర్ణము వంటి నారాయణుని సుందర రూపుముతో, ప్రకాశించు సూర్యుని వలె వెలుగువానిని చూచితిని, ఇంకా అతని కుడిచేతిలో యుద్ధసన్నిధుడైన అందమైన బంగారపు చక్రమును సేవించితిని, మరియూ, దక్షిణావర్తశఙ్కంను ధరించిన అందమైన దీర్ఘబాహువైన ఎడమ శ్రీహస్తమును కూడా దాసుని కన్నుల పండుగగా సేవించి ఆనందించితిని.

గమనిక:– మన్త్రపుష్పము చెప్పతగిన యోగ్యత గలవారు కంఠస్థముగా నేర్చుకొని వుంటే విన్నపము చేయవచ్చును. (శుద్ధముగా రెండుచేతులు కడుగుకొని తులసిని రెండు చేతులలో వుంచుకొని అంజలి ఘటిస్తూ నిలుచుకొని పఠించవలెను.) ఇదిరానివారు ఈ క్రింది శ్లోకం, పాశురం, చెప్పినాచాలు.

37 **అహింసా ప్రథమంపుష్పం, పుష్పం ఇన్ద్రియ నిగ్రహం,**
**సర్వభూత దయా పుష్పం, క్షమా పుష్పం, విశేషతః**
**శాన్తి పుష్పం, తపః పుష్పం, ధ్యానం పుష్పం తథైవచ**
**సత్యం అష్ట విదంపుష్పం, విష్ణోఃప్రీతికరం భవేత్॥**

3-1-53

38 **శెన్ఱాల్కుడైయాం, ఇరుందాల్శిజ్ఞాసన మాం,**
**నిన్ఱాల్ మరవడియాం, నీళ్కడలుళ్ ఎన్ఱుం పుణైయాం**
**మణివిళక్కాం, పూంపట్టాం, పుల్గుం అణైయాం,**
**తిరుమాఱ్కు, అరవు.**

యతిరాజ వింశతి 20 శ్లో॥

39. **విజ్ఞాపనం, యదితు మధ్యతు, మామ కీనం,**
**అజ్గీకురుష్వ యతిరాజ, దయాంబు రాశే.**
**అజ్ఞోయం ఆత్మ గుణలేశ, వివర్జితస్య**
**తస్మాద్ అనన్య శరణో, భవతీతిమత్వా॥**

శ్లో॥ తా॥ అహింసా (జీవాత్మలను హింసింపకుండుట, మనుష్యలనేకాదు జంతువులను, క్రిమికీటకములును, నల్లులు దోమలు చీమలునుకూడా చంప కూడదు.) ఇలా వుండుటయే గొప్పమానవధర్మం, ఇది మొదటి పుష్పం; పంచేంద్రియములు కట్టుబాటులో వుంచుకొనుట; జీవాత్మలు ఏదైనా కష్టపడుతుంటే దాని దుఃఖమును పోగొట్టుట; తప్పు చేసిన వారిని మన్నించుట; అన్నిటియందు శాన్తం కలిగివుండుట, శ్రియఃపతిని ఎలాగైనా పొందాలి అని తపన కలిగియుండుట; దివ్యదేశాలను ఆళ్వార్లు ఆచార్యులను భాగవతులను సదా ధ్యానం చేయుచుండుట. ఎల్లప్పుడూ సత్యమునే పలుకుచుండుట. దీనినే పెరియాళ్వారు ఎణ్బగం 8 పూవుంకొణర్ందేన్ అని సాయించివున్నారు. మరొక విశేషార్థం తిరుమలకు సాంప్రదాయంలో (ఆచార్య హృదయం) పుష్పమణ్డపం అనిపేరు. ఏడుకొండలూ, పై 7 పుష్పాలు. కడపటగా చెప్పబడిన సత్యంమైన పుష్పం. శ్రీ వేఙ్కటేశ్వరస్వామి. అందుచే పుష్పమణ్డపం అనిపేరు కలిగినది అని పూర్వాచార్యుల నిర్ణయం.

పా॥ తా॥ మధుర జైలు నుండి వసుదేవుడు శ్రీ కృష్ణుని, వెదురు తట్టలో పెట్టుకొని వచ్చుచుండగా వర్షము కురిసెను. కృష్ణుడు వానకు తడవకుండా

ఆదిశేషుడు గొడుగుగా కైంకర్యం చేసారు. పరమపదంలో ఆసనంగావుండెను. రాముల వారికి పాదుకలుగా వెలసిరి. క్షీరాబ్ధిలో పడకగాను, చదువుకోడానికి మఙ్గళదీపముగాను, శ్రియఃపతికి వస్త్రంగాను, పడుకుంటె ఒరుగుదిండుగా అన్ని విధములుగా కైంకర్యము చేసిరి.

శ్లో॥ తా॥ పరమదయానిధియైన ఎంబెరుమానార్! దాసుని అపేక్షితములను దేవరవారి సమక్షమున ఇప్పుడు సహృదయముతో విన్నపము చేసిన ఈ ప్రబంధమును ఈ మణవాళమహామునులు స్వరక్షణ చేసుకొనే యోగ్యత, ఉపాయాంతర జ్ఞానము లేనివాడు, సాత్వీకులు అంగీకరించుటకు తగిన ఆత్మగుణములు లేనివాడు, ఇటువంటివానికి నేను తప్ప ఇంకెవరూ అంగీకరించరూ అని సహృదయముతో విశాల ఔధార్యముతో, దాసుని దోషములును లెక్కింపక మనలను ఆశ్రయించినాడు కదా అని అంగీకరించ వలసినదిగా ప్రార్థించుచున్నాను.

ప్రతిరోజు చేయవలసిన అర్చన

ఓం కేశవాయ నమః
ఓం నారాయణాయ నమః
ఓం మాధవాయ నమః
ఓం గోవిందాయ నమః
ఓం విష్ణవే నమః
ఓం మధుసూదనాయ నమః
ఓం త్రివిక్రమాయ నమః
ఓం వామనాయ నమః
ఓం శ్రీధరాయ నమః
ఓం హృషకేశాయ నమః
ఓం పద్మనాభాయ నమః
ఓం ధామోధరాయ నమః
ఓం శ్రీకృష్ణాయ నమః
ఓం శ్రీదేవ్యై నమః
ఓం అమృతోద్భవాయై నమః
ఓం కమలాయై నమః
ఓం సాదుసేవ్యాయై నమః
ఓం విష్ణుపత్న్యై నమః
ఓం వైష్ణవ్యై నమః
ఓం వరారోహాయై నమః
ఓం హరివల్లభాయై నమః
ఓం శారఙ్గిణ్యై నమః
ఓం దేవదేవ్యై నమః
ఓం మహాలక్ష్మ్యై నమః
ఓం సర్వాఙ్గసుందర్యై నమః
ఓం భూదేవ్యై నమః
ఓం నీళాదేవ్యై నమః
ఓం గోదాదేవ్యై నమః
ఓం సుధర్శనాయ నమః
ఓం అనంతాయ నమః
ఓం గరుడాయ నమః
ఓం విష్వక్సేనాయ నమః
ఓం రామదాసాంజనేయాయ నమః
ఓం పరాంకుశాయ నమః
ఓం యతిరాజాయ నమః
ఓం వరవరమునయే నమః
ఓం పూర్వాచార్యేభ్యో నమః
ఓం పరమాచార్యేభ్యో నమః
ఓం స్వాచార్యేభ్యో నమః
ఓం అస్మత్పితాయ నమః
ఓం అస్మత్మాతాయ నమః

ఆయా నక్షత్రాల్ని బట్టి విశేషంగా అర్చనలు చేసుకోవచ్చును.

అర్ఘపాద్య ఆచమనం సమర్పించాలి.

(మనకు వీలయినంత, ఫలములు, / డ్రైఫ్రూట్సు, / పంచదార, / పటికబెల్లం, / ఏదైనా పెట్టవచ్చును. అన్నియూ పెట్టవచ్చును. మన ఇష్టం మన సౌఖర్యం అంశచెయ్యాలి అంశకు శ్లోకం.

40. యాప్రీతిర్ విధురార్పితే, మురరిపో కుంత్యర్పితే,
యాదృశి యాగోవర్ధన మూర్ధని, యాచస్సదికే స్తన్యే యశోదార్పితే ।
భారధ్వాజ సమర్పితే, శబరికా ధత్తే అధరే యోషితాం,
యా ప్రీతిర్ మునిపత్నిం భక్తిరచితే, ప్రత్యర్పితాంకురు ॥

యాప్రీతి – తా. విధురుడు నీకు ఎలా ప్రీతిగా ఫలములను సమర్పించెనో, మురారికీ కుంతి ఎలా సమర్పించినదో, గొల్లలు గోవర్ధన పర్వతమునకు సమర్పించిరో, యశోదా నీకు ప్రీతిగా చనుబాలు ఇచ్చినదో, భారద్వాజ మహర్షి, నీకు షడ్రసోపేతముగా, పఞ్చభక్షపరమాన్నములు వడ్డించెనో, ఆచార్య భక్తినిష్ఠగల శబరి నీకు ఫలములు ఎలా వుంచినదో, భక్తివిలోచనమున ఋషిపత్నులు ఎలా నీకు, నీవున్నచోటికి అన్ని తీసుకువచ్చి భక్తిగా సమర్పించిరో, వాటినీ ఎలాగైతే ప్రీతిగా స్వీకరించితివో, అలాగే దాసునిచే నీవు సమర్పించుకున్న ఈ పక్వాన్నములు, ఫలములు అన్ని స్వీకరించు. వారి వలే దాసునికి భక్తియో ప్రేమయో, ఆధరమో, ప్రీతియో, శ్రద్ధయో, ఆచారనిష్ఠయో, ఆచార్యప్రీతియో ఏదీలేకున్ననూ నీవు మాత్రం ఇవి అంతప్రీతిగా స్వీకరింపుమా అని ప్రార్థించాలి.

మంగళ శ్లోకములు లక్ష్మీంచరణ ... మంగళం.. (ఎన్నైనా సరే మన ఇష్టం)

దివ్యప్రబంధసేవ:– ముఖ్యముగా ప్రతిరోజు సేవించవలసినది. శ్రీశైలేశ, తిరుప్పల్లాణ్డు, తిరుప్పళ్ళియెழுచ్చి, తిరుప్పావై, కణ్ణినుణ్ శిరుత్తాంబు, శ్రీరామానుజ నూత్తందాది అంతావీలుకాకపోయిన 1,76,105 పా. సేవించి వీలునుబట్టి సేవించవచ్చును. మొత్తం/మున్నడి – పిన్నడి/ అడివరవు/ సమయాన్ని బట్టి ఓపికను పట్టి సేవించుకోవచ్చును.

తళిగె అంశకు అంశచేయుటకు అర్ఘ్యపాద్య ఆచమనం, స్నానీకం సమర్పించాలి. తళిగై (వంట తయారు కాకుంటే ఇంకా 10 నిమిషములు ఆలస్యమగునట్లైతే అర్ఘ్యంపాద్యం ఇవ్వకూడదు. అర్ఘ్యపాద్య ఆచమన స్నానీకం కాగానే అంశ చెయ్యాలి, ఇది క్రమము తళిగెలు అన్ని తెచ్చిపెట్టిన తర్వాత

అర్ఘ్యపాద్య ఆచమన స్నానీకం సమర్పించాలి. అన్నంలో కొద్దిగా నెయ్యి, పటికబెల్లం వేసిపెట్టాలి. మిగతా అన్ని మీ సౌఖర్యం. నిషద్ధ పదార్థములు పెట్టరాదు.

| | | |
|---|---|---|
| శ్రీమతే నారాయణాయనమః | అర్ఘ్యం | సమర్పయామి |
| ,, | పాద్యం | ,, |
| ,, | ఆచమనీయం | ,, |
| ,, | స్నానీకం | ,, |

అన్ని 3 సార్లు లెక్కన సమర్పించాలి. 5 పాత్రలు / 3 ప్రాతలు / వీలుకాని వారు మానసికముగా సమర్పించవచ్చును.

ఆరగింపు బ్రహ్మగాయత్రి తదంగములు, చెప్పవలెను. తెలియనివారు శ్రీమతే నారాయణాయ నమః అని ఆరగింపు చెయ్యాలి. ఇందులకు పా.

1-3-5-1

41. అట్టుక్కువి శోత్తు పరుప్పదముం, తయిర్వావియుంనెయ్ అళరుం అడఙ్గ –
–పొట్టత్తుత్తి, మారిపగై పుణర్త, పొరుమాకడల్ వణ్ణన్ పొరుత్తమలై,
వట్టత్తడం కణ్ మడమాన్ కన్నినై, వలైవాయ్ పత్తికొణ్డు
కొట్టత్తలైపాల్ కొడుత్తు వళర్కుం, గోవర్ధన మెన్నుం కొత్తక్కుడయే॥

4–6–10–7

42. అడియేన్మేవి అమర్గిన్ఱ అముదే, ఇమైయోర్ అధిపతియే,
కొడియావడు పుళ్ళుడైయానే, క్కోలకనివాయ్ పెరుమానే,
శెడియార్ వినైగళ్ తీర్ మరుందే, తిరువేఙ్గడత్తు ఎమ్బెరుమానే,
నొడియార్ పొழுదుం ఉనపాదం, కాణనోలాదాత్తేనే॥

1–నా–తి.96

43 నాఱునఱుంపొழிల్, మాల్ ఇరుంశోలై నంబిక్కు,
నాన్ నూఱు తడావినిల్ వెణ్ణై, వాయ్నేర్ందు పరావివైత్తేన్
నూఱుతడా నిఱైంద, అక్కార వడిశిల్ శొన్నేన్,
ఏఱు తిరువుడైయాన్, ఇన్ఱువందు ఇవై కొళ్ళుంగొలో॥

1–తిరుప్పావై – 27 పా.

44. కూడారైవెల్లుంశీర్, గోవిందా, ఉన్దన్నై –

– పాడిప్పఱైక్కొణ్డు, యాంపెఱు సన్మానం
నాడు పుగఴుం, పరిశినాల్ నన్గాగ
శూడగమే తోళ్‌వళైయే, తోడే శెవిప్పూవే,
పాడగమే ఎన్ఱనైయ, పల్‌కలనుం యాంఅణివోం
ఆడైయుడుప్పోం, అదన్ పిన్నేపాల్‌శోఱు –
– మూడ, నెయ్ పెయ్‌దు, ముఴంగై వఴివార,
కూడి యిరుందు కుళిర్‌ందు

1–2–4–5

45. అప్పంకలంద శిత్తుండి, అక్కారం పాలిల్ కలందు,
శొప్పడ నాన్ శుట్టువైత్తేన్, తిన్నలురుదియేల్ నంబి,
శెప్పిళ మెన్‌ములైయార్‌గళ్, శిఱుపురం పేశిచ్చిరిప్పర్,
శొప్పడ, నీరాడవేణ్డుం, శోత్తం పిరాన్ ఇంగేవారాయ్.

అటుక్కువి పా..తా.. హే ఆపత్సఖత్వా! పర్వతమువలె అమర్చివున్న అన్నము, బావివలె చేర్చివున్న పాలు, పెరుగు, శ్రీరంగంలో వున్న నెయ్యితొట్టివలే, వున్న నేతిబావి, ముద్దపప్పు, సాంబారు, రసము, తీపి పదార్థములు, కారం పదార్థములు కొండవలే వున్న వెన్న, అనేక ఫలములు, పలసరుకులునూ, అలలు కలిగిన సముద్ర వర్ణము వలే నీలమేఘపుచాయలు గలవాడు గోవర్ధన పర్వతమునకు అంతరాత్మగా వెలసి, అహంగోవర్ధనోస్మి, అని, అన్ని పదార్థములు, అన్నం, పాలు, వెన్న, అంతా క్షణములో మ్రింగిన ఓ స్వామి, ఇంద్రుడు కోపించి పుష్కలావర్తకము అను మేఘమును, పంపికుండపోతగా, రాళ్ళవలే వానను కురిపించగా, పర్వతముపై నున్న ఋషులు చెట్లు జంతువులు మొదలగు వాటికి ఎటువంటి ఆపద రాకుండా ఆ గోవర్ధన పర్వతమునే గొడుగుగా పట్టి ఎడమ చేతి చిటికిన వ్రేలుగోరుపై సునాయాసముగా ధరించి, ఏడురోజులు అహోరాత్రములు అలాగే వుంటివి కదా. శ్రీ కృష్ణా! ఆ పర్వతము క్రింద చేరిన గొల్లలు, వంటలు చేసుకొని భుజించి హాయిగా నిర్భయులై వుండిరికదా. ఇదివరకు ఆచుట్టు ప్రక్కల వున్న బోయలు, గుండ్రని విశాలపు కనులు బేలచూపులు గల విదేయపు లేడి పిల్లలును వలవేసి పట్టుకొని దూది వుండలతో పాలనిచ్చి పెంచుచుండిరికదా. అటువంటి గోవర్ధన పర్వతమును ఎత్తిన హే గోవర్ధన గిరిధారి! ఇంద్రునికి మరల జ్ఞానం కలిగి నిన్ను ఆశ్రయించి మన్నించమని ప్రార్థింప క్షమ అనేగుణము కలవాడు నీవు అగుటచే మన్నింపగా, గోవులను గాచిన వాడా అర్థం వచ్చేటట్లుగా నీకు గోవిందా అని బిరుదు సమర్పించి, గోవింద పట్టాభిషేకం చేసెను కదా! అలా

మా తప్పులను మన్నించి, ఇచట వున్న అన్ని తినుబండారములు నీవు ఇచ్చినదే కావున ప్రీతిగా ఆరగించవలసినదిగా ప్రేమగా భక్తిగా ప్రార్థించుచున్నాము.

అడియేన్ పా.తా. నా వేఙ్కటాద్రిన ప్రియముగా వెలసిన ఓ శ్రీ వేఙ్కటేశా! నిత్యసూరులకు నాయకుడా! శత్రునాశక, గరుడుని ధ్వజముగా కలవాడా! దొండ పండు వంటి అందమైన అధరములు కలవాడా! చిరునవ్వు మందహాసము కలవాడా! నా పాపముల వలన కలుగు దుఃఖమును పోగొట్టు ఔషదమా! దాసుడు నిన్ను చేరి అనుభవించు అమృతమా! ఇటువంటి నిన్ను వదలి అర క్షణమైననూ వుండలేను సుమా! కలలోనూ చూడనోచకున్న సహింపలేను. (ఇచట అముదే అన్నారు. నమ్మాళ్వారుల ఆత్మ గుణములే, శ్రీనివాసునికి అమృతముగా వున్నవని, దానిని స్వీకరించమని తెలుపుచున్నారు. శ్రీ పరాశరభట్టరును, ఒక శ్రీ వైష్ణవుడు పెరుమాళ్ళకు ఏమిచెప్పి ఆరగింపు చెయ్యాలి, అని ప్రార్థింప, అడియేన్ మేవి శొల్లుం అన్నారు)

నాఱుపా.తా. మిక్కిలి పరిమళించు తోటలు తోపులు గల తిరుమాలిరుం శోలై (అఝగర్కోయిల్) లో వేంచేసివున్న పఞ్చాయుద సుందర బాహువునకు నేను (శ్రీగోదాదేవి) నూఱు గంగాళముల (18 కే.జి. వెన్న పట్టే పాత్ర ఒక గంగాళం) వెన్న, నూఱు గంగాళముల పాలు పాయసము, సమర్పింతునని వాకృచ్ఛితిని. ఆ మిక్కిలి సంపన్నుడు. ఇప్పుడు వచ్చి ప్రియముతో స్వీకరించునా త్రిదణ్డి శ్రీమన్నారాయణ రామానుజ పెద్ద జియ్యరు స్వామి సాయింతురు. మీరు చిటికెడు పంచదార కాని రెండు పటిక బెల్లములు పెట్టినాచాలు. మనస్ఫూర్తిగా అన్ని రకముల తినుబండారములు పెట్టినట్లు భావన చేసి శ్రీ గోదాదేవి సాయించినట్లు ఈ పాశురమును సేవిస్తేచాలు ఆ శ్రీ శ్రియఃపతులు పరమ సంతోషముతో స్వీకరింతురు. అచట నీవు ఏ మేమి పెట్టివున్నావని చూడడు. ప్రీతిగా, భక్తితో, అహంకార మమకార రాహిత్యములతో పెట్టితివా అనిదా చూచును. కావుననే గోదాదేవి వాయ్నేర్ందు పరావివైత్తేన్ అంటేనే ఆమెను తన హృదయమున ఐక్యము చేసుకున్నాడు. మీరు కూడా అలాగే సమర్పించాలి అని. కావున శ్రీ జియ్యరు స్వామి నియమనం పాటించవలెను. ఏదిపెట్టినా నేను పెట్టాను ఈ పండ్లు నావి అని తలచవద్దు.

కూడారై.పా.తా. గోవిందా! నీతో చేరము అని విరోధముచేత చెప్పిన శత్రువులును, భుజబలపరాక్రమములతో జయించినవాడా నీవు వున్నతమైన స్థానములో వున్నవాడు మేమో అత్యంత నీచులము, స్వభావము చేతనూ,

స్వరూపముచేతనూ అత్యల్పులము. అను ఆళ్వార్లనూ, భక్తులునూ, నీ సౌశీల్య, సౌలభ్య, వాత్సల్య, కృపాగుణములతో జయించినవాడా నిన్ను స్తుతించి మేము ఫలమును సన్మానము పొందాలి. అది ఎలాంటి సన్మానం అంటే అబ్బ! పలానావారికి ఆశ్రీమన్నారాయణుడు ఎలా కటాక్షించెనో అని వేనోళ్ళ సదాకాలం పొగిడేటట్లుగా వుండాలి. నీవు మాకు హస్తాభరణమైన అంజలి, భుజ ఆభరణమైన తప్త చక్రాంకనము, కర్ణాభరణమైన రహస్యత్రయ మంత్రోపదేశం, అన్నిటికన్నా శ్రేష్ఠమైన ఆచార్య ప్రతిపత్తి అనే ఆభరణము, పాదములకు దివ్యదేశ యాత్ర ఆచార్యుల, భాగవతుల తిరుమాళిగెలకు వెళ్ళే సన్మార్గదారి అనే పట్టెడలు ఇలా అనేక సద్విషయములు అనేవి మాకు కలుగ జెయ్యి. మీరు ధరించి విడచిన పట్టు పీతాంబరములను మాకు ధరింపజెయ్యాలి. మీరు ప్రీతితో ఆరగించిన మంచి ఆవుపాలు ఆవునెయ్యితో పటికబెల్లం వేసిన చక్కెర పొంగలి. మోచేతులవరకు స్రవించు నెయ్యిని గల పాలసాదం. నీవు లక్ష్మీ ఆళ్వార్లు ఆచార్యులందరూ ఆరగించిన శేష ప్రసాదము మేము స్వీకరించి సుఖింపవలెను. ఇదియే మా కోరిక.

అప్పం పా.తా. గోదుమ పిండితో చేసిన తీపి అప్పములు, మొక్కజొన్నల చిత్తుంట, బెల్లం పాలతో కలిపి చక్కగా పక్వము చేసిన అన్నం. నీవు ఆరగించుటకు పెట్టి వున్నాను. ఇవన్ని నీకు ఆరగించవలెనని ప్రీతివుంటే, చిన్న కన్నియలు నీ తిరుమేని అసహ్యతను చీదరించుకుంటున్నారు. కావున నీవు చక్కగా శీఘ్రముగా మంగళ స్నానములు కావించి దాసులచే నమస్కరింప తగిన ఉపకారకా! ఇటువేంచేయవలసినదిగా ప్రార్థించుచున్నాను. ఇలా ఇన్ని విధము లుగా ప్రార్థించవలెను. ఇంకా అనేక పాశురములున్నవి. సేవించవచ్చును. మీ సౌఖర్యం తదుపరి అర్ఘ్య, పాద్య, ఆచమన, పాదప్రక్షాళన సమర్పించవలెను.

తమలపాకులు పట్టి (విడం, శురుళముదు, తాంబూలం) సమర్పించుటకు

పా. 1-2-3-1

46. పోయ్‌ప్పాడుడై నిన్‌తన్దైయుం, తాళ్‌త్తాన్, పొరు తిఅల్ కంజన్ కడియన్,
కాప్పారు మిల్లై కడల్ వణ్ణా, ఉన్నై తనియేపోయ్ ఎంగుం తిరిది,
పేయ్‌పాల్‌ములై యణ్ణ పిత్తనే, కేశవనమ్బి వున్నై కాదుకుత్త
ఆయ్‌పాలర్ పెణ్ణుగళ్ ఎల్లారుం వందార్, అడైక్కాయ్ తిరుత్తి నాన్‌వైత్తేన్.

తా. ఓ కేశవా! నీపై రక్షకత్వము చూపు తండ్రీ, నీకు చెవులు కుట్టించ ఆలస్యము చేసెను. నీకు చెవులు నొప్పిపుట్టునని, నేనూ కుట్టించనేలేదు.

యుద్ధము చేయుటలో సమర్థుడైన కంసుడు మహాక్రూరుడు నిన్ను కాపాడువారు లేదు, ఓ సముద్రపు వర్ణము కలవాడా! నీవో ఒంటరిగా అడవులలో తిరుగు చున్నావు, నిన్ను చంప, పూతన పాలు త్రాగించ, విషము అనికూడా చూడక మోహించి త్రాగితివికదా, ఇపుడు చెవులు కుట్టింప శ్రీవైష్ణవులు లగ్నం పెట్టించిరి. తిరువాయ్ప్పాడి గోపకులు, గోపికలు అందరూ వచ్చిరి. ఇదో తమలపాకులపట్టి తాంబూలము సిద్ధంచేసివున్నాము స్వీకరించుము.

తిరుప్పావైశాత్తు శ్రీ రామానుజనూత్తందాది 106;107;108; పల్లాండు; సర్వదేశ; తిరుమగళుం; పంగయు; తిరువాడి; ఇంకా ఆయానక్షత్రాన్ని బట్టి వారి వారి వాళ్ళితిరునామములు సేవించవచ్చును.

ఆర్తిప్రబంధము – 1 పా.

47 *వాళ్ళియతిరాశన్, వాళ్ళియతిరాశన్,*
*వాళ్ళియతిరాశనెనవాళ్ళ్తువార్ వాళ్ళియన వాళ్ళ్తువార్*
*వాళ్ళియెనవాళ్ళ్తువార్తాళిణైయిల్ –*
*– తాళ్ళ్త్తువార్, విణ్ణోర్తలై.*

పా॥ తా॥ యతిరాజుల వారికి మంగళం, యతిరాజుల వారికి శుభం, శుభం కలగాలి అని మంగళా శాసనము చేయాలి. అలా ఎవరైతే స్వామికి మంగళా శాసనము ఆశాసింతురో వారి పాదములందు నిత్యసూరులు తలదాల్చి నమస్కరింతురు.

దిష్టితీయుటకు (ఇరుగు దిష్టి పొరుగుదిష్టి మాదిష్టి అన్ని పోవడానికి) పా.

1–2–8–1 కుంభహారతి / ఎర్రనీళ్ళు / కర్పూరం /

48. ఇందిరనోడు, పిరమన్, ఈశన్ ఇమైయ వరెల్లాం,
మందిర మామలర్ కొణ్డు, మఱైందు ఉవరాయ్ వన్దునిన్దార్
శన్దిరన్ మాళిగై శేరుం, చతురర్ గళ్ వెళ్ళఱై నిన్దాయ్,
అన్దియంపోదు ఇదువాగుం, అళ్ళగనే కాప్పిడవారాయ్.

పా॥తా॥ చంద్రుని స్పర్శించు మేడలు గల, సమర్థులున్న తిరువెళ్ళఱైలో వేంచేసివున్న పుండరీకాక్షుడా! నిన్ను సేవించుటకు ఇంద్రుడు, బ్రహ్మ, రుద్రుడు 33 కోట్ల దేవతలు మంత్రయుక్త పుష్పములను దెచ్చి పాదములందు సమర్పింప అంతరిక్షములో వచ్చిదాగివున్నారు. సాయంసమయమై వున్నది. సందికాలం

కావున అనేక దుష్టశక్తులు నీపై వ్రాలు నేమో అని నా భయం. అందుచే ఇపుడు ఈ కుంభహారతి నీకు సమర్పించుచున్నాను. ఓ సుందరుడా ఇదియే నీకు రక్ష.

పర్యంకాసనము సమర్పించుటకు హంసతూలికాతల్పము సిద్ధము చేయ వలెను. ఆదిశేషుని పాన్పు బూరగ దూదిమెత్తలు మెత్తటి తలగడలు, ఒరుగు దిండ్లు, పాలు పళ్ళు అన్ని సమర్పించవచ్చును. (ఏదీ లేకున్ననూ ఈ క్రింది పాశురములు అనుసందించుచూ తులసి సమర్పించిననూ చాలు) పా.

3-2-96

49 అత్తియూరాన్, పుళ్ళైయూర్వాన్
అణిమణియిన్ తుత్తిశేర్, నాగత్తిన్మేల్ తుయిల్వాన్,
ముత్తీ మత్తైయావాన్, మా కడల్ నఞ్జుణ్డాన్ తనక్కుం
ఇత్తైయావాన్, ఎంగళ్పిరాన్.

1-1-3-1

50. మాణిక్కం కట్టి, వయిరం ఇడైకట్టి
ఆణిపొన్నాల్ శెయ్ద, వణ్ణశిఱుత్తొట్టిల్,
పేణియునక్కు, పిరమన్విడుతందాన్
మాణిక్కురళనే తాలేలో, వైయ్యం అళందానే తాలేలో.

1పె.తి.8-1

51. మన్నుపుగళ్ కౌసలైతన్, మణివయిఱు వాయ్త్తవనే!
తెన్ఇలంగైకోన్ ముడిగళ్, శిన్దువిత్తాయ్ శెంపొన్శేర్,
కన్నినన్ మామదిళ్ పుడైశూళ్, కణపురత్తు ఎన్కరుమణియే,
ఎన్నుడైయ ఇన్నముదే, ఇరాగవనే తాలేలో.

అత్తి పా.తా. శ్రీ హస్తిగిరినాథా! నవరత్న ఖచిత గరుడారూడా, అందమైన నాగమణులు ధరించి శరీరమంతయు మచ్చలు గలిగిన తెల్లని ఆదిశేషునిపై పవ్వళించు వరదా, త్రేతాగ్నుల ప్రతిపాదించు వేదప్రతీపాద్యుడా! గొప్పకాలకూట విషమును మ్రింగిన శివునికి కూడా స్వామి అయినవాడా, నీవే మాకు ఉపకారకుడు.

మాణి. పా.తా. హే కృష్ణా! మాణిక్యములు పొదిగి, మధ్యలో వజ్రములు రవ్వలు పెట్టి మేలిమి అప్పటపు బంగారముతో చేసిన అందమగు చిన్న

ఊయలతొట్టిని, అత్యంత ఆధరముతో చతుర్ముఖబ్రహ్మ నీకు పంపెను. ఓ వామనా నీకు జోకొట్టెద, స్వస్థముగా, సుఖముగా, ఆనందముగా, నిదురించుమా, మా భూమిని కొలచిన వాడా శయనింపుమా.

మన్ను పా.తా. స్థిరముగా శాశ్వతముగా అచంచల కీర్తిగల కౌసల్యా గర్భమున జన్మించినవాడా, దక్షిణలంకాపురమున రావణాసురుని 10 తలలు క్రిందపడునట్లు చేసినవాడా, బంగారు మయమగు మంచి గొప్ప ఎత్తైన ప్రాకారములతో నాలుగు ప్రక్కల చుట్టబడిన ప్రహరీలుగల తిరుక్కణ్ణపురమున నా ఇంద్రనీల రత్నము వంటి శ్రీ కృష్ణా! నా యొక్క భోగ్యమైన అమృతమా! హే రామచంద్రా నీవు అత్యంత ఆధరముతో శయనింపుమా నీకు జోజో.

శ్రీ శ్రియఃపతులు విశ్రమించి శయనించి వున్నారు నిదురించి (యోగం) వున్నారు. వారిని భద్రముగా కాపాడండి అని ఈ క్రింది పా॥ ప్రార్థించవలెను.

1–5–2–9

52. **ఉఱగల్ ఉఱగల్ ఉఱగల్, ఒణ్శుడరాழியే! శజ్ఞే**
**అఱవెఱి నాన్దగవాళే! అழగియశార్‌జ్ఞమే! తణ్డే**
**ఇఱవు పడామల్ ఇరుంద, ఎణ్మర్ ఉలోకపాలీర్‌గాళ్,**
**పఱవై అరైయా! ఉఱగల్, పళ్ళిఅఱై కుఱిక్కొళ్‌మిన్.**

పా.తా. హే ప్రకాశించు కాంతిగల సుదర్శనమా! ఓ పాఞ్చజన్యమా! విరోధులను జంపు పళపళ మెరయునందకమా! అందమైన శార్‌ఙ్గమా మా కౌమోదకీ! నిద్రింపకుడు, క్రమము తప్పక వున్న అష్టదిక్పాలకులారా! నిద్రిం పకుడు. మా తిరువారాధన పెరుమాళ్ శయనించి వున్నారు. మీరు భద్రముగా జాగరూకులై ఈ శయన గ్రహము చుట్టూ కాపలాకాయుచూ కాపాడుచూ వేచియుండుడూ, హే పక్షిరాజ! మావైనతేయా! ఓ కట్‌చెవి ఆదిశేషా! సకలసేనా నాయకా విష్వక్సేనా! ఎటువంటి ఆపద ఎవరి వలనన్నూ రాకుండా కాపాడుచూ, చూడుడు మీరు నిద్రింపకుడు.

తిరువారాధనలో అనేక తప్పులు చేస్తూ వుంటాము. మనకు తెలిసికొన్ని (తుమ్ముట ఆవలించుట మొదలగునవి) తెలియక అనేకములు చేసి వుందుము. అన్నిటిని క్షమించమని ప్రార్థించుటకు శ్లోకము. జితన్తాస్తోత్రములో చతుర్ ముఖబ్రహ్మ అనుసందించినది ఇది. స్వామి ఈ శ్లోకము కడపటగా విజ్ఞాపించమని నియమించిరి.

53. ఉపచార అపదేశేన, కృతాన్ అహర హర్మయా ।
అపచారానిమాంసర్వాం, క్షమస్వ పురుషోత్తమా ॥

శ్లో. తా. హే పురుషోత్తమా! దేవరవారికి తిరువారాధన చేస్తాను అని ప్రారంభించి, అన్నియూ చేసితిని, కాని ఇందులో నీకు ఒకటి కూడా ఉపచారం వుండదు. అన్ని అపచారములే అయినది. కావున నీవు మా పై పరమకృపతో కరుణించి క్షమించు. అని ప్రార్థించుట.

ఒకవేళమనం చేసిన తిరువారాధనలో జరిగిన అపచారములు ఆకరుణామయునికి కూడా మన్నింప శక్యము కానివి తప్పకుండా వుండును. అందుచే స్వామిని మన్నించమని ప్రార్థించుట ప్రపన్నుల కర్తవ్యం.

ఆర్తి ప్రబంధము 41 పా.

54 ఎన్నై ప్పోల్ పిழైశెయ్‌వార్‌గళ్, ఇవ్వులగిల్‌వుండో,
ఉన్నైప్పోల్ పొరుక్కవల్లారుణ్డో,
అనైత్తులగం వాழప్పిఱన్ద, యతిరాశమామునివా,
ఏழైక్కు ఇరఙ్గాయ్, ఇని.

పా.తా. నావలే అనేక తప్పిదములు చేయువారు. ఈ ప్రపంచములో ఎవ్వరూ వుండనే వుండరు. నీవలే మన్నించే దయార్ద్ర గుణము కలవారు ఏ లోకములోనూ వుండరు. అన్నిలోకములవారు ఉజ్జీవింప అవతరించిన యతిరాజ మహామునియే. ఈ అజ్ఞాని అన్నివిధములుగా బీదవాణ్ణి కావున మన్నించి ఇక కరుణించుమా.

ఓం సర్వం శ్రీ కృష్ణార్పణమస్తు

గమనిక : ఇంకా మన ఓపికను పట్టి వీలునుపట్టి ఇంకా శ్లోకములు పాశురములు గ్రంథములు సేవించవచ్చును.

చివరగా తీర్థ ప్రసాదములు (పుచ్చుకొనవలెను.) స్వీకరించవలెను.

మఙ్గళం.